తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

17-2-2018 శనివారం సంపుటి : 24 సంచిక : 17 పేజీలు :12 వెల : 5.00

సెంచూరియన్ వన్డేలో

భారత్ జయభేరి

దక్షిణాఫ్రికా గడ్డపై 5-1 తేడాతో

తొలిసారి సిరీస్ గెలిచిన భారత్

8 వికెట్ల తేడాతో అఖండ విజయం

10లో



'డోన్' కోర్టులో సం'చలనం'

డిప్యూటీ సిఎం తనయుడిపై

కేసు నమోదు

కెఇ శ్యాంబాబు అరెస్ట్‌కు వారంట్ జారీ

జడ్పీటిసి బొజ్జమ్మ, ఎస్ఐ తులసిలకు కూడా..

డోన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: చెరుకులపాడు నారాయణరెడ్డి హత్యకేసులో డిప్యూటీ సిఎం తనయుడు కెఇ.శ్యాంబాబు పాత్రపై గత నాలుగురోజులుగా ఉత్కంఠతను రేపుతూ జరిగిన సాక్షుల విచారణ శుక్రవారం ఇచ్చిన సంచలనతీర్పుతో పులస్టాఫ్ పడినట్లైంది. తన భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి హత్యకేసులో పోలీసులు కేసును తప్పుదోవ పట్టిస్తూ అసలైన దోషులను వదిలివేశారని తెలుపుతూ న్యాయం కోసం హతుడి సతీమణి పత్తికొండ వైకాపా ఇన్‌చార్జి చెరుకులపాడు శ్రీదేవి డోన్ కోర్టును ఆశ్రయించిన సంగతి పాఠకులకు విదితమే. గత మూడు నెలలుగా సుదీర్ఘమైన విచారణను చేపట్టిన డోన్ జూనియర్ సివిల్ జడ్జి ఆంజనేయులు శ్రీదేవి కోర్టులో వేసిన ప్రైవేటుకేసులో పేర్కొన్న సాక్షులందరిని విచారించిన అనంతరం తన ఆదేశాలను జారీ చేశారు. నారాయణరెడ్డి హత్యకేసులో డిప్యూటీ సిఎం కెఇ క్రిష్ణమూర్తి తనయుడు కెఇ శ్యాంబాబుపై తక్షణమే హత్యానేరంకింద కేసును నమోదు చేస్తూ అరెస్ట్ వారంట్‌ను జారీ చేస్తున్నట్లు ప్రకటించారు. శ్యాంబాబుతోపాటు కప్పట్రాళ్ళ వెంకటప్పనాయుడి

≫2

మార్చి 5నుంచే

బడ్జెట్ అసెంబ్లీ

తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం

8న బడ్జెట్ ప్రవేశ పెట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం



శుక్రవారం బడ్జెట్ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త: నవ్యాంధ్రప్రదేశ్‌కు నవ బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మార్చి 8న బడ్జెట్ ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారు. మార్చి 5న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. వెలగపూడి సచివాలయంలో శుక్రవారం వివిధ శాఖాధిపతులు, కార్యదర్శులు, మంత్రులతో బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ముతక పద్ధతులతో ఏమీ సాధించలేమని, కొత్త విధానాలతోనే అభివృద్ధిసాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వాస్తవం తెలుసుకుని ప్రభుత్వ లక్ష్యాలకు తగ్గట్టు పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వశాఖల పనితీరుపై వివిధ ఏజెన్సీలు ఇస్తున్న ర్యాంకింగులను కూడా పరిగణనలోకి తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖాధిపతులు, కార్యదర్శులు, మంత్రులతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి బడ్జెట్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కాలంచెల్లిన చట్టాలను రద్దు చేసి, కాలానుగుణంగా సరికొత్త విధానాలు రూపొందిస్తున్నామని తెలిపిన ముఖ్యమంత్రి ఇది పరీక్షా సమయమని చెప్పారు. రాష్ట్ర సుస్థిరవృద్ధి, ప్రజల సంతృప్తి అంతిమ లక్ష్యంగా రానున్న బడ్జెట్‌ను రూపొందాలని మార్గదర్శనం చేశారు. ఎంతమేర నిధులు అవసరమో అన్ని ప్రభుత్వశాఖలు అంచనాలు సిద్ధం చేసుకోవాలని, అభివృద్ధిలో ఎక్కడ వున్నామనే దానిపై ప్రతిశాఖ స్వీయ విశ్లేషణ చేసుకోవాలని

≫2

పలమనేరు వద్ద మరణమృదంగం

వెంకటేశ్వరా హేచరీస్‌లో దుర్ఘటన 7గురు కార్మికులు దుర్మరణం



ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్న చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న

పలమనేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా పలమనేరు వద్ద శుక్రవారం ఉదయం ఘోర దుర్ఘటన జరిగింది. వెంకటేశ్వరా హేచరీస్‌లో 7 మంది కార్మికులు దుర్మరణం చెందారు. రమేష్ (32), రామచంద్రయ్య 29), గోవిందస్వామి (45), రెడ్డెప్ప (26), కేశవ (28), బాబు (30), వెంకటరాజు (22) మృతిచెందిన వారిలో వున్నారు. మరో ఇద్దరు అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్‌రెడ్డి (46), సూపర్‌వైజర్ హరిక్రిష్ణ (24) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. హేచరీస్‌కు సంబంధించిన సంప్ శుభ్రం చేయడానికి వెళ్ళి విష వాయువు ప్రభావంతో ఒకరి వెనుక ఒకరు సంప్‌లోకి దిగి మృతిచెందారు. మృతదేహాలను శవపరీక్షలకు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తలించారు. జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబు, ఎఎస్పీ రాధిక, పలమనేరు డిఎస్పీ చౌడేశ్వరి పలువురు సిఐలు, ఎస్‌ఐలు సంఘటనా స్థలం పరిశీలించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసి మృతుల కుటుంబీకులను పరామర్శించారు. మృతులకు ప్రభుత్వం తరపున రూ.10 లక్షలు, హేచరీస్ తరపున రూ.15 లక్షలు వంతున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రి సెల్వి మృతుల దహన క్రియలకు రూ.10 వేలు వంతున అందజేశారు. పూతలపట్లు ఎమ్మెల్యే డా.సునీల్‌కుమార్ ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసి మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సాపుభూతి వ్యక్తం చేశారు.

వార్తాఫలం

మేషం: ఉమ్మడి కుటుంబ సభ్యుల మధ్య వైరానికి అవకాశం. అధికార ఒత్తిడిలకు అవకాశం.

వృషభం: వ్యాపారం స్తంభించును, రవాణాలు తగ్గను. వ్యవహారాల సమస్యలు పరిష్కారం అవుతాయి.

మిథునం: ఉద్యోగస్తులకు ధనలాభాలుంటాయి. రోజంతా ఆనందంగా గడుపుతారు. వృత్తివ్యాపారంలో లాభాలను పొందుతారు.

కర్కాటకం: ఆరోగ్యసమస్యలకు అవకాశం. దూరదేశ ప్రయాణాలు చేస్తారు. నూతన పరిచయాలు.

సింహం: వృత్తివ్యాపారాల్లో ధనలాభాలులుంటాయి. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం.

కన్య: వృత్తివ్యాపారాల్లో ధనలాభాలుంటాయి. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. విందువినోదాల్లో పాల్గొంటారు.

తుల: స్వల్ప ధనలాభాలుంటాయి. స్వల్పసౌఖ్యంతో ఉంటారు. మనోల్లాసంతో రోజంగా గడుపుతారు.

వృశ్చికం: గృహసౌఖ్యానికి అవకాశం. శారీరక మానసిక ఒత్తిడిలకు అవకాశం. సామాన్య లాభాలను పొందుతారు.

ధనుస్సు: అధికార ఒత్తిడిలకు గురయ్యే అవకాశం. రుణాలు తీర్చక కొన్ని ఇబ్బందులకు అవకాశం. అధికారుల ఒత్తిడికి గురయ్యే అవకాశం.

మకరం: వృత్తివ్యాపారంలో ధనవ్యయాలకు అవకాశం. ఆపదలకు, మానసిక ఆందోళనలకు అవకాశం.

కుంభం: వృత్తివ్యాపారంలో ధనలాభాలకు అవకాశం. కొన్ని సమస్యలకు అవకాశం. అధికారుల ఒత్తిడికి గురయ్యే అవకాశం.

మీనం: వ్యాపారంలో ధనలాభాలకు అవకాశం. ధార్మిక చింతన. తలపెట్టిన పనులు పూర్తిచేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



ఆర్థిక మంత్రి యనమలతో మంత్రి నారా లోకేష్ ప్రీబడ్జెట్ సమావేశం

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తో శుక్రవారం జరిగిన ప్రీబడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ఐటి, పంచాయితీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల అభివృద్ధికి తీసుకొచ్చిన పాలసీలు, రాయితీలు, కల్పిస్తున్న సబ్సిడీలు, రాష్ట్రానికి రావడానికి అంగీకారం తెలిపిన కంపెనీల వివరాలు, ఈ ప్రగతి ప్రాజెక్టులు, స్టార్ట్ అప్ ఫండ్, కావాల్సిన నిధులపై ఆర్థిక మంత్రి, ఆర్థిక శాఖాధికారులతో మంత్రి నారా లోకేష్ చర్చించారు. అనంతరం మంత్రి లోకేష్ సచివాలయంలో రియల్‌టైం గవర్నెన్స్ సెంటర్లో రిలయన్స్ గ్రూప్ ప్రతినిథులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో సర్టిఫికెట్‌లెస్ గవర్నమెంట్ తీసుకొస్తామని అధికారులకు తెలిపారు. రియల్‌టైం గవర్నెన్స్‌తో ప్రజల సమస్యలను రియల్ టైంలో తెలుసుకొని పరిష్కరిస్తున్నామని, దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఏపిలో తలసరి ఆదాయం తక్కువగా వుందని, దీన్ని అధిగమించి 15శాతం వృద్ధి రేటు సాధించాలనేది లక్ష్యంగా నిర్ణయించామని అధికారులకు మంత్రి నిర్దేశించారు. **రియల్‌టైం గవర్నెన్స్ సందర్శనకు రిలయన్స్ ప్రతినిథులు:** ఈ సమావేశానికి రిలయన్స్ సంస్థ ప్రతినిధులు వచ్చి మంత్రితో భేటీ అయ్యారు. రియల్ టైం గవర్నెన్స్ సెంటర్,రాష్ట్రంలో అమలుచేస్తున్న రియల్‌టైం గవర్నెన్స్‌లు రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీని ఎంతగానో ఆకట్టుకుందన్నారు. దీంతో ఆయన ఏపిలో రియల్‌టైం గవర్నెన్స్ నుండి తాము ఎంతో నేర్చు కోవాల్సి వుందని చెప్పి తమను సెంటర్‌ను చూడమని పంపారని మంత్రికి వివరించారు.

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌పై ఆగంతకుల దాడి

చెన్నై,ఫిబ్రవరి 16: నగరంలోని పెరుంబాక్కం వద్ద 30 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ లావణ్యజంగత్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడులుచేసి ఆమె వద్దఉన్న బంగారు ఆభరణాలు, సొమ్ములు మొత్తం గుంజుకునిపోయారు. అంతేకాకుండా ఆమెపై దాడికి దిగడంతో ఆమె తీవ్ర రక్తస్రావంఅయిన గాయాలతో ఆసుపత్రిలో కోలుకుంటున్నది. లావణ్య జంగత్ అనే యువతి డ్యూటీ ముగించుకుని తన ఇంటికి వెళుతున్న సమయంలోనే ఆగంతకులు ఈ దాడికిపాల్పడినట్లు సమాచారం.

SINGAM KUIL ORANGE FRIDAY
Draw No:140 DrawDate on:16/02/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 246153
2nd Prize Rs.7000/- 64370
3rd Prize Rs.3500/-
08152 21123 28646 32428 36472
37127 40473 47968 49075 62673
4th Prize Rs.200/-
1319 3620 4037 5469 6023 6900 7091
8494 8912 9108
5th Prize Rs.100/-
0575 0691 1407 1615 2450 3141 3683
5643 6191 7587
6th Prize Rs.50/-
0003 1941 3459 5071 6507 8138 9016
0530 1976 3470 5230 6645 8212 9106
0561 2019 3514 5239 6677 8220 9351
0603 2155 3551 5292 6691 8294 9392
0770 2206 3584 5407 6810 8311 9399
0924 2310 3715 5498 6897 8406 9447
1001 2331 3722 5506 6969 8425 9690
1266 2338 3809 5532 7027 8506 9784
1373 2562 4231 5633 7167 8711 9795
1446 2654 4338 5981 7217 8715 9827
1644 2880 4659 6028 7545 8716
1674 3065 4754 6047 7854 8858
1692 3100 4766 6111 7957 8887
1775 3211 4777 6343 7984 8889
1778 3313 4984 6362 8119 8929

KUIL SERIES
1st Prize Rs.50000/- 144437
2nd Prize Rs.7000/- 06590
3rd Prize Rs.3500/-
03868 43766 47078 57320 62670
66587 77352 78639 83762 87077
4th Prize Rs.200/-
0765 2181 3280 3639 4840 5495 7420
8430 8493 9433
5th Prize Rs.100/-
0322 1263 4247 4672 5617 5828 5884
6530 6979 8393
6th Prize Rs.50/-
0456 2012 3032 4530 6012 6939 8360
0541 2101 3123 4601 6071 6992 8511
0622 2360 3204 4700 6133 7100 8580
0716 2386 3301 4789 6138 7396 8880
0866 2465 3316 4848 6170 7540 9362
1207 2490 3451 5048 6221 7610 9450
1299 2667 3543 5049 6304 7612 9641
1305 2681 3611 5095 6403 7760 9733
1650 2705 3680 5189 6436 7773 9753
1687 2714 3798 5207 6447 7818 9843
1738 2776 3838 5561 6521 7860
1804 2841 4007 5787 6570 7943
1844 2899 4105 5796 6665 8158
1958 2914 4164 5877 6853 8209
1979 2987 4452 5935 6938 8213

ROSA DEER GOLD FRIDAY
Draw No:140 DrawDate on:16/02/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 115940
2nd Prize Rs.7000/- 03184
3rd Prize Rs.3500/-
17687 33010 52994 67758 76621
84698 84848 86011 90241 94014
4th Prize Rs.200/-
0664 0945 1657 1802 2049 4913 5198
6740 7827 9113
5th Prize Rs.100/-
0936 1362 1877 2429 3954 4158 5825
7335 8916 9140
6th Prize Rs.50/-
0208 1681 3261 4924 6065 7747 9179
0375 1851 3263 4926 6262 7821 9200
0483 1917 3317 4967 6352 7867 9293
0516 1949 3526 5010 6525 7926 9355
0557 2016 3684 5019 6594 7932 9614
0668 2033 3691 5064 6679 8356 9682
0674 2410 3713 5102 6839 8532 9702
0723 2570 3806 5105 7052 8621 9740
0843 2672 3869 5107 7184 8709 9847
1092 2862 4101 5113 7224 8736 9891
1148 3012 4290 5430 7316 8849
1222 3025 4311 5463 7324 8867
1491 3077 4399 5658 7479 8872
1586 3092 4712 6005 7635 8990
1600 3215 4837 6019 7714 9092

DEER SERIES
1st Prize Rs.50000/- 161904
2nd Prize Rs.7000/- 69966
3rd Prize Rs.3500/-
01998 07404 21158 24233 30868
79399 86661 91886 92692 94360
4th Prize Rs.200/-
2322 3919 5905 5943 6010 8803 9155
9419 9436 9954
5th Prize Rs.100/-
1594 1816 3783 4540 4851 5927 6607
7076 8540 8860
6th Prize Rs.50/-
0044 1908 2763 3852 5596 7212 9217
0063 1935 2933 4211 5657 7252 9236
0066 2017 3020 4235 5837 7339 9265
0236 2020 3121 4250 6053 7345 9379
0318 2105 3122 4350 6084 7507 9621
0414 2119 3159 4605 6116 7602 9652
0842 2135 3304 4765 6127 8028 9705
0962 2144 3327 4806 6130 8241 9797
0977 2444 3338 4860 6213 8631 9819
1076 2446 3349 4876 6247 8635 9865
1135 2449 3365 4941 6419 8865
1167 2511 3385 5103 6965 8871
1227 2632 3522 5161 7026 8952
1496 2663 3644 5526 7109 9021
1630 2746 3730 5578 7147 9038

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:140 DrawDate on:16/02/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 423212
2nd Prize Rs.7000/- 56385
3rd Prize Rs.3500/-
07136 46264 49461 68240 69543
70508 71573 82157 85127 91960
4th Prize Rs.200/-
0198 1422 1750 2860 2959 3279 3371
8228 8268 9620
5th Prize Rs.100/-
0005 2910 4000 4369 5070 7113 7813
7909 8608 9951
6th Prize Rs.50/-
0142 2543 3756 5015 6350 8134 9041
0342 2647 3765 5097 6428 8157 9206
0397 2827 3970 5269 6641 8169 9289
0548 2898 3974 5329 6751 8216 9319
0652 3008 4031 5395 6875 8257 9328
0972 3016 4353 5548 7298 8297 9548
1149 3062 4392 5566 7432 8379 9624
1332 3110 4564 5666 7434 8486 9860
1487 3265 4598 5726 7491 8507 9945
1730 3320 4616 5821 7768 8662 9987
1901 3404 4724 5904 7933 8687
1954 3468 4770 5912 7947 8756
2219 3560 4830 6000 7999 8768
2411 3561 4992 6244 8092 8788
2473 3689 5000 6290 8123 8832

NALLANERAM SERIES
1st prize Rs.50.000/- 641804
2nd Prize Rs.7000/- 18914
3rd Prize Rs.3500/-
02708 17192 32219 45081 46723
67779 71533 83148 89592 99543
4th Prize Rs.200/-
0901 2540 2774 4576 4750 5301 5402
6408 7443 9505
5th Prize Rs.100/-
0992 2179 2957 4874 5323 5358 5476
6169 6801 8762
6th Prize Rs.50/-
0004 1062 2218 4357 5637 7033 8545
0111 1101 2305 4387 5748 7073 8562
0169 1342 2380 4566 5814 7170 8650
0195 1441 2794 4586 5944 7293 8726
0392 1443 2869 4734 5952 7361 9034
0403 1485 3113 4781 5968 7866 9050
0499 1526 3150 4888 6131 7902 9268
0560 1579 3164 5001 6275 7931 9365
0643 1685 3512 5044 6303 8000 9508
0662 1732 3538 5136 6630 8056 9691
0720 1809 3549 5141 6640 8102
0779 1842 3814 5282 6769 8234
0792 2082 3821 5360 6840 8335
0802 2121 4167 5380 6899 8409
1029 2207 4238 5624 7032 8442

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:140 DrawDate on:16/02/18

KUMARAN SERIES
1st prize Rs.50.000/- 733603
2nd Prize Rs.7000/- 35495
3rd Prize Rs.3500/-
02030 43002 49707 54230 56613
58111 64955 75174 84032 98424
4th Prize Rs.200/-
1245 3049 3374 3454 4258 4695 6379
6474 8221 9470
5th Prize Rs.100/-
1003 3069 3247 3474 3774 3961 5597
6644 8225 9220
6th Prize Rs.50/-
0007 1592 2809 4053 5971 7699 8601
0030 1678 2913 4144 5978 7736 8686
0186 1706 3005 4153 6059 7832 8757
0283 1761 3041 4216 6211 7916 8811
0479 1772 3095 4254 6319 7969 8975
0511 1837 3096 4385 6638 8005 9093
0527 2168 3132 4495 6789 8131 9432
0703 2224 3292 4917 6925 8166 9504
0957 2311 3331 4939 7140 8277 9583
0970 2344 3480 4982 7340 8339 9992
1033 2371 3507 5200 7395 8378
1233 2414 3597 5368 7476 8477
1261 2461 3836 5450 7557 8496
1344 2547 3929 5648 7613 8528
1576 2561 3999 5780 7679 8538

VISHNU SERIES
1st prize Rs.50.000/- 884118
2nd Prize Rs.7000/- 80821
3rd Prize Rs.3500/-
11379 14846 21115 28406 32907
44328 54312 74137 86872 90119
4th Prize Rs.200/-
0417 1330 2613 3679 3703 4693 5630
8235 9170 9556
5th Prize Rs.100/-
0025 0061 0339 0979 1112 1977 3490
3911 5017 8898
6th Prize Rs.50/-
0118 1226 3011 4817 5975 7663 8789
0292 1477 3074 5149 6124 7707 8863
0423 1490 3163 5176 6276 7748 8974
0495 1503 3348 5278 6373 7756 9118
0498 1599 3789 5285 6533 7844 9125
0503 1826 4063 5330 6541 8160 9475
0673 1956 4096 5404 6566 8189 9612
0736 2074 4192 5422 6710 8195 9636
0750 2286 4225 5569 6844 8239 9710
0766 2383 4413 5604 6882 8262 9829
0784 2474 4501 5758 6946 8312
0804 2529 4525 5777 7390 8455
1008 2704 4554 5792 7410 8592
1057 2905 4571 5802 7486 8637
1100 2929 4715 5949 7530 8745

ఆగని బిజెపి దస్త్రాల అస్త్రం

వి.ఎ.నారాయణ / అమరావతి ప్రధాన ప్రతినిధి

గులాబీ సర్కారుపై గంపెడాశతో తెలుగుదేశం!
వర్షించని కేంద్ర మేఘాలు!
అందని సాయంపై అందరూ పెద్దలే!
అంతా ఎన్నికల మాయేనా?
రూటుమారని పవన్
పవన్ ఉద్యమంపై దేశం మౌనం

విభజనపేరుతో రాష్ట్రం ముక్కచెక్కలై అన్ని రంగాల్లో నిరాధరణకు గురైన తెలుగురాష్ట్రాన్ని ఆదుకోవడంలో బిజెపి సర్కారు నాలుగేళ్ళుగా ఉదాసీన వైఖరి,మొండివైఖరిని అవలంభిస్తుండటంతో కేంద్రంలో అమీతుమీ తేల్చుకోవడానికి తెలుగుదేశం పార్టీ సన్నద్ధమైన సంకేతాలు ఇచ్చి పోరుబాటకు తెలుగుతమ్ముళ్ళను ఆపార్టీ అధిష్టానం సన్నద్ధమైంది.బాబుతో తప్ప మరోగత్యంతరం లేక గులాబీ సర్కారు దిగివచ్చి రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ఆదుకోంటామని మళ్లీ ప్రగల్భాలు పలికింది.అయితే కేంద్ర అధిష్టానం నేరుగా తెదేపాపై నోరు విప్పకుండా రాష్ట్ర బిజెపి నేతలను పురికొల్పుతూ వస్తోంది.ఈనేపథ్యంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కె.హరిబాబు ద్వారా జిబేవ 27పేజీలతో రాష్ట్రానికి కేటాయించిన నిధులపై తాజాగా శుక్రవారం రైల్వేజోన్‌పై మరో 18పేజీల నోటును విడుదల చేయించింది.అలాగే ఏపీలో తెలుగుదేశం,వైఎస్సార్సీపీ ఎంపీల రాజీనామాపై కేంద్రమే సమాధానం ఇస్తోందని తేల్చి చెప్పారు.ఇక జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏర్పాటుచేసిన ఫ్యాక్ట్‌పై పెండింగ్ కమిటీ పై తమకు నమ్మకం లేదని బిజెపి చీఫ్ హరిబాబు కొట్టిపారేశారు.అయినా తెలుగుదేశం అధిష్టానం ఇంకా గులాబీ సర్కార్‌పై గంపెడాశతో లేనట్లుంది.ఉభయసభల్లో తెదేపా ఎంపీల ఆందోళనతో దేశంలోని పలు రాష్ట్రాల ప్రజాప్రతినిధుల మద్దతు కూడగట్టిన తెదేపా అధిష్టానం కేంద్రంపై గట్టి ధీమాతోనే ఉంది.అయితే ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలముందుకు వెళ్ళడానికి కేంద్ర సాయం కోసం పోరాటమే శరణ్యమని,ప్రజల్లో సానుభూతి పొందడానికి ఏదో విధంగా నిరసనలకు దిగక తప్పనిసరి అనే దోరణిలో పలు పార్టీలు తెలుగుదేశం పార్టీ తరహాలో నిరసనలకు దిగుతున్నారు.అలాగే కేంద్రంతో పొత్తుకు కూడా తహతహలాడుతున్నట్లు తెలిసింది.వైఎస్సార్సీపీ విషయానికొస్తే తెదేపా కంటే తమదే కేంద్రంలో పైచెయ్యి కావడానికి ప్రత్యేకహోదా కల్పిస్తే బిజెపితో పొత్తు అని ప్రకటించారు.ఇటీవల ఉభయ సభల్లో నిరసనలతో కేంద్రం దృష్టిని వైఎస్సార్సీపీ తమవైపు తిప్పుకునేవిధంగా వ్యవహరించింది.ప్రత్యేకహోదాను కేంద్రం ప్రకటించనిపక్షంలో పార్లమెంట్ సమావేశాల అనంతరం ఏప్రిల్ 6న వైఎస్సార్సీపీ ఎంపీలచే రాజీనామాలను జగన్ ప్రకటిస్తానని పేర్కొన్నారు. తెదేపా మాత్రం మార్చి 5నే తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని దేశం నేతలు అంటున్నారు.అయితే తెదేపా అధిష్టానం మాత్రం ఇతర పార్టీల కేవలం తెదేపాపై కేంద్రంతో సఖ్యమంగా మెలగని కారణంగా నిధులు తెచ్చుకోలేకుండా పోయిందనే సంకేతాలు పంపి తమ రాజకీయ లబ్దికోసం వేస్తున్న ఎత్తుగడలను ఇప్పటికే దీటుగా తిరస్కరించి గాలి తలనూ తన వైపుకు తిప్పుకుని తెలుగుదేశం ...రాష్ట్రానికి కావాల్సినంత సహాయం చేశామని రాష్ట్ర బిజెపి ఇప్పటికే ఇటుమాలెక్కలు చెప్పలేదని బుకాయిస్తూ ప్రజల్లోనికి తెదేపా బిజెపి తప్పుడు సంకేతాలు పంపేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్న బిజెపి రాష్ట్రనేతలు తలోదారి పయనంతో కేంద్రం వ్యూహం బెడిసి కొట్టినట్లు తెలిసింది.తెదేపాతోపాటు వైఎస్సార్సీపీ,జనసేన,కాంగ్రెస్,ఉభయ కమ్యూనిస్టులు ప్రత్యేకహోదాపై నిరసనలు చేపట్టారు.అయితే జనసేన మాత్రం అన్ని రాజకీయపార్టీలతో జెఎఫ్‌సి పేరుతో గతవారం రోజులుగా మేధావులు,పారిశ్రామికవేత్తలు,కాంగ్రెస్,వైఎస్సార్సీపీ,ఉభయ కమ్యూనిస్టు నేతలతో ఎడతెరపి లేకుండా చర్చలు కొనసాగిస్తున్నారు.అయితే తెదేపా,జనసేన జెఎఫ్‌సి ఏర్పాటు అనంతరం కేంద్రం రాష్ట్రానికి విడుదల చేసిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఖర్చుచేసిన వివరాలపై శ్వేతపత్రాన్ని డిమాండ్ చేసింది.అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తాము కేంద్రం విడుదల చేసిన నిధుల వివరాలను ఆన్‌లైన్‌లో భద్రపరిచామని ప్రకటించింది.కేంద్రం మాత్రం జనసేన ప్రకటనపై కేంద్ర,రాష్ట్ర బిజెపి నేతలలో ఉలుకు పలుకు లేదు.దీంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కేంద్రంపై గురుమని ఉన్నట్లు తెలుస్తోంది.ఆ పార్టీ ఈపార్టీ అని లేకుండా అన్ని పార్టీలకు చెందిన నేతలందరి సలహాల నిమిత్తం పవన్ కళ్యాణ్ తాను ఏర్పాటుచేసిన కొన్ని జెఎఫ్‌సిలోనికి ఆహ్వానించారు. కొంతమంది కాంగ్రెస్ నేతలు జెఎఫ్‌సిలో భాగస్వామ్యం కావడంతో వారి విషయంలో పవన్ మాత్రం తాను మీ సలహాల కోసమే ఆహ్వానం చానే తప్ప తమను కొగిలించుకునేందుకు కాదని పవన్ తేల్చి చెప్పడంతో పలువురు నేతలు పవన్ మాటలతో నివ్వెరకు గురైయ్యారని తెలిసింది.ఇక పవన్ విషయం తెలుగుదేశం పార్టీ అధినేత పవన్ ఉద్యమం న్యాయసమ్మతమేనని ప్రకటించారు.ఇక కేంద్రం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటమని చెబుతూనే రోజుకో రోజుకో దస్త్రం వేటపట్టి ఆ స్థానం సంధిస్తుండటంతో కేంద్రంపై తెలుగుదేశం పార్టీ పెట్టుకొన్న ఆశలు రోజురోజుకు సన్నగిల్లు తున్నాయి.కేంద్రం చేసే సంకేతం తో రాజకీయపార్టీలు ఒక్క అడుగు ముందుకువేసి కేంద్రంపై కత్తులు నూరడానికి సిద్ధమవుతు తమ రాజకీయ ఉనికికోసం ఇప్పటికేంచే ప్రజల విడిని ఉపయోగించుకోవడానికి పావులు కదుపుతున్నారు.దేవుడి పెళ్ళికి అందరూ పెద్దలేనన్నట్లు రాజకీయ పార్టీల కేంద్ర మొండివైఖరిని తూర్పారబడుతూ ఎన్నికల చూపుతోనే ముందుకు వెడుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.వైసీపీ విభజన అంశాన్నే ఆయుధంగా ప్రత్యేకహోదా కోరుతూ తమ ఎంపీల రాజీనామా చేయడానికి డెడ్‌లైన్ పెట్టారు.పవన్ కళ్యాణ్ ఆచీ తూచీ అడుగులు వేస్తూ తెలుగుదేశం వైపే మొగ్గుచూపుతున్నారని తెలుస్తోంది.కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అన్ని రాజకీయ పార్టీలు తమ ఉనికి కోసం పదరాపోట్లు పడుతున్నారనేది జగమెరిగిన సత్యం.రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్ మేరకు తక్షణం సాయం అందించే దిశగా కేంద్రం అడుగులు వేయకపోగా కాలికెక్కిత భోగేతం చూపుతూ రాష్ట్ర సమస్యలను పక్కదారిని పట్టిస్తోందని తెలుగుదేశం నేతలు బహిరంగాగా విమర్శిస్తున్నారు.తాము నెత్తి నోరు కొట్టుకొన్నా కేంద్ర సర్కారు మేఘాలు రాష్ట్రాన్ని ఊరిస్తున్నాయే తప్ప వర్షించడం లేదు.ఇన్నాళ్ళు తెలుగు రాష్ట్రాన్ని కాపాడేది మేమేనని జనాన్ని నమ్మించిన బిజెపి ప్రభుత్వం మాత్రం చేసేదేమీ లేదని తేటతెల్లమైంది. అలోచిస్తామన్న ధోరణిలోనే కాలాంతకా గడిపే రాష్ట్రానికి తీరని అన్యాయం చేయడమే కాకుండా మిత్రద్రోహానికి పాల్పడిందని మేధావులు గులాబీ పెద్దలపై కత్తులు నూరుతున్నారు.కేంద్రం రాష్ట్రాన్ని ఆదుకోవడంలో అడుగులు వేస్తుంటే కేంద్రాన్ని నమ్ముకొనే ఎన్నికల్లో నట్టేట్లో మునగడమేనని తెలుగుదేశం పార్టీ నేతలు తెగేసి చెబుతున్నారు.సాయం చేయడంలో దస్త్రాల చూపడం కేంద్రం కొత్త డ్రామానే తప్ప వేరే కాదని తెలుగుదేశం పార్టీనేతలు ఆరోపిస్తున్నారు.ఇక బిజెపి కేంద్ర పెద్దల వ్యవహారం చూస్తోంటే వైసీపీతో పొత్తు పెట్టుకోవడానికే తెదేపా పట్ల వ్యవహరిస్తున్న తీరు అని పలువురు నేతలే బహిరంగంగా చెప్పుకొంటున్నారు.దీంతో తెదేపా అధిష్టానం ఒక అడుగు ముందుకేసి ఎన్నికల నిమిత్తంగానూ సమాయత్తం కావడానికి జిల్లా,ఎంపీ,ఎమ్మెల్యేలు, ఇంచార్జిలకు పిలుపునిచ్చినట్లు తెలిసింది.కులాలు,మతాల వారీగా సామాజిక వర్గాల నేతల ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోనికి విస్తృతంగా తీసుకెళ్లాలని ఏపీ సిఎం బాబు నేతలకు సూచించినట్లు తెలిసింది.వైసీపీ,కేంద్ర రాష్ట్రాలపై వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరించి రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం పట్టించుకోవడం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూడా తెదేపా అధిష్టానం పిలుపునిచ్చింది.బిజెపి,వైసీపీ దూకుడుపై నేతలంతా కన్నెసి వారి ఆరోపణలను తిప్పికొట్టాలని కోరినట్లు తెలిసింది.మొత్తంమీద రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీనేతలు అనుసరిస్తున్న విధానాలతో రాష్ట్ర ప్రజల్లో గందరగోళం నెలకొంది.

సీఎం చంద్రబాబును కలిసిన సుప్రీంకోర్టు న్యాయవాది డివిరావ్



సీఎం చంద్రబాబుకు బుద్ధ ప్రతిమను అందజేస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది డివిరావ్

అమరావతి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ డివిరావ్ శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువా కప్పి బుద్ధుని ప్రతిమను అందజేశారు.

అనంతరం డివిరావ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచానికే తలమానికంగా నిలిపారని, మీరు చేపట్టిన కార్యక్రమాలు దేశంలోని వివిధ రాష్ట్రాలు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. కొంతమంది ఆర్థిక నేరస్తులు రాష్ట్రాన్ని చేజిక్కించుకోవాలని విష ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన వారికి ఉచితంగా సుప్రీంకోర్టులో న్యాయ సహాయం అందిస్తానని తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయవాది ప్రకటనతో ముఖ్యమంత్రి సంతోషాన్ని వెల్లబుచ్చారు.

మార్చి 5నుంచే బడ్జెట్ అసెంబ్లీ

≫ చెప్పారు. అన్ని శాఖలలో సంస్కరణలు తీసుకొస్తున్నా, కొన్ని శాఖల్లో ఇంకా ఆశించిన పురోగతి కనిపించడంలేదని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, వ్యవసాయం, జలవనరులు తదితర శాఖలలో తీసుకున్న నిర్ణయాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయని చెప్పారు.ముఖ్యంగా విద్యుత్ శాఖలో మంచి ఫలితాలు సాధించామని, ఆశాఖలో సంస్కరణలు ప్రారంభించి సఫలమయ్యామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇదే విషయంలో మన కంటే ముందే సంస్కరణలు తెచ్చినా ఒడిశా రాష్ట్రం విఫలమైందని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా పంచాయితీరాజ్‌శాఖ ఎన్నో పురస్కారాలు దక్కించుకుందని చెప్పారు. జలవనరులశాఖలో ప్రవేశపెట్టిన విధానాలు, చేపట్టిన కార్యక్రమాలతో భూగర్భజలాలు పెంచగలిగామని, దీంతో వర్షపాతం తక్కువ నమోదైనా వ్యవసాయ విద్యుత్ వినియోగం బాగా తగ్గిందని చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఇంటర్నేషనల్ బెంచ్ మార్క్ చేరుకోవడానికి కృషి చేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి సీఐఐ భాగస్వామ్య సదస్సులో దీనిపై ప్రత్యేకంగా ఒక సెషన్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల మేరకు కేంద్రం నుంచి సక్రమంగా సాయం అందడంలేదని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో న్ని వనరులు వున్నప్పటికీ వృద్ధిలో మాత్రం వెనుకబడి వున్నాయని, సమగ్ర దృష్టి, సరైన దృక్పథం లేకపోవడమే ఈ జిల్లాలు వెనుకబాటుకు కారణమని అన్నారు. అత్యుత్తమ విధానాలు అనుసరించడం ద్వారా ఈ జిల్లాలను అభివృద్ధిలో ముందువరుసలో నిలుపవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు.వెనుబడిన జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని తెలిపారు. విజ్ఞాన సముపార్జనతోనే వ్యక్తులు, సంస్థలు, సమాజాలు అభివృద్ధి చెందుతాయని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీని విజ్ఞాన బాండాగారంగా మలచానేదే తన లక్ష్యమని, ఇందుకోసం ఎక్కడా రాజీ పడేదిలేదన్నారు. సాంకేతికత వినియోగించుకోవడంలో రాష్ట్రం ముందంజలో వుందని గుర్తుచేశారు. ఓడీఎఫ్ తరహాలో రాష్ట్రంలో పీహెచ్‌ఎఫ్(పాట్ హోల్స్ ఫ్రీ)కి వెళ్లాలని నిర్ధేశించుకున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు యనమల రామకృష్ణుడు, నారాయణ, దేవినేని ఉమామహేశ్వరరావు, పితాని సత్యనారాయణ, భూమా అఖిల ప్రియ తదితర మంత్రులతో పాటు సీఎస్ దినేశ్‌కుమార్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం తనయుడిపై కేసు నమోదు

≫ కూతురైన ఆస్పరి జడ్పీటిసి సభ్యురాలు బొజ్జమ్మ, నారాయణరెడ్డి హత్యజరిగిన సమయంలో వెల్దుర్తి ఎస్‌ఐగా వున్న నాగతులసీ ప్రసాద్‌లపైకూడా హత్యానేరంకింద కేసును నమో దు చేస్తూ వారిని కూడా అరెస్ట్ చేయాల్సిందిగా వారెంట్‌లను జారీచేస్తూ జడ్జి ఆదేశించారు.

డోన్, పత్తికొండల్లో సంచలనం : డిప్యూటీ సిఎం తనయుడు కెయి శ్యాంబాబుపై హత్యానేరం మోపుతూ అరెస్ట్ వారెంట్‌లను డోన్‌కోర్టు జారీ చేసిందన్న వార్త డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లో శుక్రవారం సంచలనం రేపింది. వివరాల్లోకి వెళ్తే గత ఏడాది మేనెలలో చెరుకులపాడు నారా యణ రెడ్డి కారులో ప్రయాణిస్తుండగా ముందు, వెనుకలనుంచి ట్రాక్టర్‌లతో ఢీకొట్టించి క్రిష్ణగిరికి సమీపంలో ఒక కల్వర్టువద్ద హంతకులు దారికాచి అతిదారుణంగా బాంబులు, వేటకొడవళ్ళతో హత్య చేయడం జరిగింది. ఈ హత్యకు సంబంధించి కెయి శ్యాంబాబు, బొజ్జమ్మలపేర్లను పేర్కొంటూ మొత్తం 14మందిపై నారాయణరెడ్డి వాహనం డ్రైవర్ మోహన్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు హత్యానేరంకింద కేసును నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో పోలీసులు 12మందిని అరెస్ట్ చేసారు. అయితే ఇదే సమయంలో కేసుపై అనుమానం వచ్చిన నారాయణరెడ్డి భార్య చెరుకులపాడు శ్రీదేవి గత మూడు నెలల క్రితం డోన్ కోర్టును ఆశ్రయించడం జరిగింది. తన భర్త హత్యకేసులో పోలీసులు చేస్తున్న విచారణ తమకు అనుమానం తెప్పిస్తుందని పేర్కొంటూ ఇంతవరకు కెయి శ్యాంబాబును, బొజ్జమ్మను అరెస్ట చేయలేదని అంతేగాకుండా అప్పటి ఎస్‌ఐ నాగతులసీ ప్రసాద్ పాత్రకూడా హత్యలో కీలకంగా వుందని అందుకు సంబంధించి తమవద్ద సాక్ష్యాదారాలు ఉన్నాయని తెలుపుతూ కేసు పురోగతిపై తమకు సమగ్రమైన సమాచారం కావాలని హైకోర్టుకు చెందిన ప్రముఖ న్యాయవాది (సదావర్తి భూములు, ఓటుకు నోటు కేసును వాదిస్తున్న అడ్వకేట్) సుదాకర్‌రెడ్డిద్వారా ప్రైవేటుకేసును డోన్ కోర్టులో దాఖలుచేసింది. దీంతో ప్రైవేటుకేసును స్వీకరించిన జడ్జి ఆంజనేయులు హత్యకు సంబంధించి పూర్తి రిపోర్టును ఇవ్వాల్సిందిగా పోలీసులను కోరడం వారు వాయిదా కోరడం చివరికి జనవరి 25వతేదీకికూడా పోలీసులు ఫైనల్ రిపోర్టు అందజేయకపోవడంతో కోర్టు పోలీసులను మందలించి వారం రోజుల వ్యవదిలో సబ్‌మిట్ చేయాలని ఆదేశించడం జరిగింది. చివరికి కెయి శ్యాంబాబు, బొజ్జమ్మల పేర్లను తొలగిస్తూ పోలీసులు ఫైనల్ రిపోర్టును సబ్మిట్ చేయడం జరిగింది. దీంతో అప్పటికే కోర్టులో దాఖలుచేసిన ప్రైవేటుకేసును పరిగణనలోకి తీసుకుని శ్యాంబాబు, బొజ్జమ్మ, ఎస్‌ఐ నాగతులసీప్రసాద్‌ల పాత్రలేకుండా తనభర్త హత్య జరిగిలేదని కోర్టులో తనతరుపు న్యాయవాది సుదాకర్‌రెడ్డి ద్వారా తన వాదనను ఆమె విన్పించింది. దీంతో ఇందుకు సంబందించి ప్రైవేటుకేసులో పేర్కొన్న 9మంది సాక్షులను రెండు రోజులపాటు సుదీర్ఘమైన వాదనలను విన్న జడ్జి ఆంజనేయులు చివరికి శుక్రవారం ఆర్డర్‌ను వేసారు. కోర్టు ప్రారంభం కాగానే తన ఆదేశాలను జడ్జి ప్రకటించారు. శ్యాంబాబు, బొజ్జమ్మ, ఎస్‌ఐ నాగతులసీప్రసాద్‌లపై నారా యణ రెడ్డి హత్యకేసులో ముద్దాయిలుగా చేరుస్తూ తక్షణమే అరెస్ట్ చేయాల్సిందిగా సూచిస్తూవారెంట్‌లను జారీచేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో గత మూ డునెలలుగా సాగుతూవచ్చిన ప్రైవేటుకేసు అరెస్ట్ వారెంట్‌లతో ఫుల్‌స్టాప్ పడినట్లైంది.

న్యాయం కోసం కాడదాకా : పోలీసులు తమ విదులను నిస్పక్షపాతంగా వ్యవహరిస్తే తాను న్యాయదేవత మెట్లనుకూడా ఎక్కాల్సిన అవసరం వచ్చేది కాదని చెరుకులపాడు శ్రీదేవి, ప్రదీప్‌రెడ్డిలు ఆవేదన వ్యక్తంచేసారు. పోలీ సులు అన్యాయం చేస్తున్నారు కాబట్టే న్యాయదేవతముందు తమకు న్యాయం చేయాలని మోకరిల్లినట్లు చెప్పారు. న్యాయదేవత తమపై కనికరించిందని తనభర్తను హత్యచేసినవారికి ఆడపిల్ల ఊసురు కొట్టుకోక తప్పదని అన్నారు. కడదాకా న్యాయం కోసం కోర్టుద్వారా పోరాటం చేస్తామని పలానావారి ప్రమేయంతోనే హత్య జరిగిందని ఆధారాలతో సహా పోలీసులకు చెప్పి ఫిర్యాదుచేస్తే అప్పటికప్పుడు కేసును నమోదుచేసి తిరిగి వారి పేర్లను తొలగించడంలో ఖాకీ వృత్తికి ఎంత ద్రోహం చేసారో వారి అంతరాత్మకు తెలుసని అన్నారు.

వారం - వర్జ్యం

17-2-2018 శనివారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
పాల్గుణమాసం శుక్లపక్షం
విదియ తె. 4.50
శతతార ఉ. 11.28
రా. ఉ. 9.00-10.30
యమ. మ. 1.30-3.00
వ. సా. 6.13-7.54వ

కనుమరుగు అవుతున్న డి-ఫాం పట్టాభూములు

3వేల ఎకరాల భూములు హాం ఫట్

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ప్రభుత్వం నిరుపేదలకు, బడుగుబలహీన వర్గాలకు సేద్యంకోసం అందజేస్తున్న భూములు కబ్జాకు గురౌతూన్నాయి. ప్రజా ప్రతినిదులు వారి అనుచరులు ఉభయ గోదావరి జిల్లాల్లో నిరుపేదల భూములను కబ్జా చేస్తూన్నారు. వీరికి రెవిన్యూ అదికారులు వంత పాడటంతో నిరుపేదలు గగ్గోలు పెడుతూన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో చింతలపూడి దెందులూరు నియోజకవర్గాల్లో వెయ్యి ఎకరాల భూములు కబ్జాకు గురైనాయి. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రదానిగా ఉన్న కాలంలో వివిద సొసైటీలకు బంజరు భూములను దేశ వ్యాప్తంగా కేటాయింపులు జరిపారు. అదేవిదంగా ఇందిరాగాంధీ హయాంలో కూడా దళితులకుపెద్ద ఎత్తున భూ కేటాయింపులు జరిగాయి. అయితే లబ్దిదారులు డి-ఫారమ్ పట్టాలను వారి వారసులు మ్యూటేషన్ చేసుకోకపోవటంతో రెవిన్యూ రికార్డులలో అవి డి-ఫారమ్ పట్టాలుగానే ఉండటంతో రాజకీయ నాయకుల కన్ను వాటిపై పడింది పలితంగా రెవిన్యూ రికార్డులలో డి-ఫాం పట్టాలన్నీ దనవంతుల పేరున మారిపోతూన్నాయి. వీరిలో డాక్టర్‌లు వ్యాపార వేత్తలు ప్రజాప్రతినిదులు కూడా ఉండటం విషేషం ఎన్నికల్లో కోట్లాది రూపాయలను వెచ్చించి విజయం సాదిస్తూన్న ప్రజాప్రతినిదులు తాము ఖర్చుపెట్టిన మోత్తాన్ని తిరిగి రాబట్టడానికి భూదందాలను చేస్తూన్నారు. ప్రజాప్రతినిదులు వారి బందువులు ఈ బూదందాలను గత నాలుగేళ్ళుగా కోనసాగిస్తూన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అదికార పార్టీకి చెందిన శాసనసభ్యుడు ఒకరు నాలుగ రెవిన్యూ డివిజన్లలో తన అనుచరులను, బందువులను ఏర్పాటు చేసుకుని అక్కడ సెటిల్‌మెంట్లు , భూదందాలు చేసి వంద కోట్లకు అదిపతి అయ్యాడు. ఈ విదంగా ప్రజాప్రతినిదుల్లో యాభై శాతం మంది భూదందాలను కోసాగిస్తూన్నారు. తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన కాకినాడలో పరిసర గ్రామాల్లో భూ దందాలపై ఇరువురి అదికార పార్టీ శాసన సభ్యుల మద్య విభేదాలు తీవ్ర స్దాయిలో ఏర్పడి ఒకరినోకరు కత్తులు దూసుకుంటూన్నారు. ఈ నేపద్యంలో శాసన సభ్యుని బందువులు అర్ అండ్ బీ రహదారిని కూడా ద్వంసం చేసారు. ఈ విసయం ముఖ్యమంత్రి ద ృష్టి వరకూ వెళ్ళింది . ఇదిలా ఉండగా కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో నిరుపేద మత్యకారులకు దళితులకు కేటాయించిన వెయ్య ఎకరాల భూములు అక్రమణకు గురైనాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన ఉప్పాడ కోత్తపల్లి గ్రామంలో ఉన్న క్లాస్ ఓన్ కాంట్రాక్టర్ ఉప్పాడ తీరప్రాంత భూములను కబ్జా చేసాడు . ఈ ప్రముఖుడు దోంగ పత్రాలను సృష్టించి కోర్టులకు వెళ్ళి మత్యకారులను నిలువునా ముంచేసాడు. కాకినాడ రూరల్ మండలం తూరంగి ప్రాంతంలో అన్నమ్మ ఘాటీ వద్ద రెండు వందల ఎకరాల భూమి మటుమాయం అయ్యింది. 1850వ సంవత్సరంలో బ్రహ్మ రామస్వామి అనే మహాయోగి హఠయోగంలో నిష్ణాతుడు అయనకు అప్పట్లో అయనకు బ్రిటీష్ ప్రభుత్వం అన్నమ్మ ఘాటీ వద్ద 150ఎకరాలు కేటాయించింది. అయన అష్ట సిద్దులు కలవాడు కావటంతో అనేక మంది ప్రముఖులు అయన అశ్రమంకు వస్తూ ఉండేవారు. అయన వంద సంవత్సరాలు బ్రతికి సజీవ సమాది అయ్యాడు. అయన వారసులు డాక్టర్ బ్రహ్మ వెంకట రామారావు, బ్రహ్మ శివకుమార్, బ్రహ్మ రాణీలు ఉన్నప్పటికీ అ 150ఎకరాల భూమి ఎక్కడా కనిపించలేకుండా పోయింది. ఈ భూమి మాయం వెనుక శాసన సభ్యుని హస్తం ఉన్నట్టు తెలియవచ్చింది. ప్రత్తిపాడు నియోజకవర్గంలో అటవీభూములు డీ-ఫాం పట్టా భూములను ఘనుల యజమానులు కబ్జా చేస్తూన్నారు. వీటిని గతంలో పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ కూడా తప్పుపట్టింది. కోన్ని ప్రాంతాల్లో 99 సంవత్సరాలు ,50 సంవత్సరాలు పేరున లీజుకు తీసుకుని వివిద అక్రమ కట్టడాలను నిర్మిస్తూన్నారు.

రాజమహేంద్రవరంలో వంద కోట్ల భూమి హాంఫట్ :


ఇదిలా ఉండగా రాజమేంద్రవరం నడిబోడ్డున పిడింగోయ్యి ప్రాంతంలో వంద కోట్ల వ్యవసాయ భూమి అక్రమణకు గురైంది. సర్వే నెంబర్ 327-11లో 16ఎకరాల భూమి అప్పటి శాసన సభ్యుడు ఒక ఎముకల డాక్టర్, కాంట్రాక్టర్ కలిపి అప్పట్లో పనిచేసిన అర్‌డీవో కుమ్మక్కై భూ రికార్డులను తారుమారు చేయించారు. 327-11సర్వే నెంబర్‌ను రీసర్వే చేయించి వాటికి సభ్ డివిజన్ ఏర్పాటు చేసి 616, 617 సర్వేనెంబర్లను ఏర్పాటు చేయించారు. కల్లు గీత కార్మికుల సంఘానికి 16 ఎకరాలు కేటాయించారు. కళ్ళు గీత కార్మికులకు జీవన బ ృతి కోసం కేటాయించిన ఈ భూములుపై అప్పట్లో 20కటుంబాలు అదారపడి జీవిస్తూండేవి వీటికి దోంగ దస్తావేజులు స ృష్టించి రెవిన్యూ రికార్డులను తారుమారు చేసి ఈ భూములను ఒక మాజీ శాసన సభ్యుడు అక్రమించుకున్నాడు.. వాటిని రెగ్యులరైజ్ చేయించుకోవటానికి వివిద కోర్టులల్లో దావాలు వేయగా అదావాలన్నీ మాజీ శాసన సభ్యునికి వ్యతిరేఖంగానే వచ్చాయి. అయితే సోసైటీ సభ్యులు వారి వారసులు ఈ భూములను స్వాదీనం చేసుకోవటానికి ప్రయత్నాలు జరుపుతూండగా పోలీసులు రెవిన్యూ అదికారులు అటంకాలు స ృష్టిస్తూన్నారు. భూ కబ్జా దారులనుండీ లక్షలాది రూపాయలను ముడుపులుగా తీసుకున్న అదికారులు మాజీ శాసన సభ్యునికి కోమ్ముకాస్తూన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు పిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం కరువైంది. రానురాను భూముల విలువ పెరుగటంతో శాసన సభ్యుల వారి అనుచరుల భూదాహం తీరటంలేదు.

కార్యాచరణ దిశలో ప్రభుత్వం పనిచేయాలి

సిఎంకు వడ్డే శోభనాద్రీశ్వరరావు సూచన

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ఇప్పటివరకు అమలు కాని హామీలిస్తూ పలు దేశాల్లో పర్యటిస్తూ ఎన్నో ఎంఓయులు కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఇకనన్నా కార్యాచరణ దిశగా పనిచేయాలని మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాధీశ్వరరావు హితవు పలికారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇది ఈవెంట్ మేనేజ్‌మెంట్ల ప్రభుత్వం, ఈవెంట్ మేనేజ్‌మెంట్లు చేసి ప్రజల హ్యాపీనెస్ ఇండెక్స్ సంతృప్తస్థాయి అధికంగా వుందని చూపించుకుంటున్నారని, ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం మోసగించలేరని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక దేశాలు తిరిగి పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు చూపిస్తున్నారని, ఒక్క ఒప్పందమైనా కార్యరూపం దాల్చిందా అని సూటిగా ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడా అమల్లోలేని హైపర్‌లూప్ అంటూ ఒక కంపెనీకి సంబంధించిన ప్రతినిథులతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం విషయాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇంకా ప్రయోగదశలో కూడా లేని ఈ హైపర్‌లూప్ రాష్ట్రంలో ఎప్పటికి అమలవుతుందని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటివరకు రైతుల నుండి రాజధాని కోసం తీసుకున్న భూములు సరిపోలేదా? ఇంకా ఔటర్, ఇన్నర్ రింగురోడ్ల పేరిట భూసేకరణ చేస్తామని చెబుతున్నారు అంటూ ముఖ్యమంత్రిపై విరుచుకు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం దుగరాజపట్నం పోర్టు నిర్మించడం కుదరదని తెగేసి చెప్పగానే ముఖ్యమంత్రి రామాయపట్నం పోర్టు నిర్మించాలని అడగకుండా దాటేశారని ఆరోపించారు. పక్కనున్న తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో మనరాష్ట్రంకన్నా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ఎక్కువమంది సర్వేయర్లున్నారని, కానీ మన రాష్ట్రంలో 900 మంది సర్వేయర్లు మాత్రమే వున్నారని, వారినందరిని వారివారి విధులు నిర్వహించనీయకుండా రోజుకో కొత్త ప్రాజెక్టు పేరుచెప్పి వారిచేత ఆ ప్రాజెక్టుల కొలతల పనులు చేయిస్తున్నారని ఇటువంటి చర్యలతో రాష్ట్రంలో సాధారణ పరిపాలన కుంటుపడిందని దుయ్యబట్టారు. ఇంకా సంవత్సర కాలం సమయముంది, ఇకనన్నా ప్రజలకు పనికొచ్చే రీతిలో సరైన పాలన సాగించండి, ప్రజల మెప్పును పొందాలని ముఖ్యమంత్రికి ఆయన సూచించారు.

కొన ఊపిరివరకు తెలుగుదేశంలోనే:

ఇంత తీవ్రంగా ముఖ్యమంత్రిపై విమర్శలు చేసిన వడ్డే శోభనాదీశ్వరరావు తాను చివరి ఊపిరి వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని చెప్పడం విశేషం. తాను ముఖ్యమంత్రి విమర్శించలేదని, సక్రమమైన పాలన దిశగా సూచనలు మాత్రం చేశానని వడ్డే శోభనాదీశ్వరరావు అన్నారు.

వానపాములను తిన్న అనకొండలు

ఉపాధిలో రూ.5.73 లక్షలు అవినీతి
సిబ్బంది అందరికీ మెమోలు జారీ

అట్లూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 12వ సామాజిక తనిఖీలో అట్లూరు మండలంలో 1.1.2016 నుండి 30.11.2017 వరకు జరిగిన 1,37,69,039 రూపాయల పనులలో 5 లక్షల 73 వేల రూపాయలు భారీ అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీ ద్వారా వెల్లడైంది. శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం నిర్వహించడం జరిగినది. ఎస్ఆర్‌పి ఆవులయ్య ఆధ్వర్యంలో 12 మంది డిఆర్‌పీలు ఈ నెల 6 నుండి 15వ తేది వరకు మండలంలోని 12 గ్రామ పంచాయితీలలో సామాజిక తనిఖీ చేపట్టడం జరిగింది. ఈ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని అడిషనల్ పీడి మొగలిచందు సురేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సామాజిక తనిఖీలో వానపాముల వర్మీ కంపోస్ట్ పనులకు గాను రూ.3 లక్షలు అవినీతి జరిగిందని సామాజిక తనిఖీలో గుర్తించారు. అలాగే గ్రామ సంఘమిత్రల ద్వారా అక్రమంగా డబ్బులు కాజేయడం జరిగిందని తనిఖీలో గుర్తించడం జరిగింది. అదే విధంగా ఫారంఫాండ్ల పనుల్లో 62,768 రూపాయలు రికవరీ చేయడం జరిగినది. అలాగే పెన్షన్‌లలో తంబళ్ళగొంది పంచాయితీ, ముత్తుకూరు తదితర గ్రామ పంచాయితీలలో 2 సంవత్సరాల క్రితం



ఓపెన్ ఫోరానికి హాజరైన ఒకే ఒక్క మహిళ.

చనిపోయిన వారికి, ఇతర దేశాలకు వెళ్ళిన వారి పేర్లతో పింఛన్లు స్వాహా చేసినట్లు సామాజిక తనిఖీలో బహిర్గతమైందని వారు తెలిపారు. అనంతరం అడిషనల్ పీడి మొగలిచందు సురేష్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భారత రాజ్యాంగ చట్టం ద్వారా అమలుకావడం జరిగిందని, ఉపాధి హామీ కూలీలకు బలమైన ఆయుధం లాంటిదన్నారు. అలాంటి ఉపాధి హామీ నిధులను కొంత మంది అవినీతికి పాల్పడడం జరిగితే రికవరీ చేయడం, లేకపోతే కేసులు నమోదు చేయించి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ఈ సామాజిక తనిఖీలో అధికారులే తప్ప ఉపాధి హామీలో భాగస్వాములైన కూలీలు సమావేశానికి రాకపోవడం ఇది ఏపివో పెంచలయ్య నిర్లక్ష్యమే కారణం అని, ఏపివోకు ద్విచక్ర వాహనం కూడా లేదని, దాని వలన పనుల పర్యవేక్షణకు వెళ్ళడం లేదని కొంత మంది అడిషనల్ పీడి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. అనంతరం అవినీతికి కారకులైన వారందరికీ మెఓలు జారీ చేసి 15 రోజుల లోపల రికవరీ చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏపీడి క్రిష్ణయ్య, ఎంపిడివో రెడ్డెయ్య నాయుడు, విజిలెన్స్ అధికారి విజయ్ ప్రసాద్, క్వాలిటీ కంట్రోలర్ సుబ్రమణ్యం, ఎస్ఆర్‌పి ఆవులయ్య, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన ఇళ్లకు బిల్లులు చెల్లింపుల్లో జాప్యం చేయవద్దు

మంత్రి కాలవ శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతూన్న మంత్రి కాలవ శ్రీనివాసులు

అమరావతి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త: రాష్ట్రంలో వచ్చే జూన్ 8నాటికి 5లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర గ్రామీణ గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయం 4వ బ్లాక్‌లో శుక్రవారం గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్లతో గృహ నిర్మాణ పథకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ పనుల సీజన్ పూర్తయి నందున రానున్న నాలుగు నెలలు గృహ నిర్మాణాలు పెద్దఎత్తున చేపట్టి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు పిడిలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2016-17 మంజూరు చేసిన ఇళ్లను ఏప్రిల్ నాటికి, 2017-18లో మంజూరైన ఇళ్లన్నిటినీ జూన్‌లోగా పూర్తి చేయడం ద్వారా జూన్ 8నాటికి 5లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు వీలుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. అదే విధంగా ఎన్టీఆర్ గృహనిర్మాణం పథకం అమలులోకి రాక ముందు చేపట్టిన ఇళ్లన్నిటినీ నాలుగు నెలల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తి చేసిన ఇళ్లకు లబ్దిదారులతో పోటోలు తీసి జియోట్యాగింగ్ పూర్తి చేసి వివరాలన్నిటినీ ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. పూర్తయిన ఇళ్లకు లబ్దిదారులకు బిల్లులు చెల్లించడంలో ఎలాంటి జాప్యం చేయకుండా సకాలంలో బిల్లులు చెల్లించాలని మంత్రి అదికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇంకా ఇళ్ల కావాలని సుమారు 25లక్షల దరఖాస్తులు వచ్చాయని వాటన్నిటినీ ఇంటింటా తనిఖీ చేసి అర్హులైన లబ్దిదారుల జాబితాను త్వరగా సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాల్లో లబ్దిదారులు, గృహనిర్మాణ వర్క్ ఇన్స్‌పెక్టర్స్‌కు అనుసంధానంగా నిరుద్యోగ యువతను గృహ మిత్రులుగా నియమించే ఆలోచన చేస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వాలు ఎర్రజొన్న రైతుల సమస్యలను పరిష్కరించలేదు

టిఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

గతంలో ఉన్న ప్రభుత్వాలు ఎర్రజొన్న రైతుల సమస్యలపై దృష్టి సారించలేదని..సిఎం కేసిఆర్..మంత్రులు పోచారం, హరీష్‌రావు, ఎంపీ కవితలు అర్మూర్ ఎర్రజొన్న రైతుల సమస్యలను పరిష్కరించారని..ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2008లో ఎర్రజోన్న రైతుల సమస్యల పరిష్కారం కోసం 8 రోజులు అమరణ నిరాహారదీక్ష చేశానని గుర్తు చేశారు. అధికారంలో లేమనే పరేషాన్‌లో ఉన్న కాంగ్రెస్ నేతలు రైతులను రెచ్చగొడుతున్నారన్నాఉరు. గతంలో ఎన్నడూలేని విధంగా ఎర్రజోన్న క్వింటాల్‌కు రూ.2300 నిర్ణయించామన్నారు. సిఎం స్వయం రైతు కనుకే వెంటనే స్పందించారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రమై కర్ణాటక బళ్లారిలో ఎర్రజోన్నకు 1600లే మద్దతు ధర ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సిఎం కేసిఆర్ మీద ఎర్రజోన్న రైతులు స్థానిక కాంగ్రెస్ నేత సురేష్‌రెడ్డి మనుషులే దీక్షల్లో పాల్గొన్నారనీ, రైతులెవ్వరూ కాంగ్రెస్ మాటలు నమ్మటం లేదన్నారు.

కొత్తగూడెంలో సరిహద్దు భద్రతపై అత్యవసర సమావేశం

పాల్గొన్న తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్తప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో శుక్రవారం సరిహద్దు రాష్ట్రాల భద్రతపై అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సరిహద్దుల్లో నక్సల్స్ కదలికలను కట్టడి చేసేందుకు ఈ సమావేశంలో కార్యాచరణ చేసినట్లుగా తెలుస్తోంది. ఇటీవల మావోయిస్టు పార్టీలో ఏర్పడిన నాయకత్వ మార్పు, తదనంతర పరిణామాలు, పెరుగుతున్న మావోయిస్టుల దాడులు, కట్టడి చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఛత్తీస్‌గఢ్ నుంచి బస్తర్ ఐజీ వివేకానంద, డీఐజీ రతన్‌లాల్‌లతో పాటు, తెలంగాణ నుంచి సీనియర్ ఐపీఎస్‌లు సజ్జనార్(ఎస్ఐబీ), నర్సింగరావు(ఎస్ఐబీ), నాగిరెడ్డి(ఐజీ వరంగల్), శ్రీనివాసరెడ్డి, భాస్కరన్(ఎస్పీ, జయశంకర్‌భూపాల్‌పల్లి), రాహుల్ హెగ్డే(ఏఎస్పీ, ఏటూరునాగారం), సునీల్‌దత్(ఏఎస్పీ, భద్రాచలం)లతో పాటు ట్రైనీ ఐపీఎస్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఏవోబీలో ఇటీవల మావోయిస్టులకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లు లభ్యమైనట్లుగా వచ్చిన వార్తల అనంతరం సమావేశం జరగడం విశేషం. మావోయిస్టులు అత్యాధునికమైన స్నైపర్‌లు దాడులకు సిద్ధం చేసినట్లుగా అందులో ఉంది. పార్టీ టెక్నికల్ కమిటీ నుంచి ఆయా ఏరియా కమిటీలకు ఈ లేఖలు వచ్చాయి. అంటే శత్రువు ఆధునిక ఆయుధాలతో కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలపై దాడులకు తెగపడుతున్నట్లుగా నిఘా వర్గాలు పసిగట్టాయి. వాటిని తిప్పికొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాల గురించి ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. ఎస్ఐబీ, ఎస్‌బీల వద్ద నుంచి సమాచారం తీసుకుని, ఆయా సరిహద్దు జిల్లాల ఎస్పీలతో చర్చించినట్లుగా తెలుస్తోంది. జాయింట్ ఆపరేషన్స్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఇటీవల తోగ్గూడెం బేస్‌క్యాంపుపై మావోయిస్టులు వరుసగా రెండు రోజులు దాడికి దిగారు. ఈ క్రమంలోనే బేస్‌క్యాంపు నుంచి కూంబింగ్‌కు వచ్చిన జవాన్‌లపై మావోయిస్టులు మందుపాతరలు అమర్చి దాడి చేశారు. ఒక జవాను చనిపోయాడు. దీనితో సరిహద్దుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా చర్చించినట్లుగా సమాచారం. మావోయిస్టుల కట్టడే లక్ష్యంగా సమావేశం జరిగింది.

ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు దళసభ్యుల మృతి

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్తప్రతినిధి: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో శుక్రవారం రాత్రి జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు దళ సభ్యులు మృతి చెందారు. దళ కమాండర్ గాయాలతో తప్పించుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే... సుక్మా జిల్లా చింతగుఫా పోలీస్‌స్టేషన్ పరిధిలోని టోకన్‌పల్లి అటవీప్రాంతంలో నాగారం దళ కమాండర్ బీమా ఆధ్వర్యంలో దళం సంచరిస్తున్నట్లుగా సమాచారం వచ్చింది. దీంతో డీఆర్‌జీ, ఎస్టీఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా టోకన్‌పల్లి అటవీప్రాంతంలో దళం తారసపడింది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో నాగారం దళ కమాండర్ బీమాతో సహా సభ్యులు కుంజా లక్మా, నందాలు గాయపడ్డారు. వీరిలో కుంజా లక్మా, నందాలు అక్కడికక్కడే మరణించగా, బీమా గాయాలతోనే ఘటనా ప్రదేశం నుంచి మిగిలిన దళ సభ్యుల సాయంతో పరారయ్యాడు. భారీ ఎత్తున ఆయుధాలు, విప్లవసాహిత్యం, నిత్యావసర వస్తువులు, పేలుడు పదార్థాలు లభ్యమైనట్లుగా సుక్మా ఎస్పీ అభిషేక్ మీనా వెల్లడించారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన పవన్

సైఫాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: జనసేన పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ సినీ హీరో పవన్‌కల్యాణ్ శుక్రవారం ఉదయం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. నవ్యాంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ఇతర డిమాండ్ల సాధన కోసం మాదాపూర్‌లోని ఒక హోటల్‌లో జరగనున్న సమావేశానికి పవన్ వెళుతూ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శుక్రవారం ఎస్టోనియా ప్రతినిధులతో మాట్లాడుతూన్న సిఎం చంద్రబాబునాయుడు

ఎస్టోనియాతో ఏపి దోస్తీ

సాంకేతిక అంశాలలో సహకారం... త్వరలో అవగాహన ఒప్పందం

అమరావతి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:

ఏపీలో నాలుగో వంతు భూభాగం ఉన్న ఎస్టోనియా దేశం డిజిటల్ వేదికపై సాధించిన విజయం నవ్యాంధ్రప్రదేశ్‌కు స్ఫూర్తిగా తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు వచ్చిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న ఎస్టోనియా ప్రభుత్వ ప్రతినిధులను ఉన్నతాధికారులు పరిచయం చేస్తూ, సాంకేతిక అంశాలలో ఏపీకి సహకరించేందుకు ఈ చిన్న దేశం ముందుకొచ్చిందని చెప్పారు. పాలనా వ్యవహారాలలో వారక్కడ అమలు చేస్తున్న అత్యుత్తమ అభ్యాసాలను నవ్యాంధ్రప్రదేశ్‌కు అందించేందుకు సిద్ధంగా వున్నారని తెలిపారు. రిలయోన్స్ జియో, ఎస్టోనియా, ఏపీ కలిసి త్వరలో ఒక అవగాహన ఒప్పందం చేసుకోబోతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. అంతకుముందు ముఖ్యమంత్రితో భేటీ అయిన ఎస్టోనియా ప్రతినిధుల బృందం 15ఏళ్ల వ్యవధిలో తమ దేశం సాంకేతికంగా ఎలా అభివృద్ధి చెందిందో వివరించారు. డిజిటల్ ఫ్లాట్‌ఫామ్‌పై 15ఏళ్లలో తాము సాధించిన విజయాల కంటే కేవలం మూడున్నరేళ్లలో నవ్యాంధ్రప్రదేశ్ సాధించిన ప్రగతి తమను మరింత ఆశ్చర్యపరుస్తోందని సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశంసించారు. 13లక్షల జనాభా, ప్రజలలో డిజిటల్ వ్యవహారాల పట్ల ఉన్న ఆసక్తి తమకు కలిసొచ్చిందని, ఏపీలో ఆ స్థాయిలో అభివృద్ధి చెందేందుకు ముఖ్యంగా ప్రజానీకంలో మార్పు రావాల్సివుందని వారు అభిప్రాయపడ్డారు. ఆధార్, బయోమెట్రిక్స్, ఇ గవర్నెన్స్ తరహా విధానాలన్నీ తమ దేశంలో ఇంతకుముందే అమలు చేశామని, ప్రభుత్వ పాలనా వ్యవస్థ మొత్తం ఆన్‌లైన్ ద్వారా నడిపించిన తొలి దేశం తమదేనని చెప్పారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎస్టోనియా మాజీ సీఐవో టానీ కోట్కా, ఆర్థిక వ్యవహారాలు, కమ్యూనికేషన్ల వ్యవహారాల ప్రతినిధి మైలీ మహ్లాపూ, రిలయెన్స్ సంస్థ ప్రతినిధులు అనీశ్‌షా రాజన్ లుథ్రా, సురభీ సంచేటి, కిరణ్ థామస్, సీపీఎల్ మాదరావు, వి సదాబాబు, మహేష్‌కుమార్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

వచ్చే నెల నుంచే ఇంటింటికి కంటి పరీక్షలు

డయాగ్నస్టిక్స్ కేంద్రాల పనులు వేగవంతం
సమీక్షించిన వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : అందరికీ ఆరోగ్యం లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టనున్న ఇంటింటికీ కంటి పరీక్షల పథకం మార్చి నెలాఖరు కల్లా ప్రారంభం కావాలని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అవసరమైన ప్రణాళికలతో సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ కార్యాలయంలో మంత్రి ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ప్రభుత్వమే ప్రజలందిరికీ బాసటగా నిలుస్తూ పరీక్షలు చేయించడంతో పాటు ఉచితంగా కంటి అద్దాలు, అవసరమైతే శస్త్ర చికిత్సలు నిర్వహించాలని నిర్ణయించారని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా ఇంటింటికీ కంటి పరీక్షల పథకాన్ని చేపట్టారని చెప్పారు. ఇందుకు అనుగుణంగా సాధ్యమైనంత త్వరగా ఈ పథకాన్ని ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. మార్చి నెలాఖరుకల్లా ఈ పథకం ప్రారంభం కావాలనీ, శిబిరాల నిర్వహణ ఎలా ఉండాలి ? ఏయే పరికరాలు ఉండాలి ? ప్రస్తుతం ఉన్న పరికరాలు సరిపోతాయా ? స్క్రీనింగ్‌కి మానవ వనరుల అవసరం ఎంత ఉంది ? కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడం, శస్త్ర చికిత్సలు చేయించడం, ఎంతకాలం స్క్రీనింగ్ చేయించాలి ? వంటి అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరులోగా కనీసం హైదరాబాద్ నగరంలో ఈ పథకం ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిగతా జిల్లాలలో మరికొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే విధంగా చూడాలని చెప్పారు. కాగా, ప్రజారోగ్యమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వమే ప్రజలకు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించే పథకం ప్రారంభానికి అవసరమైన చర్యలు వేగంగా తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఐపీఎంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమకు వస్తున్న వ్యాధులపై అప్రమత్తంగా ఉండటం లేదనీ, అందువల్ల అవి ముదిరాక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

వార్త

అన్నీ మన మేలు కోసమే అని తలిస్తే, ఎలాంటి క్లిష్టపరిస్థితి కూడా మనసును కలత పెట్టలేదు.

-జెఫర్‌సన్

సుప్రీం తీర్పుతో కావేరి కలకలం

దశాబ్దాల తరబడి వివాదాలు కొనసాగుతున్న కావేరి నది జలాల విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెలువరించడంతో నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా సుప్రీంకోర్టు వెల్లడించిన ఈ తీర్పులో 14.75 టిఎంసిలు కర్ణాటక అదనంగా వాడుకునే అవకాశాలు ఏర్పడ్డాయి. అంతేకాక నదీజలాల విషయంలో సుప్రీం స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది. ఏ రాష్ట్రానికి నదీజలాలు సొంతం కాదని జాతీయ సంపద అని సుప్రీం వెల్లడించింది. వాస్తవంగా ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం తమిళనాడుకు రెండు వందల ఇరవైఏడు టిఎంసిలు విడుదల చేయాల్సి ఉండగా నూటతొంభై రెండు టిఎంసిలు మాత్రమే విడుదల చేయాలని తాజా తీర్పులో సుప్రీం స్పష్టం చేసింది. దీంతో తమిళనాడులో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఇప్పటికే ఆయా పార్టీలు అనుసరించాల్సిన వ్యూహాన్నిగురించి చర్చించుకుంటున్నారు. రాజకీయంగా దీనిని ఎలా ఉపయోగించుకొని లాభపడాలనే నేతలు కూడా లేక పోలేదు. ఈ తీర్పు అధికార పార్టీ సమర్థవంతంగా వ్యవహరించక న్యాయస్థానం ముందు తమ వాదనను పటిష్టంగా వినిపించలేకపోవడంవల్ల ఈపరిస్థితి దాపురించిందని ప్రతిపక్ష డిఎంకెల నేతలు ఇప్పటికే అధికారపక్షంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో కర్ణాటక ముఖ్యంగా బెంగళూరు ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనే అవకాశం ఉండటంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసువర్గాలు పేర్కొన్నాయి. ఒక్క బెంగళూరులోనే దాదాపు పదిహేనువేల మంది పోలీసుల బలగాలను నియమించినట్లు కమిషనర్ వెల్లడించారు. మైసూర్ నుంచి హోసూర్ సరిహద్దు వరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో భద్రతను మరింత పటిష్టం చేశారు. ఇక తమిళనాడులో కమల్‌హాసన్‌తో సహా పలువు రు నేతలు ఈ తీర్పుపట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కావేరి జలాలపై వందేళ్లకుపైగా రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. 1892లో ఆంగ్లేయుల పాలనలోనే మైసూర్, మద్రాసు ప్రాంతాల మధ్య ఏర్పడిన వివాదాల పరిష్కారం కొరకు ఒప్పందం కుదిరింది. కానీ దాన్ని పాటించ చకపోవడంతో 1924లో మళ్లీ మరొక ఒప్పందాన్ని చేసుకున్నారు. స్వాతంత్య్రం వచ్చాక కేరళ,పుదుచ్చేరి రాష్ట్రాలు కూడా ఈ వివాదంలోకి చేరుకున్నాయి. 1970లో నియమించిన నిజనిర్ధారణ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి 1972 లో నివేదిక సమర్పించింది. 1976లో నిజనిర్ధారణ కమిటీనివేదిక ఆధారంగా ఇరు రాష్ట్రాలు ఒక అంగీకారానికి వచ్చాయి. అయితే అప్పుడు ఏర్పడిన కొత్త ప్రభుత్వం ఈ ఒప్పందానికి అంగీకరించలేదు. దీంతో ఈ వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించే దిశగా ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని 1986 తమిళనాడు కేంద్రాన్ని అభ్యర్థించింది. వివాదం సుప్రీంకోర్టు చేరడంతో సుప్రీం ఆదేశాల మేరకు 1990 జూన్ రెండున ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. రెండువందల ఐదు టిఎంసిలను తమిళనాడుకు ఇవ్వాలని ట్రిబ్యునల్ 1991లో మధ్యంతర ఉత్తర్వు ఇచ్చింది. దీంతో అంగీకరించని కర్ణాటక ఆ ఉత్తర్వును రద్దు చేస్తూ ఏకంగా ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీం ఆ ఆర్డినెన్స్‌ను రద్దు చేసింది. దీంతో ఐదారుఏళ్ల పాటు ఈ వివాదం ఇలాగే కొనసాగింది. 1998లో ఆనాటి ప్రధాని నేతృత్వంలో కావేరి జలాల సాధికార సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ దాదాపు పదహారుఏళ్లకుపైగా సుదీర్ఘవిచారణచేపట్టి క్షేత్రస్థాయిలో వాస్తవాలను సేకరించి ఇరు ప్రభుత్వాల వాదనను పూర్తిగా విన్న తర్వాత మొత్తం కావేరిలో నీటి లభ్యత ఏడువందల నలభై టిఎంసిలుగా ఉంటుందని నిర్ధారణకు వచ్చింది. అందులో తమిళనాడు నాలుగువందల పందొమ్మిది టిఎంసిలు, కర్ణాటకు రెండువందల డెబ్బై టిఎంసిలు, కేరళకు ముప్పై టిఎంసిలు, పుదుచ్చేరి ఏడు టిఎంసిలు. దీనిపై కర్ణాకట, తమిళనాడు రివ్యూ పిటిషన్ వేశాయి. ఆ పటిషన్‌లపై వాదోపవాదాలు విన్న సుప్రీం శుక్రవారం తాజాగా తీర్పు వెలువరిస్తూ పదిహేనేళ్లపాటు ఈ ఆదేశాలు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. భూగర్భ జలాలు తగ్గి బెంగళూరులో నీటి కొరత దృష్ట్యా కర్ణాటక వాటాకొంత పెంచినట్లు న్యాయస్థానం వెల్లడించింది. అయితే కావేరి బేసిన్‌లో ఉన్న ఇరవై టిఎంసిలు భూగర్భజలాల్లో పది టిఎంసిలు తమిళనాడు తీసుకోవచ్చని ఆదేశించింది. అయితే ఈతీర్పుతో14.75టిఎంసిలు తగ్గిపోవడంతో తమిళనాడులో అసంతృప్తి వ్యక్తమవుతున్నది. గతంలో కూడా 2016సెప్టెంబరులో తమిళనాడుకు పదమూడుటిఎంసిలు కావేరి జలాలను విడుదల చేయాలని సుప్రీం జారీ చేసిన ఆదేశాలతోఅప్పట్లో కార్ణాటకలో తీవ్రఉద్రిక్తత నెలకొంది. నీరువిడుదల చేయాలని తమిళనాడులో, విడుదల చేయకూడదని కర్ణాటకలో పెద్దఎత్తున అప్పట్లో ఆందోళనలు జరిగాయి. భారీ ఎత్తున ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూరింది. అంతకుముందు కూడా ఎన్నోసార్లు తమిళ, కన్నడలమధ్య నీటి వివాదం చిచ్చుపెట్టింది. కొన్నిసార్లు అయితే రవాణా రాకపోకలు కూడా స్తంభింపచేశారు. తమిళనాడులో కన్నడీయుల భద్రత, అలాగే కర్ణాటకలో తమిళుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. అవన్నీ దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. ఏదిఏమైనా నదీజలాల వివాదం విషయంలో పాలకపెద్దలు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన తరుణమిది. అక్కడే కాదు నీటివివాదాలు పెరిగితే దేశాల మధ్య, రాష్ట్రాల మధ్య చివరకు రాష్ట్రాల్లోని జిల్లాలమధ్య కూడా చిచ్చుపెడతాయి. ఒకసారిఆ చిచ్చురగిలితే దాన్నిఆర్పడంఅంత సులభంకాదు.

శాంతి సౌభ్రాతృత్వానికి త్రిపుర సంకేతం. భిన్నమతాల ప్రజల ఐక్యతకు నిదర్శనం.



పినరయి విజయన్
కేరళ ముఖ్యమంత్రి

బిజెపి ఏ హామీలైనా ఇవ్వగలదు. సూర్యుడు, చంద్రుడు, చుక్కలను కూడా తెచ్చిస్తామంటారు. కలలను అమ్ముకోవడంలో వాళ్లతో ఎవరూ పోటీపడలేరు.



ఆనంద్‌శర్మ
కాంగ్రెస్ సీనియర్ నేత

ప్రజావాక్కు

రైల్వే సౌకర్యాలు కల్పించాలి

కాకినాడ-పిఠాపురంల మధ్య కొత్త రైల్వేలైన్ వేయాలని దశాబ్దకాలంగా ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నా రైల్వేశాఖ పట్టించుకోవడం లేదు. యానం, అమలాపురం, కోనసీమ, ఉభయ గోదావరి జిల్లాల నుండి నిత్యం వేలాది మంది రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు ప్రయాణం చేస్తుంటారు. వీరు బస్సులలో సామర్లకోట వరకు వచ్చిమెయిన్ లైనులో రైళ్లు పట్టుకోవాల్సి వస్తోంది. స్టేషన్‌లో కనీస సదుపాయాలు లేకపోవడం, అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు రెండు నిమిషాలకు మించి ఆగకపోవడం వలన ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి లక్షలాది కోనసీమ ప్రాంతాల ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వేశాఖ తగినన్ని నిధులు కేటాయించాలి. అంతేకాక ఈ ప్రాజెక్టు పూర్తయ్యేవరకు కాకినాడ నుండి హౌరా, హైదరాబాద్, చెన్నయి, ముంబాయి, ఢిల్లీ వరకు అదనపు రైళ్లు ప్రవేశపెట్టాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఒకేసారి ఎన్నికలు అసాధ్యం

జమిలి ఎన్నికల జపం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం దాని సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలి. అనాలోచిత నిర్ణయాలు తీసుకుని అభాసుపాలు కాకూడదు. ఇప్పటికే పెద్దనోట్ల రద్దు, జీఎస్టీని అమలుచేస్తూ సామాన్యులకు ఎన్నోపాట్లు తెచ్చిపెట్టింది. కనుక జమిలి ఎన్నికల్లో ఉన్న లోపాల గురించి అన్ని రాజకీయ పక్షాలతో ముందస్తుగా చర్చలు సాగించాలి. ఉదాహరణకు ఏదైనా ఒక రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఎన్నికలు జరిగిన ఒక సంవత్సరానికే కూలిపోతే మిగతా నాలుగేండ్లపాటు పరిపాలనఎలా?నాలుగేండ్లు కేంద్రప్రభుత్వం, రాష్ట్రపతిపాలన విధిస్తుందా? ఇలాంటి సందేహాలకు కేంద్ర ప్రభుత్వం సమాధానాలు చెప్పాలి. ఒక ఎమ్మెల్యేకాని ఎంపీకాని ఆకస్మికంగా చనిపోతే ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నిక నిర్వహించరా? ఇప్పుడే స్పష్టత రావాలి. ఐదేండ్లకోసారి అన్నిరాష్ట్రాలు, కేంద్రంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమనే చెప్పాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అగ్నిమాపక కేంద్రాలు కేవలం సబ్-డివిజన్ కేంద్రాలలోఉండడం మూలంగా వివిధప్రాంతాలలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడుసకాలంలో అగ్నిమాపక శకటందూరంగా ఉన్న ప్రదేశాలకు చేరుకునే వరకు ప్రమాదం జరిగిన ప్రదేశం అగ్నికి ఆహుతి అవుతుంది. ప్రతీ కేంద్రంలో ఒకటే శకటం ఉండడంసిబ్బందికొరతమూలంగాప్రమాదాలుజరుగుతున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, వరంగల్‌జిల్లా

లంచగొండితనాన్ని నిర్మూలించాలి

సమాజంలో ఎక్కడ చూసినా లంచగొండితనం పెరుగుతుంది. చిన్న అటెండర్లు మొదలుకొని పెద్ద అధికారుల వరకూ లంచం తీసుకోవడంలో ముందుంటున్నారు. లంచం లేనిదే పనులు జరగడం లేదు. సామాన్యులు, నిరుపేదలు విలవిలలాడుతున్నారు. లంచగొండితనంవల్ల కోట్లకు కోట్లు అక్రమార్జన సాగిస్తున్నారు. పేదలు పేదలుగానే ఉంటున్నారు. దీన్ని సమూలంగా నిర్మూలించాలి. చిన్నదైనా పెద్దమొత్తమైనా సరే లంచం అడిగిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

మంటగలుస్తున్న మానవ సమాజం

ఫిలిప్పీన్స్ దేశాధ్యక్షుడు రోడ్రిగ్ తమదేశంలో కమ్యూనిస్ట్ మహిళల పట్ల క్రూరమైన కిరాతకమైన శిక్షలు అమలుపరచాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేసారట. మనం ఆటవిక యుగంలో జీవిస్తున్నామా?నేడు స్త్రీఅంత దయనీయమైన స్థితిలో ఉందా? ఆమెకు రక్షణ కరువైందా? పురుషాధిక్యత ప్రపంచం ఇంత క్రూరంగా తన జులం సాగిస్తోందా?ఇలాంటి దుష్టపాలన పీచమనిచేందుకు అంతర్జాతీయ సమితిపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు? చేయి దాటక ముందే స్త్రీ శక్తి మేల్కొనాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

తల్లిదండ్రులు మారాలి

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల విద్యార్థినీ విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోయాయి. ఇష్టం లేకపోయినాకార్పొరేట్ విద్యాసంస్థల్లోను, హాస్టళ్లలోను పిల్లల్నిచేర్పించి నచ్చని కోర్సులను రుద్దడంవల్ల ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఇంగ్లీషు మీడియం కార్పొరేట్ విద్యపై మోజు, పెద్దవాళ్లయ్యాక తమ పిల్లలు బాగాసంపాదించాలన్న అత్యాశ పిల్లలప్రాణాలు తీస్తున్నాయి. పిల్లలభవిష్యత్తు బాగుండాలనికోరుకోవడం తప్పుకాదు.

-వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

సెల్‌ఫోన్లో మాట్లాడటం తగ్గించాలి

అవసరం ఉన్నా లేకున్నా నిమిషాల తరబడి సెల్‌ఫోన్ మాట్లాడటం వారికే కాదు, ఇతరులకీ ఇబ్బందే. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో పనివేళల్లో తరచూ ఇలా సెల్‌ఫోన్‌లో ఎడాపెడా మాట్లాడటం వల్ల పనులకు ఆటంకం. ఇతరులకూ ఎంతో ఇబ్బందికరం. అందుకే ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని కార్యాలయాలలోనూ పనివేళల్లో సెల్‌ఫోన్ వాడకాన్ని సంపూర్ణంగా నిషేధించాలి. కాని అలా ఆదేశాలు రావడం లేదు. కేవలం ఉపాధ్యాయులేఈపని చేస్తున్నారని పాఠశాలల్లోనే నిషేధం విధించారు.

-ఎన్.రాజేష్, నల్గొండ

మాటల్లో ఆగ్రహం.. చేతల్లో అనుగ్రహం

దామెర్ల సాయిబాబ

ఒకసారి మోసపోతే దగా చేసినవారి తప్పు. రెండోసారి మోసపోతే నీదే తప్పు అంటారు పెద్దలు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి వందల, వేలసార్లు పాలకులు మోసపోతూనే ఉన్నారు. అధికారంలో ఎవరు ఉన్నా, కారణాలు, కారకులు ఎవరైనా ఈ దోపిడీ యధేచ్ఛగానే జరుగుతున్నది. ఎన్ని వేల కోట్ల రూపాయలు అక్రమార్కుల పాలైనాయో లెక్కలకు అందకపోవచ్చు. ఇప్పుడు తాజాగా వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ విదేశీ వాణిజ్యం పేరుతో పంజాబ్ నేషనల్ బ్యాంకును పదకొండువేల నాలుగువందల కోట్ల రూపాయలకు మోసగించడం ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నది. ఇంత పెద్ద దగా చేసిన ఆయన, ఆయన సన్నిహితులు దేశ సరిహద్దులు దాటిపోయిన తర్వాత పాలకవర్గం కళ్లుతెరిచింది. తొలి ఫిర్యాదు అందేలోగానే ఆయన దేశం నుంచి తప్పించుకున్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఎంతటి అభద్రతతో కొనసాగుతున్నదో మరొకసారి రుజువు అయింది. ఎన్నిచట్టాలున్నా, నిబంధనలు ఎంత కఠినతరం చేసినా తనిఖీ వ్యవస్థలున్నా, ఇవి అమలు చేసి బ్యాంకుల సొమ్మును కాపాడేందుకు నెలనెలా వేలు, లక్షల రూపాయల జీత భత్యాలు తీసుకుంటున్న అధికార గణం ఉన్నా ఈ దోపిడీ మాత్రం ఆగడం లేదు. కేవలం ఇద్దరు వ్యక్తులు ప్రధాన కంప్యూటర్ వ్యవస్థ కళ్లుగప్పి ఈ మోసానికి సహకరించారని ప్రాథమిక దర్యాప్తును బట్టి అధికారవర్గాలు చెబుతున్నాయి. బ్యాంకులను మోసం చేసి ఇలా వేలకోట్లు దోచుకుపోవడం ఇదిమొదటిదికాదు. చివరిది కూడా కాకపోవచ్చు. ఇప్పటికే ఎందరో ఘరానా పెద్దలు వేలాది కోట్ల రూపాయలు బ్యాంకులకు టోపీ పెట్టి విదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. చట్టాలన్నా, ఈ నిబంధనలన్నా జంకు, బొంకు లేకుండాపోయింది. అంతేకాదు అటు దర్యాప్తు అధికారులపట్ల కూడా వారికి పెద్దగా భయభక్తులు లేకుండా పోయాయి. కర్రలేనివాడిని గొర్రె కూడా కరుస్తుందంటారు. అలా వుంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయనేది కూడా నిజమే కావచ్చు..మన రాజ్యాంగ నిర్మాతలు కుల,మత, వర్గ,లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాల తో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిస్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారు లు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, దక్షిణలకు ప్రలోబపడి చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులే కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలు పడి కోర్టుల ముందు రుజువులకు సర్వంసిద్ధం చేసినప్పుడు రాజకీయ కారణంగా పాలకులు మోకాలొడ్డిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి పాలకుల చర్యలు సమర్థవంతంగా దర్యాప్తు చేసేఅధికారులకు నిస్పృహను పెంచుతున్నది. ఇక చట్టం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే దర్యాప్తు అధికారుల వాదన కూడా సమంజసమే కావచ్చు.

కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏ మేరకు నిస్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద, తేడాలేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతు న్నారనేదే ముఖ్యం. ఏ అండా లేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారు? వారిని ఏదోనేరంపైఅదుపులోకి తీసుకున్నప్పుడు ఎలా ప్రవర్తిస్తారు? అలాగే ఘరానా పెద్దల విషయంలో ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరంలేదు. అందుకే వైట్‌కాలర్ నేరాలు అంతకంతకుపెరుగుతున్నాయి. మద్యం వ్యాపారి విజయ్‌మాల్యా కేసును కూడా ఇందుకు ఉదహరించవచ్చు. భారతీయ బ్యాంకులకు ఈయన దాదాపు తొమ్మి దివేల కోట్లకుపైగా టోకరా వేశారు.

2016లోపేలు బ్యాంకులు మార్చిలో సుప్రీంకోర్టును ఆదేశించాయి. ఆయన విదేశాలకు వెళ్లకుండా ఆదేశాలు ఇవ్వాలని నిరోధించాలని అటు ప్రభుత్వాన్ని, ఇటు సుప్రీంకోర్టును అభ్యర్థించాయి. న్యాయస్థానం స్పందించేలోగా ఆయన విదేశాలకు వెళ్లిపోయారు.

ఇప్పటికే ఎందరో ఘరానా పెద్దలు వేలాది కోట్ల రూపాయలు బ్యాంకులకు టోపీ పెట్టి విదేశాల్లో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. చట్టాలన్నా, ఈ నిబంధనలన్నా జంకు,బొంకు లేకుండాపోయింది. అంతేకాదు అటు దర్యాప్తు అధికారుల పట్ల కూడా వారికి పెద్దగా భయభక్తులు లేకుండాపోయాయి. కర్రలేనివాడిని గొర్రె కూడా కరుస్తుందంటారు. అలా వుంది మన దర్యాప్తు అధికారుల పరిస్థితి. చట్టంలో కూడా కొన్ని లోపాలు ఉన్నాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కుల,మత, వర్గ,లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిస్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, దక్షిణలకు ప్రలోభపడి చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పించుకోగలుగుతున్నారు.

ఒక్క మాట

గత ఏడాది లండన్‌లో అరెస్టు అయినా వెంటనే బెయిల్ దొరికింది. భారత్‌కు తీసుకువచ్చేందుకు దర్యాప్తు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా కొలిక్కిరాలేదు. ఇక కార్పొరేట్ కంపెనీలకు సలహాదారుగా పనిచేసిన దీపక్‌తల్వార్ ఆదాయపన్ను ఎగవేయడంలో బ్రిటిష్ వర్జిన్ ఐల్యాండ్స్ లాంటి ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున లావాదేవీలు జరిపారు. భారీగా మోసం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. ఆయుధాల వ్యాపారరంగంలో అత్యంత వివాదాస్పదుడిగా పేరు పొందిన సంజయ్ బండారి ఇంటిపై జరిపిన దాడుల్లో రక్షణ శాఖ కొనుగోళ్ల సంబంధించిన అత్యంత రహస్యసమాచారం దొరికింది. అధికార రహస్య చట్టాల కింద ఢిల్లీలోని న్యాయస్థానం ఆయనను నేరస్తుడిగా ప్రకటించింది. దర్యాప్తు అధికారులు అప్రమత్తం అయ్యేలోగా ఆయన విదేశాలకు పారిపోయాడు. ఇలా ఎన్నో కేసులు ఉదహరించవచ్చు. ఇక పలు బినామీ కంపెనీల పేరుతో ఖాతాలు తెరిచి బ్యాంకును భారీగా మోసం చేశారనే ఆరోపణతో ఆంధ్రాబ్యాంకు మాజీ డైరెక్టర్ ఒకరిని ఈఏడాది జనవరిలో అరెస్టు చేశారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పూణె జోన్ మాజీ అధిపతిని దాదాపు ఎనిమిది వందల కోట్ల రూపాయలకుపైగా దగా చేశారని గత ఏడాది సిబిఐ అరెస్టు చేసింది. నిబంధనలను అతిక్రమించి ఒక సరుకు రవాణా సేవల కంపెనీకి ఫోర్జరీ పత్రాల ఆధారంగా రెండువేల ఎనిమిది వందల కోట్లరూపాయల రుణం ఇచ్చినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాగే కెనరా బ్యాంకు, విజయాబ్యాంకులను మోసం చేసి దాదాపు ఏడువందల తొంభై కోట్ల మేరకు రుణం పొంది ఆ డబ్బును ఇతర అవసరాలకు మళ్లించిన కేసులో అజిత్ గ్రూప్ డైరెక్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ గ్రూప్ సంస్థలు దాదాపు పదకొండువేల కోట్లకుపైగా అప్పులు తీసుకొని తిరిగి చెల్లించలేకపోతున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సారథ్యంలోని ఇరవైఐదు బ్యాంకుల కన్సార్టియం నుంచి కోల్‌కతాకు చెందిన గణేష్ జ్వెలరీ హౌస్ అప్పులు తీసుకొని రెండువేల కోట్లకుపైగా నష్టం చేసినందుకు ఆసంస్థ ప్రమోటర్ నిలేష్ ఫరేఖ్‌ను అరెస్టు చేశారు. న్యూఢిల్లీలోని బ్యాంక్ ఆఫ్ బరోడా అశోక్ విహార్ శాఖలో 2016లో ఐదువేల కోట్ల విదేశీమారక ద్రవ్యం బదిలీకుంభకోణం వెలుగుచూసింది. ఈ కేసులో మనిష్‌తోపాటు మరో నలుగురిని దర్యాప్తు అధికారులు అరెస్టుచేశారు. ఇలా చెప్పుకుంటూపోతే గత రెండు, మూడు దశాబ్దాలుగా బ్యాంకులను మోసం చేసే ఘరానా పెద్దలు పెరిగిపోతున్నారు. ఇందులో ఆయా బ్యాంకులకు సంబంధించిన కొందరు అధికారులు కూడా చేయి కలుపుతున్నారనేది కాదనలేని వాస్తవం. సాధారణ ఖాతాదారుడు బ్యాంకుకు వెళ్లి ఒక లక్షరూపాయల అప్పు కావాలంటే సవాలక్ష ప్రశ్నాలు అడుగుతారు. నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిప్పించుకుంటారు. ఇచ్చే రుణానికి నాలుగు రెట్లు అదనంగా విలువ ఉన్న ఆస్తులను తనఖాపెట్టుకుంటారు. వాయిదా ఒక్కసారి ఆలస్యమైనా ఇంటి మీద వచ్చి కూర్చుంటారు. కొన్ని బ్యాంకులు అయితే ఈ అప్పులు వసూలు చేయడంలో వడ్డీ వ్యాపారస్తులను మించిపోతున్నాయి. కానీ అదే బ్యాంకు యాజమాన్యాలు పెద్దల విషయంలో ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. ఇక ఫైనాన్స్ కంపెనీల విషయానికి వస్తే ఇందులో ప్రత్యక్షంగా మోసపోతున్నది సాధారణ పౌరులే. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వారు ఎక్కువగా ఉన్నారు. దేశంలో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. గత రెండు దశాబ్దాలుగా కేవలం ఈ ఫైనాన్స్ కంపెనీల కారణంగా కోట్లాది మంది బాధితులు తాము కూడబెట్టుకున్న డబ్బును పోగొట్టుకున్నారు. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితులపై చర్యలు తీసుకున్న దాఖలాలు తక్కువనే చెప్పొచ్చు. కొందరు ఎలాంటి భయం, జంకు లేకుండా బాహాటంగానే తిరుగుతున్నారు. ఇరవై ఐదు లక్షల రూపాయల నుంచి మొదలు కొని ఐదువందల కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్ కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో దర్యాప్తు అధికారులు సఫలీకృతం కాలేకపోతున్నారు. ఇక ఒకేప్లాట్‌ను ఇద్దరిముగ్గురికి అమ్ముతూ కొన్నిసార్లు అయితే లేని ప్లాట్లను విక్రయించడం ఇలా ఇళ్ల స్థలాల అమ్మకాల్లో ఘరానా మోసంచేసిన పెద్దలు ఎందరో నిర్భయంగా తిరుగుతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరు ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీ పడి ఇటు ప్రజలను అటు బ్యాంకులను మోసం చేసి కోట్లకు పడగెత్తుతున్నారు. చాలా కేసులు పోలీసుల రికార్డుల వరకు వెళ్లడం లేదు. పోయిన డబ్బు ఎలాగో పోయింది. పోలీసు స్టేషన్‌కు వెళ్లితే తిరగడం తప్ప మరేమీ ఉండదని ఆ వైపునకు అడుగులు వేయడం లేదు. వైట్‌కాలర్ నేరాలు ప్రధానంగా బ్యాంకులను మోసం చేసేవారిపై మరింత కఠినంగా వ్యవహరించాలి. అవసరం అయితే చట్టాన్ని సవరించాలి. అంతేతప్ప మాటల్లో ఆగ్రహం కార్యాచరణలో అనుగ్రహం చూపిస్తే ఇలాంటి నేరగాళ్ల మరింత పెరిగి అసలు బ్యాంకులపైన, దర్యాప్తు సంస్థలపైన విశ్వాసం సన్నగిల్లే ప్రమాదంఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే అరాచకం ప్రబలుతుంది.

కేంద్రంతో జతకట్టినందుకే రాష్ట్రానికి అన్యాయం



జోస్యుల వేణుగోపాల్

మనదేశంలో దాదాపు 60 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన తర్వాత ఎన్‌డిఎ రెండవసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతాపార్టీ అండ్ తెలుగుదేశం కూటమి రెండు కలిపి విభజిత హామీలు పొందివున్న ఆంధ్ర రాష్ట్రానికి విదిలింపులే లేక హక్కులను కూడా అడుక్కునే స్థితికి తెచ్చాయి. నోట్లరద్దు, జీఎస్‌టి, లాంటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలవల్ల కుదేలైపోతున్న అనేక పారిశ్రామికరంగాల నష్టాలతోరాష్ట్రాల ఆర్థికపరిస్థితి కూడా గణనీయంగా దెబ్బతిన్నది. ఇచ్చామని, తెచ్చామని చెప్పి కలిసి మభ్యపెట్టడానికి చాంతాడంత ఉంది గాని ముడివేయడానికి కుదరడం లేదు. ఎవరి లెక్కలు వారివే. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న తెలుగు దేశం పార్టీదే ఈ పరిస్థితికి పూర్తి బాధ్యత అని ప్రజలు భావిస్తున్నారు. ఈ ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాల హక్కు లను హరించే కేంద్ర విధానాలకు మొదటిసారిగా వంతపాడిన రాష్ట్రం పూర్తిగా నష్టపోవడమేకాక నిందమోయాల్సి వచ్చింది. ఇక పరిపాలన విషయానికి వస్తే కేంద్రరాష్ట్రప్రభుత్వాలు విదేశాలకువెళ్లి మరీ బహుళజాతి కంపెనీలను, కార్పొరేట్ పరిశ్రమలను రాయితీలతో ప్రోత్సహిస్తూ వాటి వల్ల కాలుష్యం బారినపడి నాశనమయ్యే పంటలకు, చనిపోయే ప్రజలకు పూర్తిస్థాయి బీమా సౌకర్యం కల్పిస్తుండడం వింత పరిణామం. వ్యవసాయరంగంలో దళారుల వ్యవస్థకి అడ్డుకట్టవేయలేరు. రైతుల పంటలకు కౌలు రైతులకు బ్యాంకు రుణాలు కల్పించలేరు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు లాంటి వాటిని అరికట్టే వ్యవస్థల మీద నిఘాలేదు. కానీ రైతులు అకౌంటబులిటి ఆత్మహత్య చేసుకుంటే పరిహారం మాత్రం రెడీ అంటూ మీకు జీవించే సౌకర్యాన్ని కల్పించలేకపోయినా మృత్యువాత పడితే ఆదుకుంటాం అండగా ఉంటాం అన్న భావన అంతుపట్టని విషయమే. ఈ దేశంలో బ్లాక్ మనీని పట్టుకోవడానికి, ఉగ్రవాదాన్ని మట్టుబెట్టడానికి నోట్లరద్దును తెచ్చి ఇళ్లల్లో దాచుకున్న పాతనోట్లన్నీ బ్యాంకులకు తెప్పించి ఆరు నెలలు టైమిచ్చి అందరూ బ్యాంకుల్లో వేశాక మనడబ్బు మనం తీసుకోవడానికి మనల్ని నెలలతరబడి లైన్లో నిలబెట్టి, శ్రమపడడం అంటే ఏమిటో మనుషులకు తెలియచెప్పి మేలు చేశామంటున్నారు. ఈ దేశంలో మొత్తం ఎంత డబ్బు రొటేషన్ అవుతుందో తెలుసుకున్న దిగ్రేట్ కేంద్ర ప్రభుత్వానిదే అని చెప్పుకుంటున్నారు.

ఏ రాష్ట్రానికైనా నిధులు సమకూర్చడానికి మేం బడ్జెట్‌లో ప్రతిపాదించక్కరలేదు. ఆర్థిక సంఘాలు, నీతి ఆయోగ్‌ల సలహాలతో ప్యాకేజీల ప్రకటనలతో కొత్తవరవడి సృష్టిస్తాం, రాష్ట్రాలు పొదుపుగా ఖర్చుపెట్టేందుకు, ఎప్పుడు మాతో టచ్‌లో ఉండేందుకు నిధులకు లెక్కలడిగి నింపాదిగా రిలీజ్ చేస్తాం అంటూ ఈ ఫెడరల్ వ్యవస్థను కూడా అపహాస్యం చేసిన పద్ధతికి మన రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామి అయింది. పార్లమెంటు సాక్షిగా ప్రత్యేకహోదా, రైల్వేజోన్ లాంటి విషయాలన్నీ కుండబద్దలు కొట్టినట్లు అడిగేది మేమే వాటిని అటకెక్కించే హక్కు కూడా మాదే అని గట్టిగా చెబుతున్నారు.

ఒక దేశం, ఒకే పన్ను విధానం పూర్తిగా సమర్థించి బిల్లు తెచ్చారు. కానీ ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే కొన్ని ఉత్పత్తులను పన్ను నుంచి మినహాయింపు నిచ్చా రు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వాలంటే కష్టమే కానీ కాబట్టి బ్యాంక్‌లో జీరో అకౌంట్‌తో ఖాతా తెరిపించి లోన్ ఇప్పిస్తాం, దాంతోకష్టపడి వ్యాపారం చేసి వడ్డీలు, పన్నులు తిరిగి మాకే కట్టండి అంటూ ఈ దేశంలో ప్రథమంగా శ్రమపడేతత్వం యువకులకు అలవాటు చేసిన ఘనత మాదేనంటున్నారు. పచ్చని పొలాలన్నీ ఆర్డినెన్స్‌ల రూపంలో ప్రజలవద్ద నుంచి లాక్కున్న తర్వాత ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో కాలయాపనకు టైం లిమిట్ లేదు. ఈలోగా నదులన్నీ కూడా అనుసంధానం చేస్తాం కానీ వాటికి కేటాయింపులు మా ఇష్ట ప్రకారం అనేది వారి ఉవాచ. అన్నమో రామచంద్రా అని అరచి అరచి దిక్కులేక ఆత్మహత్యలకు పాల్పడు తున్న రైతులకు వారు తాగిప్రాణం తీసుకునే పురుగు మందులకు సబ్సిడీ దొరుకుతుందన్న సంతృప్తి తప్ప వేరే ప్రయోజనం లేదు. అన్ని రాష్ట్రాలు, ప్రజలు క్యాష్‌లెస్ విధానాన్ని కోరుకుంటున్నారు. ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వం చేసింది కూడా అదేకదా. ఉన్న క్యాషంతా బ్యాంకుల్లోకి పంపించి జనం దగ్గర క్యాష్‌లెస్ చేశారు కదా! ఇలాంటి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకోవాలంటే రాష్ట్రంలోని పాలక ప్రతిపక్షాలు సమిష్టి కృషి చేయక తప్పదు.

ప్లాస్టిక్ వ్యర్థాల కాలుష్యాన్ని అరికట్టాలి

తాతపూడి రవీంద్రనాథ్ టాగోర్

ప్లాస్టిక్ వస్తువులు మానవ జీవనగమనంలో అంతర్భాగమైపోయాయి. చౌకగా లభించే కారణంగా అందరూ వాడేందుకు వీలుగా ఉన్నాయి. మనదైనందిన జీవితాల్లో ప్లాస్టిక్కులపై ఆధారపడని రోజంటూ ఉండదంటే అతిశయోక్తికాదు. ఎందుకంటే నిత్యావసర వస్తువులన్నిటినీ మోసుకొచ్చేవి ప్లాస్టిక్ సంచులే. ఉదయం లేవగానే అందుకొనే పాలప్యాకెట్ మొదలు కూరగాయలు, చేపలు, చికెన్, మటన్లు, పళ్లు, పూలు, స్వీట్లు, మందులు, మంచినీళ్లు, బిర్యానీభోజనాల ఒకటేమిటి అన్నిటినీ చేతికందించేవి ప్లాస్టిక్ ప్యాకెట్లే. ఇక పివిసి(పాలివిన్లీ క్లోరైడ్) వచ్చాక కుర్చీలు బల్లలే కాకుండా ఇంటి కిటికీలు గుమ్మాలు తలుపులూ ద్వారబంధాలు కూడా ప్లాస్టిక్ మయమైపోయాయి. ఈ ప్లాస్టిక్, పాలిఎథిలిన్, పివిసి, నైలాన్ వంటి విస్తృతశ్రేణి సేంద్రీయ పాలిమర్లతో తయారు చేసిన కృత్రిమ పదార్థం. ప్లాస్టిక్ ఉత్పత్తి భారీ ముడి చమురు (క్రూడాయిల్)ను తేలికపాటి 'భిన్నాలు'గా చేయడం ద్వారా లేదా హైడ్రోకార్బన్ చైన్ల మిశ్రమాలతో తయారు చేయబడుతుంది. ప్లాస్టిక్ ఉత్పత్తికి వినియోగపడే ముడిసరుకు ముఖ్యంగా బొగ్గు, సహజవాయువు, సెల్యులోజ్ ముడి చమురు.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి లెక్కల ప్రకారం మనదేశంలో 2017-18లో 20 శాతం ప్లాస్టిక్ వినియోగం పెరుగుతుందని, అదే విధంగా సాలీనా 178 లక్షల టన్నుల వినియోగం జరుగుతుందని అంచనా. దరిమిలా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి. వినియోగం పెరిగేకొద్దీ వ్యర్థాల పరిమాణం కూడా పెరుగుతున్న ఉంది. చివికి జీర్ణంకాని ఈ వ్యర్థాలే అసలు సమస్య. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి 500సంవత్సరాల వరకు పడుతుందని నిపుణులు తెలియచేస్తున్నారు. అంటే ఇవి బ్యాక్టీరియా నశింపచేయలేని నాన్ బయో డిగ్రేడబుల్ వ్యర్థాలు. ఈ వ్యర్థాల యాజమాన్యం నిర్వహణ చాలా సంక్లిష్టంగా మారింది. ప్రమాదకరమైన కలుషిత వాయువుల్ని వ్యాపింప చేస్తాయి కాబట్టి కాల్చి బూడిద చేయడం కూడా సరైన పద్ధతి కాదు. ప్లాస్టిక్ వస్తువులు మానవాళికెంత సహకరిస్తున్నాయో, ప్లాస్టిక్ వ్యర్థాలు అంతకంటే ఎక్కువ హాని కలిగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణానికి పశుపక్ష్యాదులకి సర్వమానవాళికీ మాత్రమేకాక చివరకు సముద్రజీవరాశుల మనుగడకు కూడా పెనుసవాలుగా మారింది ప్లాస్టిక్ వ్యర్థాల కాలుష్యం. ప్లాస్టిక్ వ్యర్థాలు మానవాళితోసహా అనేక జీవరాశుల మనుగడకి పర్యావరణానికి ఏవిధంగా హానిచేస్తున్నాయో ఒకసారి పరిశీలిద్దాం. ప్లాస్టిక్ ఉత్పత్తి సమయంలో రసాయనికపదార్థాల వాడకం వలన, ప్లాస్టిక్స్ హాని కలిగించేవిగా ఉంటాయి. ఇది క్యాన్సర్ నిరోధక లేదా వ్యాధి నిరోధక శక్తిని నాశనం చేస్తుంది. ముందుగా మనచుట్టూ చూసుకున్నట్లయితే వాడిపారేసిన ప్లాస్టిక్ బ్యాగులు పాలప్యాకెట్లు వగైరాలు డ్రైనేజీల్లోకి చేరి మురుగునీరు పారకుండా నిలవ ఉండేటట్లు చేస్తున్నాయి. ఆ కారణంగా దోమలు వృద్ధిచెంది పలు అనారోగ్యాలకు ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతున్నాయి. మురుగునీరు నేలలోకి ఇంకిపోయి బోరునీటిని భూగర్భజలాలను కలుషితం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సేకరించిన పంపునీటి నమూనాలలో 83 శాతం ప్లాస్టిక్ కాలుష్యాలను కలిగి ఉన్నట్లు 2017 అధ్యయనంలో తేలింది.

ఒక్క అమెరికాలోనే పంపునీరు 94 శాతం కలుషితమయ్యాయని ఆ తరువాత స్థానంలో లెబనాన్ ఇండి యాలున్నాయని సర్వేలు తెలియచేస్తున్నాయి. అంతేకాకుండా వర్షపు నీటి పారుదలను అడ్డగించి వరదలకు కారణమవడం మనం చూస్తూనే ఉన్నాం. ముంబై, చెన్నై వరదలే దీనికి తార్కాణం. ఈ కార ణంగానే మహానగరాలు స్తంభించిపోవడం మనందరికీ తెలిసిందే. మిగిలిపోయిన ఆహార పదార్థాలను చెత్తను సహజంగా మనం ప్లాస్టిక్ బ్యాగుల్లో వేసి బయట చెత్తకుండీలలో పడవేయడం పరిపాటి. ఆ ఆహారాన్ని తినే జంతువులు ఆహారంతోపాటు ప్లాస్టిక్‌నుకూడా మింగేస్తాయి. ఆప్లాస్టిక్ వాటి కడుపులోచేరి కంతులుగా మారిపోయి జీర్ణాశయాన్ని పాడుచేసి విషవాయువులను వెదజల్లడంవలన ఆ జంతువుల నుండి మనుషులు తీసుకునే పాలు మాంసం లాంటి ఆహార పదార్థాలు కూడా విషతుల్యమవుతున్నాయి. మైక్రో వ్యర్థాలుగా మారి న ప్లాస్టిక్‌లు అవి విడుదలు చేసే విషవాయువులు మొక్కలు చెట్ల పైన కూడా తమ ప్రభావాన్ని చూపిస్తూనే ఉన్నాయి. ఎండకు వాన కు, ఇతర పర్యావరణ పరిస్థితుల కారణంగా, ప్లాస్టిక్ బిస్ ఫినాల్ ఏ (బిపిఎ) వంటి విషరసాయనాలు విడుదల చేస్తాయి. బిపిఎ వంటి రసాయనాల వలన సంతానోత్పత్తి, పునరుత్పత్తి, లైంగిక పరిపక్వత దెబ్బతింటుందని శాస్త్రవేత్తల పరిశోధనల ద్వారా తెలియవస్తుంది.

ఇక సముద్ర జలాలు సముద్రంలో జీవించే ప్రాణికోటి విషయానికొస్తే ప్లాస్టిక్ ప్రతికూల ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. సముద్రాలపైన తీరాలలోనూ దొరికే ఘనవ్యర్థాలలో 90 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలే ఉంటున్నాయి. రమారమి రెండు లక్షల డెబ్బైవేల టన్నుల బరువు గల ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రజలాలు కలిగి ఉన్నాయని డాక్టర్ మార్కు ఎర్కిసన్ తెలియచేశారు. దీర్ఘకాలంగా నీటిలో మునిగి ఉన్న కారణంగా ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు విషవాయువులు వెదజల్లి సముద్ర జీవరాశులకు ప్రాణహాని కలిగిస్తున్నాయి. 2050 సంవత్సరం వచ్చే సరికి సముద్రంలో చేపలకన్నా ప్లాస్టిక్ వ్యర్థాల బరువే ఎక్కువగా ఉంటుందని అంచనా. ఇన్ని రకాలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు భూసారాన్ని పర్యావరణ సమతుల్యాన్ని కలుషితం చేస్తున్నాయి. కాబట్టి ప్లాస్టిక్ వ్యర్థాల కాలుష్యాన్ని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

మరీ ముఖ్యంగా ప్లాస్టిక్ సంచులు సీసాలు ఈ కాలుష్యానికి ఎక్కువ కారణమవుతున్నాయి. ఎందుకంటే రీసైక్లింగ్‌కి పనికిరాని తక్కువ మైక్రానుల ప్లాస్టిక్ వాడకం ఒకటైతే, రీసైక్లింగ్ జరిగేది కూడా చాలా తక్కువ కావడం మరోకారణం. ఈ కాలుష్య నివారణకు ఐదుమార్గాలను అనుసరించాలి. ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, ప్లాస్టిక్ రీసైకిలింగ్ చేయడం. ప్లాస్టిక్ రీసైకిలింగ్ కూడా ఆరోగ్యానికి హానికరమే. మూడవది తిరిగి ఉపయోగించడం అంటే ప్లాస్టిక్ వస్తువులు యూస్ అండ్‌త్రో కాకుండా ఎప్పటికి ఉపయోగించే సంచులను ఇతరవాటిని వాడటం, పునరుద్ధరణ చేయడం, పూర్తిగా తిరస్కరించడం ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించవచ్చు.

కోత నివారణకు శాశ్వత చర్యలు

ఈ ఏడాది 18 కోట్లతో ఇసుక తరలింపు

విశాఖ పోర్టుట్రస్ట్ చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు

ఉత్తరాంధ్ర ప్రతినిధి, ప్రభాతవార్త: విశాఖ తీరాన్ని సముద్రకోత నుంచి రక్షించేందుకు శాశ్వత ప్రాతిపదికన చర్యలను చేపడతామని విశాఖ పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. నెదర్లాండ్‌కు చెందిన డెల్టారెస్ సంస్థ సముద్ర కోతపై సమగ్ర అధ్యాయనాన్ని నిర్వహిస్తోందని ఈ నివేదిక అందిన వెంటనే శాశ్వత ప్రాతిపదికన కోత నివారణా చర్యలను అమలు చేస్తామని కృష్ణబాబు తెలిపారు. ప్రస్తుత తాత్కాలిక ప్రాతిపదికన కోత నివారణా చర్యలను అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. శుక్రవారం సముద్ర కోత నుంచి తీరాన్ని రక్షించడానికి డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమలుచేస్తున్న పనులను కృష్ణబాబు పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన డీసీఐ బీచ్ నరిష్‌మెంట్ పేరిట కోత నివారణా చర్యలను ప్రారంభించిందని వచ్చేనెల వరకూ ఈ పని సాగుతుందని ఆయన వివరించారు. ఔటర్ హార్బర్ సమీపంలో ఏర్పాటు చేసిన సాండ్‌ట్రాప్ నుంచి 3లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను బీచ్‌రోడ్డులో ఉన్న కురుసుర సబ్‌మెరైన్ వద్దకు తరలించడానికి ఈ కార్యక్రమాన్ని 18 కోట్ల రూపాయలు ఖర్చుతో అమలు చేస్తున్నామన్నారు. గత ఏడాది 13 కోట్ల రూపాయలతో ఇదే నివారణ చర్యలను చేపట్టి దాదాపు 1.51 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తీరానికి తరలించామన్నారు. తీర రక్షణ ప్రాధాన్యతను గుర్తించి ఈ ఏడాది మరింత ఎక్కువ పరిమాణంలో ఇసుకను తీరానికి తరలించాలని నిర్ణయించామన్నారు. తాత్కాలిక చర్యల వల్ల ఆశించిన ఫలితాలు వస్తున్నాయని శాశ్వత చర్యలు అమలు జరిగితే విశాఖ తీరం సముద్రకోతకు గురికాదని ఆయన వివరించారు. తుఫానులు, వాయుగుండాలు వచ్చే కాలానికి ముందుగానే తీరానికి ఇసుకను తరలించడం ద్వారా కోతను నివారించవచ్చని డెల్టారస్ సంస్థ సూచించిందన్నారు. కోతనుంచి తీరాన్ని రక్షించడానికి గోడలు కట్టడం లేదా సముద్ర గర్భాన పైపు లైన్లను వేయాలన్న ప్రతిపాదన కూడా వచ్చిందని అయితే విశాఖ సముద్ర పరిస్థితిని అధ్యయనం చేసిన డెల్టారస్ ఈ ప్రతిపాదనలను అంగీకరించలేదని కృష్ణబాబు వివరించారు. సముద్ర కదలికలను కృత్రిమ కట్టడాల ద్వారా అదుపు చేస్తే మరిన్ని సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించిందని ఆయన చెప్పారు. వీటన్నింటిని పరిశీలించిన మీదట ప్రస్తుతానికి తాత్కాలిక పద్ధతుల ద్వారా కోత నివారణా చర్యల ద్వారా కోతను నివారించాలని నిర్ణయించామన్నారు. విశాఖ పోర్టుకు దేశంలో మొదటి స్థానం...వ్యాపార లావాదేవీలు, వ్యాపార సంస్థలతో సత్‌సంబంధాలు కలిగి ఉన్న రేవుల్లో విశాఖ పోర్టు ట్రస్టు దేశంలో మూడవ స్థానం



విశాఖ తీరానికి తరలిస్తున్న ఇసుక

సంపాదించిందని కృష్ణబాబు తెలిపారు. కేంద్ర వాణిజ్యశాఖ నిర్వహించిన అధ్యాయనంలో విశాఖ పోర్టుట్రస్టు దేశంలో 3 అగ్రగామి పోర్టుల్లో ఒకటిగా నిలిచిందని ఆయన వివరించారు. ఎన్నార్, జెఎన్‌పిటి, విశాఖ దేశంలో మొదటి మూడు స్థానాలు కైవసం చేసుకున్నాయన్నారు. పోర్టుతో లావాదేవీలు నిర్వహిస్తున్న స్టీవడోర్లు, ఏజెంట్లు, ఇతర సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న పోర్టుకు ఈ గుర్తింపు లభించిందన్నారు.

రాష్ట్రంలోని నాయకులు కేంద్రంపై అబద్ధపు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జీవిఎల్ నరసింహారావు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ఏపిలోని పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై అబద్ధాల ప్రచారం చేస్తూ..ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి జీవిఎల్ నరసింహారావు ఆరోపించారు. ఆంధ్రాలోని రాజకీయ పార్టీల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వ సహాయానికి సంబంధించి సినీహీరో, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ కమిటీపై తమకు నమ్మకం లేదని ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన తేల్చిచెప్పారు. అబద్ధాల ప్రచారం చేయొద్దని వేడుకుంటున్నానని నరసింహారావు కోరారు. ప్రత్యేక హోదాను రాజకీయ అస్త్రంగా వాడుకునేందుకు చూస్తున్నారని విమర్శించారు. హోదాకు సమానంగా ప్రత్యేక ప్యాకేజీ ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు పలు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ప్రత్యేక హోదా అంటే ఇదేమీ సంజీవిని కాదంటూ..ప్రజలను మభ్య పెట్టడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజలను అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లాలి కానీ రెచ్చగొట్టడం సరికాదన్నారు. బిజెపి నిజాలు చెప్పడం మొదలు పెడితే..అధికార పక్షానికి ఇబ్బందులు తప్పవని నరసింహారావు హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి కానీ బురద జల్లడం, తిట్టుకోవడం సరికాదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటంతో తాము హుందాగా వ్యవహరిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏపి గొంతు కోసిందన్నారు. గతంలో టిడిపి, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఏపి, తెలంగాణలకు ఎందుకు పెట్టుబడులు సమానంగా తీసుకురాలేదని ప్రశ్నించారు. అప్పుడే ఈ రెండు పార్టీలు ఏపి ప్రజల సొమ్మును హైదరాబాద్‌లోనే కాకుండా అన్ని ప్రాంతాలకు విస్తరించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఏపి ప్రజలకు రెండు పార్టీలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వాద, ప్రతివాదనలతో ఏపి ప్రజలకు మేలు జరగదని నరసింహారావు వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో సూక్ష్మబిందుసేద్యం పెంచేందుకు కృషి

రాష్ట్ర సూక్ష్మబిందుసేద్య పథకం ప్రాజెక్ట్ డైరక్టర్ సూర్యప్రకాష్

నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: రాష్ట్రంలో సూక్ష్మబిందు సేద్యం పెంచేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, బిందుసేద్య పథకం ప్రాజెక్ట్ డైరక్టర్ సూర్య ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం నెల్లూరుకు వచ్చిన అయన కలెక్టరేట్‌లోని గోల్డెన్‌జూబ్లీహాల్‌లో సూక్ష , బిందు సేద్యంపై అనుబంధశాఖల అధికారులు, అయా పధకాలకు పైపులు, స్పింకర్లు పంపిణీ చేసే ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సూక్ష మ్రబిందు సేద్యం వల్ల తక్కువ నీటితో ఎక్కువపంటలు పండే పరిస్థితి వుందని పేర్కొన్న సూర్యప్రకాష్ ప్రభుత్వం కూడా సూక్ష మ్రబిందు సేద్యాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. కరువు జిల్లాలయిన అనంతపురం, కడప రైతులు కూడా సూక్ష్మబిందు సేద్యాల ద్వారా అరటిసాగుచేస్తూ తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల రైతులకన్నా ఎక్కువ దిగుబడులు సాధిస్తున్నారన్నారు. సూక్ష్మ , బిందుసేద్యాన్ని ప్రోత్సహించాలని సూచించిన అయన అడిగిన రైతులందరికీ అయా పరికరాలు త్వరితగతిన అందజేయాలన్నారు. కాగా రాష్ట్రంలో బిందు, సూక్ష్మసేద్యంలో నెల్లూరుజిల్లా వెనుకబడివుందని, ఈ ప్రక్రియలో రాష్ట్రంలోని 13 జిల్లాలలో నెల్లూరుజిల్లా 12వ స్థానంలో వుందన్నారు. 2017-18 అర్థిక సంవత్సరంలో నెల్లూరుజిల్లాలో పదివేల హెక్టార్లలో సూక్ష్మ, బిందు సేద్యం అమలుచేయాల్సివుండగా ఇప్పటివరకు యాభైశాతం కూడా పూర్తికాలేదన్నారు. జిల్లాలో 9305 మంది రైతులు 12,440 హెక్టార్ల భూములలో సూక్ష్మ, బిందుసేద్యాలకై రిజిస్టర్ చేసుకున్నారని పేర్కొన్న అయన భూములున్నప్పుడు, అసక్తి గల రైతులున్నప్పుడు సూక్ష్మ, బిందు సేద్యం ఎందుకు అమలుచేయడం లేదన్నారు. పదిన్నర నెలల్లో యాభైశాతం కూడా పూర్తిచేయనప్పుడు వున్న ఒకటిన్నర నెలల్లో మిగిలిన లక్ష్యాలను ఎలా పూర్తిచేస్తారని అయన ప్రశ్నించారు. సంబందితశాఖామంత్రి సొంత జిల్లాలో పరిస్థితి ఇలా వుండడం దారుణమని పేర్కొన్న అయన వ్యవసాయశాఖ కమీషనర్ కూడా నెల్లూరుజిల్లాపై అసంతృప్తిగా వున్నారన్నారు. ఈ సందర్భంగా అయన సూక్ష్మబిందు సేద్యం పరికరాలు అందజేసే ఏజెన్సీల ప్రతినిధులను కంపెనీలవారీగా ఇచ్చిన లక్ష్యాలు, సాధించిన లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన లక్ష్యాలు పూర్తిచేయాలని లేకపోతే అ ఏజెన్సీలను బ్లాక్‌లిస్ట్‌లో పెడ్తామని సూర్యప్రకాష్ హెచ్చరించారు.



శుక్రవారం సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సూర్యప్రకాష్

సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రాధమికరంగ ఇన్‌చార్జ్, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానవనపంటలన్నీ సూక్ష మ్రబిందు సేద్యం ద్వారానే సాగయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈబిందుసూక్ష మ్రసేద్యానికి ప్రభుత్వం అధిక రాయితీలు ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్న అయన ఎస్‌సి, ఎస్‌టి రైతులు కేవలం 10 శాతం చెల్లిస్తే 90 శాతం సబ్సిడీతో బిందుసూక్ష్మ సేద్యం పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లా మైక్రో ఇరిగేషన్‌ప్రాజెక్ట్‌డైరక్టర్, తదితరులు పాల్గొన్నారు.

ఎపికి కేంద్రం చేసిన సాయాన్ని గుర్తించాలి

బిజె VRbంపి హరిబాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందని ఏపికి కేంద్రం చేసిన సాయాన్ని గుర్తించాలని, ఈ నాలుగేళ్ల కాలంలో ఏపి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి పనిచేయడం వల్లనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమైందని బిజెపి ఏపి రాష్ట్ర అధ్యక్షులు, విశాఖ ఎంపీ హరిబాబు పేర్కొన్నారు. ఏపికి కేంద్ర సాయంపై మరో 18 పేజీల నోట్ శుక్రవారం ఢిల్లీలోని బిజెపి కార్యాలయంలో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఏ కొత్త రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే అవకాశం లేదని, అందుకే ఏపికి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడం జరిగిందన్నారు.

ఏపి రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాదిలోనే దూరదర్శన్ కేంద్రం మంజూరు చేశామని, నాటి ప్రధాని హామీ మేరకే ప్రత్యే ఆర్థిక వెసులుబాటు కల్పిస్తామని, విభజన హామీ ప్రకారం చాలా హామీలు నెరవేర్చామ హరిబాబు వెల్లడించారు. పదేళ్లలో ఏర్పాటు చేయాల్సిన సంస్థలను నాలుగేళ్లలో ఏర్పాటు చేశామని చెప్పారు. ఈరోజున ఏపి ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు వెళ్లడానికి, వృద్ధి రేటు రెండంకెల స్థాయిని చేరుకోవడానికి కారణం కేంద్ర సహకారేనన్నారు. ఏపికి ఇంకా సాయం కావాలంటే కేంద్రాన్ని అడుగుదామని, మంచి ప్రాజెక్టులు ఏపికి వచ్చేందుకు కృషి చేద్దామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు సమన్వయంతో ముందుకు వెళితేనే ఏపి ప్రయోజనాలు పరిరక్షించపడతాయని హరిబాబు సూచించారు.

పవన్ కళ్యాణ్ చేసిన నిజ నిర్ధారణ కమిటీపై తమకు నమ్మకం లేదని హరిబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంస్థల ఏర్పాటుకు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా కేంద్రం వాటిని ఏర్పాటు చేస్తూ వస్తుందని ఆయన తెలిపారు సాధ్యం కాని వాటి విషయంలో ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు చెప్పారు.

రైల్వే జోన్‌పై త్వరలోనే ప్రకటన వెలువడుతుందన్న ఆయన..ఏపిలో టిడిపి-వైఎస్సార్సీ ఎంపీల రాజీనామా అంశాన్ని అధిష్టానమే చూసుకుంటుందని హరి బాబు వ్యాఖ్యానించారు.

సిఎంకాగానే రాళ్లపాడు సమస్యను పరిష్కరిస్తా: జగన్

కందుకూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:: రాళ్లపాడుసమస్యను తాను సిఎంకాగానే పరిష్కరిస్తానని వైయస్ జగన్ పేర్కొన్నారు. వైఎస్ జగన్ చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర శుక్రవారం ప్రకాశంజిల్లాలో ప్రవేశించింది. లింగసముద్రం మండలం కొత్తపేటనుంచి వలేటివారిపాలెం మండలం బంగారక్కపాలెంవరకు సుమారు 13.3 కిలోమీటర్లదూరం యాత్ర కొనసాగింది. నెల్లూరుజిల్లా సరిహద్దునుంచి ఉదయం 9గంటలప్రాంతంలో కొత్తపేట చేరుకోగానే వైసీపీనేతలు, కార్యకర్తలు జగన్‌కు ఘనస్వాగతం పలికారు. కందుకూరు నియోజకవర్గానికి వచ్చిన వైఎస్ జగన్, రైతులు, వృద్ధులు, మహిళలు, వికలాంగులతో ముచ్చటిస్తూ ముందుకుసాగారు. వారి సమస్యలు వింటూ, వివరాలు తెలుసుకుంటూ తనదైనశైలిలో ధైర్యంచెప్పారు. కొత్తపేటనుంచి పాదయాత్ర మొదలుకాగానే, రాళ్లపాడు రిజర్వాయరు సమస్యను నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ తూమాటిమాధవరావు జగన్‌దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఇబ్బందులను వివరించారు. దీంతో యాత్ర రిజర్వాయరువద్దకు చేరుకోగానే, కొద్దిసేపు ఆగిన జగన్, అందులోని నీటిమట్టాన్ని పరిశీలించారు. ఆయకట్టురైతులసంఘం మాజీఅధ్యక్షుడు గనిపినేని నరశింహారావును దగ్గరకు పిలిపించుకుని మాట్లాడారు. రిజర్వాయరు పరిస్థితి, నీటిమట్టం, ఆయకట్టు, సాగునీటిసమస్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

చెన్నంపల్లి కోటలో అపారమైన నిధి..?

చెన్నంపల్లికోట(తుగ్గలి), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా తుగ్గలి మండలం చెన్నంపల్లి కోటలో అపారమైన నిధి ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికై కోట్ల విలువైన అత్యంత పంచలోహాల విగ్రహాలు,పూజా సామాగ్రి బయటపడింది.వాటన్నిటిని జిల్లా కేంద్రమైన కర్నూలు ట్రెజరికి తరలించారు.13,14వ శతాబ్దంలో శ్రీకృష్ణ దేవరాయులు పరిపాలిస్తున్న సమయంలో అప్పటి రాజులు యుద్ధ కాలంలో నిదిని ప్రత్యర్థులు తరలించకుండ ఉండేందుకు గుత్తి ప్రధాన కోట నుండి 13 కిలోమీటర్ల దూరంలోని చెన్నంపల్లి కోటలో అక్కడ ధనాగారమంత,విలువైన సంపద అంతయు చెన్నపంల్లి కోటలోనే నిలువ ఉంటుందని చరిత్ర చెబుతోంది.అప్పటి రాజులు వజ్రాలు,వైడ్యూర్యాలు ఎనుగులు,ఒంటెలు,గుర్రాలు ద్వారా గుత్తి కోట నుండి చెన్నపల్లి కోటకు తరలించే సమయంలోనే వజ్రాలు జారి పోయాయని అందుకే వర్షాకాలం తేలి వజ్రాలు తెలడం వల్లె చాలా మందికి ఇప్పుడు వజ్రాలు దొరుకుతున్నాయని ఇక్కడ పెద్దలుంటున్నారు.గత కొన్నెల్ల నుండి గుత్తి యర్రగుడి,ఉప్పర్లపల్లి, జొన్నగిరి,చెన్నంపల్లి,పగిడిరాయి,తధితర గ్రామాలలో అత్యంత విలువైన వజ్రాలు ఇప్పటికి దొరుకుతన్నాయి. అందుకోసం గతంలో అనంతపురం జిల్లా పెనుగొండకు చెందిన కాళేశ్వర స్వామి చెన్నంపల్లి గ్రామానికి వచ్చి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు.

గ్రామాభివృద్ధికి ప్రధాన అస్త్రం ఉపాధి హామీ

మంత్రి నారా లోకేష్



శుక్రవారం వీడియో కాన్ఫరెన్సులో సమీక్ష చేస్తున్న మంత్రి నారా లోకేష్

అమరావతి (విజయవాడ సిటీ), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఉపాధి హామీ ప్రధాన అస్త్రమని ఏపి రాష్ట్ర ఐటి పంచాయితీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం మంత్రి సచివాలయంలో ఉపాధిహామీ పథకం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, ఎల్‌ఇడి లైట్లు, గ్రామీణ నీటి సరఫరాపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత లోటు బడ్జెట్‌తో సహా అనేక సమస్యలు ఎదుర్కొన్నామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ సంవత్సరం 24కోట్ల పనిదినాలు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఇప్పటివరకు 18కోట్ల 40లక్షల పనిదినాలు పూర్తిచేశామని, ఇంకా 5కోట్ల 60లక్షల పనిదినాల ఉపాధి కల్పించాలని తెలిపారు. గత రెండు నెలలుగా కొన్ని జిల్లాల్లో పెర్ఫార్మెన్స్ తగ్గింది. ఈ సంవత్సరంలో 45 రోజుల పనిదినాలు మాత్రమే మిగిలాయి, ఈ 45 రోజుల్లో ప్రతి రోజూ 13 లక్షల పనిదినాలు టార్గెట్‌గా పెట్టుకుని పనిచేయాలన్నారు. వేతన దారుల సగటు వేతనం పెరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతపురం, కడప, కర్నూలు, నెల్లూరు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పనితీరు మెరుగుపర్చుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో వున్న వెయ్యికిపైగా ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుల నియామకాలు వారంరోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. కేంద్రం నుండి రావాల్సిన వేతన బకాయిలపై కేంద్రమంత్రి తోమర్ తో మాట్లాడామని, వారం రోజల్లో ఇస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. మెటీరియల్ బకాయిలు కూడా మరో నాలుగు రోజుల్లో వస్తాయన్నారు. అధికారులు ఈ 45 రోజులు ఫీల్డ్‌లోనే వుండి పనుల వేగాన్ని పెంచాలన్నారు. తద్వారా తాగునీటి సరఫరా, ట్యాంకర్ల పర్యవేక్షణను ఆధునిక సాంకేతికతతో కూడిన ఈ యాప్‌తో పర్యవేక్షిస్తామన్నారు. గ్రామీణ గృహ నిర్మాణ పథకానికి ఉపాధి హామీ పథకం ద్వారా ఇవ్వాల్సిన రు.61కోట్ల బకాయిలను తక్షణం విడుదల చేస్తామన్నారు.



శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూన్న మంత్రి గంటా శ్రీనివాసరావు తదితురులు

కేంద్రం ఇచ్చిన నిధులపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం

మంత్రి గంటా శ్రీనివాసరావు

అమరావతి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త: బీజేపీ నేత హరిబాబు చెప్పిందే మళ్లీ చెప్పారని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. తిరుపతిలో వెంకన్న పాదాల సాక్షిగా ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారని ఈ సందర్భంగా మంత్రి గంటా గుర్తు చేశారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన నిధులపై బీజేపీ నేతలతో ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హరిబాబు చెప్పిన ఐదు జాతీయ సంస్థలకు సంబంధించిన క్లాసులు, వివిధ యూనివర్శిటీలు, కాలేజీల్లో నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు ట్రిపుల్ ఐటీ క్లాసులు కాంచీపురలో నిర్వహిస్తున్నామని, ఏడు జాతీయ విద్యా సంస్థలకు రూ.9,700కోట్ల డిపీఆర్ ఇచ్చామని తెలిపారు. జాతీయ సంస్థల మౌలిక వసతులకు రూ.607కోట్లు ఖర్చు చేశామని, కేంద్రం ఇచ్చిన నిధులు, వ్యయంపై శ్వేతపత్రాలు విడుదల చేస్తామని ఆయన చెప్పారు.

దశలవారీగా కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నాం.. మంత్రి కాలవ

కేంద్రంపై దశలవారీగా ఒత్తిడి పెంచుతున్నామని మంత్రి కాల్వ శ్రీనివాస్ చెప్పారు. బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయానికి నిరసనగా పోరాడుతున్నామని, ఏపీకి లబ్దిచేకురేలా ఎవరు పోరాడినా స్వాగతిస్తామన్నారు. ప్రత్యేకహోదా కోసం అందరూ కలిసిరావాలని ప్రతిపక్ష నేత జగన్ అంటున్నారని, ఆర్థిక నేరాల్లో ఉన్న జగన్‌తో టీడీపీ కలిసి పనిచేయాలా? అని మంత్రి ప్రశ్నించారు. ప్రత్యేకహోదా కోసం అసెంబ్లీలో తీర్మానాలు చేసి పంపామని, 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల నేపథ్యంలో ప్రత్యేక హోదా సాధ్యం కాదని కేంద్రం తేల్చిచెప్పిందని ఆయన తెలిపారు.

రూ.1600 కోట్లతో ఇంటింటికీ మంచినీటి కుళాయి పథకం



వీడియో కాన్ఫరెన్స్‌లో ఏలూరు నుంచి పాల్గొని మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్

ఏలూరు-ప్రభాతవార్త

పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో ఇంటింటా మంచినీటి కుళాయి పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి అమలు చేయడానికి 1600 కోట్ల రూపాయలు నిధులు కేటాయించామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ చెప్పారు. అమరావతి నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులతో మంత్రి లోకేష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలలోని ప్రతీ గ్రామంలో మహిళలు వీధి కుళాయిలు వద్ద నీళ్లు పట్టుకోవాల్సిన అవసరం లేదని ప్రతీ ఇంటికీ నేరుగా మంచినీటి కుళాయి కనెక్షన్ అందించాలని నిర్ణయించామని ఈ మేరకు రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహిస్తే ఈ కార్యక్రమానికి మంచి పేరు వస్తుందని రాష్ట్ర చరిత్రలో ఒక గొప్ప చరిత్రను సృష్టించవచ్చునని లోకేష్ చెప్పారు. ప్రతీ ఏటా త్రాగునీటి కోసం మహిళలు వీధి కుళాయిలు వద్ద సమయాన్ని వృధా చేసుకోవాల్సిన అవసరం లేకుండా భవిష్యత్తులో అన్ని జిల్లాలలో ఇంటింటా కుళాయి విధానాన్ని అమలుచేసి తీరుతామని చెప్పారు. మహిళల కోసం ఎన్ని కోట్ల రూపాయల నిధులు కావాలన్నా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యంగా పల్లె ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తేనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందని మంత్రి లోకేష్ చెప్పారు.

రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం మరింత పటిష్టవంతంగా నిర్వహించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వెయ్యికి పైగా ఫీల్డు అసిస్టెంట్ ఉద్యోగాలను వారం రోజుల్లోగా భర్తీ చేసుకోవడానికి కలెక్టర్లకు అధికారాలు ఇస్తున్నామని రాబోయే 45 రోజుల్లో ఉపాధి హామీ పథకం క్రింద ప్రతీ రోజూ 13 లక్షల పనిదినాలను కల్పించేందుకు కలెక్టర్లు బాధ్యత వహించాలని మంత్రి లోకేష్ కోరారు. ప్రస్తుతం రోజుకు 5.85 లక్షల పనిదినాలు మాత్రమే కల్పిస్తున్నారని ఇలా అయితే లక్ష్యాన్ని చేరుకోలేమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 24 కోట్ల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకూ 18.45 కోట్ల పనిదినాలు కల్పించామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత 16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఉపాధి హామీ పథకం ఒక ఆయుధంగా మారిందని ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 50 కోట్ల పనిదినాలు కల్పించాలని ఒక ప్రణాళికను ఇప్పటినుండే సిద్ధం చేస్తున్నామని ముందుచూపుతో వ్యవహరిస్తే లక్ష్యాలను చేరుకోవడం కష్టం కాదని తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టి పది నెలలు అయ్యిందని 8 నెలల వరకూ అన్ని జిల్లాల్లో స్పీడుగా జరిగిన పనులు గత రెండు నెలల నుండి ఎందుకు నత్తనడకన సాగుతున్నాయని ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో యుద్ధప్రాతిపదికపై పనులు చేపట్టాలని కలెక్టర్లను కోరారు.

ఉపాధి హామీ పథకం పనుల్లో పశ్చిమగోదావరి జిల్లా ముందున్నదని మంత్రి లోకేష్ చెప్పారు. . జిల్లాలోని 909 గ్రామ పంచాయతీలలో 904 పంచాయతీలలో డంపింగ్ యార్డు షెడ్డులు పనులు చేపట్టామని, ఆరు లక్షల ఇళ్లకు ఆర్‌యఫ్ఐడి స్టిక్కర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటింటా చెత్త సేకరణకు 1600 ఎలక్ట్రానిక్ చెత్త సేకరణ వాహనాలు మార్చి నాటికల్లా సిద్ధం చేస్తామని కలెక్టర్ భాస్కర్ చెప్పారు.

విభజనహామీలను అమలుచేయండి

తిరుపతిలో చిత్తూరు ఎంపి శివప్రసాద్ వినూత్ననిరసన

తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర విభనసమయంలో కేంద్రం ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని, తిరుపతిలో శ్రీవారి పాదాలచెంత ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని చిత్తూరు ఎంపి డాక్టర్ ఎన్.శివప్రసాద్ డిమాండ్ చేశారు.విభజన హామీల అమలులో కేంద్రం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శుక్రవారం తిరుపతిలోని ఎస్వీయూనివర్సిటీలో చిత్తూరు ఎంపి డాక్టర్ ఎన్.శివప్రసాద్ చెవిలో తామరపూలను పెట్టుకుని వినూత్నంగా ఆందోళన చేపట్టారు. టిఎన్ఎస్ఎఫ్ జాతీయనేత ఎ.రవినాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ వినూత్న నిరసనలో ఎంపి శివప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రానికి జరిగిన అన్యాయం,ద్రోహం గురించి టిడిపి ఎంపిలు పార్లమెంట్‌లోపల, వెలుపల పలురకాలుగా నిరసనలు,ఆందోళనలు చేపట్టామన్నారు. అయితే



శుక్రవారం తిరుమలలో చెవిలో పూలు పెట్టుకోని నిరన తెలుపుతున్న ఎంపి శిప్రసాద్

ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడంలేదని అన్నారు. తిరుపతిలో బహిరంగసభలో దేవదేవుని పాదాలచెంత ఇచ్చిన హామీలను ప్రధాని మోడీ వెంటనే అమలుచేయాలన్నారు.

సెల్‌ఫోన్ వెలుగులో శస్త్రచికిత్స ఘటనపై దర్యాప్తు

మంత్రి కామినేని

గుంటూరు మెడికల్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో సెల్‌ఫోన్ వెలుతురులో శస్త్ర చికిత్స చేసిన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శుక్రవారం స్వయంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలను సందర్శించి విచారణచేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రి డాక్టర్స్ సెల్‌ఫోన్ ఘటనపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ అందిన వెంటనేవిచారణకు డి.యం.ఈను ఆదేశించడం జరిగిందన్నారు.నేరుగా వచ్చి పరిశీలిస్తేనే పూర్తి వివరాలు తెలుస్తాయని తాను రావడం జరిగిందన్నారు.కుక్క దాడిచేయగా గాయపడిన మహిళకు జిజిహెచ్‌లో శస్త్ర చికిత్స చేస్తున్న సందర్భంలో కరెంట్ కట్ అవ్వడం జరిగిందని ఆ రోజు రెండవ శనివారం అయినందున కరెంట్ సప్లయి నాలుగుసార్తు ఆగినట్లు ఆయన చెప్పారు.కరెంట్ కట్ అయిన సమయంలో జనరేటర్ ఉన్నప్పటికి ఆపరేషన్ థియేటర్‌లో ట్రిప్ అయ్యి కరెంట్ పోగా ఐదు నిమిషముల వ్యవధిలో లోపంను సరిచేయడం జరిగిందని మంత్రి వివరించారు.ఈ ఘటనై డిఎమ్ఈ ప్రాథమికంగా దర్యాప్తు చేయడం జరిగిందని,పూర్తి నివేదిక అందిన తరువాత బాధితులపై చర్యలు తీసుకుంటామని,ఆసుపత్రిలో విచారణకు ఆదేశించామని మంత్రి వెల్లడించారు.



శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కామినేని

ఏడాదిలో 55,400 మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించాం

హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఎల్‌విఎస్‌ఆర్కే ప్రసాద్

విజయవాడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ఏపి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఈ ఏడాది కాలంలో 55, 400 మెట్రిక్ టన్నుల గోదాములను పూర్తి చేసినట్లు ఛైర్మన్ ఎల్‌విఎస్‌ఆర్కే ప్రసాద్ ప్రకటించారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన 193వ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం విజయవాడలో జరిగింది. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పొందూరులో 10 వేల మెట్రిక్‌టన్నులు, భామినిలో 10 వేల మెట్రిక్‌టన్నులు, నెల్లూరు జిల్లాలోని చంద్రశేఖరపురంలో 14 వేల మెట్రిక్ టన్నులు, కావలిలో 3,400, బోగోలులో 3 వేలు, ప్రకాశం జిల్లా పర్చూర్‌లో 5 వేలు, విశాఖపట్నం జిల్లాలోని పియన్ బోనంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాములు మొత్తంగా 55, 400 మెట్రిక్ టన్నుల గోదాములను పూర్తి చేశామన్నారు. ఇంకా 3.5 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను కట్టడానికి చర్యలు తీసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో 4.75% వడ్డీకి నాబార్డు నుండి రుణం తీసుకొని మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మించడం జరుగుతుందని, దీంతో ఏపి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ స్టోరేజ్ సామర్థ్యం 10 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంటుందని ఛైర్మన్ ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పట్టిసీమ నుంచి కృష్ణాడెల్టాకు నీరు రావడం వల్ల ఇంకా అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కావస్తున్నా సందర్భంగా గోదాములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని ఛైర్మన్ ప్రసాద్ బోర్డుకు తెలిపారు.గుంటూరు జిల్లా ఎడ్లపాడులోని స్పైసెస్ పార్కులో బోర్డు నిర్ణయించిందని ప్రసాద్ తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా మార్చి 11న ఒకే రోజు పాస్ పుస్తకాల పంపిణీ

పాస్ పుస్తకాల పంపిణీలో ఎలాంటి పొరపాట్లు జరుగవద్దు

ప్రతి మండలానికి ప్రింటింగ్ మిషన్లు, ఆర్థిక శాఖ నుండి రూ.31కోట్ల నిధులు విడుదల

భూ శుద్ధీకరణ ప్రత్యేక కార్యదర్శి వాకాటి అరుణ

ప్రభాతవార్త ప్రతినిధి / పెద్దపల్లి

పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని భూ శుద్ధీకరణ ప్రత్యేక కార్యదర్శి వాకాటి అరుణ అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, తహసీల్దార్లు రిజిస్ట్రేషన్ భాధ్యతల నిర్వహణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 11న ఒకే రోజు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినందున, అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రతి మండలంలో పాస్‌పుస్తకాలను ప్రింట్ తీసుకొని వివరాలు చివరి సారి సరిచూసి ఆన్‌లైన్ ద్వారా తహసీల్దార్లు అమోదం తెలపాలని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, రైతు పేరు, అతని భూమి వివరాలు, పహాని వివరాలు, ఆధార్‌కార్డ్, సెల్ నంబరు జాగ్రత్తగా సరిచూడాలని, పాస్ పుస్తకాల ముద్రణలో ఎలాంటి పొరపాట్లు జరుగకూడదని తెలిపారు. మార్చి 11 అనంతరం రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్‌ల అధికారం మండల తహసీల్దార్‌లకు ఇవ్వడం జరుగుతుందని, ఈ విషయం పై తహసీల్దార్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండలానికి ప్రింటింగ్ మిషన్లు, అవసరమైన మౌళిక వసతులు సమకూరుస్తామని, కోర్ బ్యాంకింగ్ తరహాలో భూ రికార్డుల నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ రొరకు ఒక గది కేటాయించాలని రిజిస్ట్రేషన్‌కు అవసరమైన మౌళిక వసతులు అందజేస్తామని, ఆ వసతులులను ఉపయోగించుకునేలా కార్యాలయాల్లో అవసరమైన మరమ్మత్తులు చేసుకోవడానికి ఆర్థిక శాఖ నుండి 31కోట్ల నిధులు విడుదల చేశారని, వీటిని ఉపయోగించి కార్యాలయాలో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ దేవసేన, పెద్దపల్లి ఆర్డీవో అశోక్‌కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు,



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీ దేవసేన



శుక్రవారం హైదరాబాద్‌లో బహిరంగ సభలో మాట్లాడుతున్న చాడ వెంకట్ రెడ్డి

మోడి హయాంలోనే బ్యాంక్ స్కామ్‌లు

నల్లధనం వెలికితీతపేరుతో కార్పోరేట్ సంస్థలకు లబ్ధి చేస్తున్న కేంద్రం

రైతులకు కనీస మద్ధతు ధర ప్రకటించాలి, పొదుపు సంఘాల రుణాలను మాఫీ చేయాలి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: దేశంలో నల్లధనం వెలికితీస్తానని, ఛాయివాలా పేరుతో ప్రజలను మభ్యపెట్టి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడి నేడు కార్పొరేట్ సంస్థలకే మద్ధతు పలుకుతున్నాడని, పేదప్రజలు, రైతుల సమస్యలపై పట్టించుకోవడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరిలో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా 2వ మహాసభలను మల్కాజిగిరి గాంధీ పార్కులో నిర్వహించారు. బహిరంగ సమావేశానికంటే ముందు సఫిల్‌గూడ, ఆనంద్ బాగ్ నుండి మల్కాజిగిరి వరకు వందలాది మంది కార్యకర్తలతో మహిళల బతుకమ్మలతో, ఆటపాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ పార్కులో నిర్వహించిన బారీ బహిరంగ సభలో చాడ వెంకట్ రెడ్డి ప్రసంగించారు.

మల్కాజిగిరిలో ఘనంగా సిపిఐ 2వ మహాసభలు

బాలికల విద్యా శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో సమావేశమైన డిప్యూటీ సిఎం కడియం



శుక్రవారం న్యూఢిల్లీతో రాష్ట్రపతి కోవింద్‌ను కలిసుకున్న డిప్యూటీ సిఎం కడియం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: బాలికల విద్యా శాతాన్ని పెంచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు..తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం, విద్యాశాఖ మం త్రి కడియం శ్రీహరి వెల్లడించారు. శుక్రవారం కోవింద్‌తో న్యూఢిల్లీలో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈభేటీలో భాగంగా బాలికల విద్యాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని రా ష్ట్రపతి కోవింద్‌కు శ్రీహరి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు రాష్ట్ర వ్యాప్తంగా బాలికల డ్రాపవుట్లు అధికంగా ఉండేవని, కానీ రాష్ట్ర సిఎం కేసిఆర్ బాలికల డ్రాపవుట్లపై ప్రతే ్యక సర్వే నిర్వహించారని ఆయన రాష్ట్రపతికి తెలిపారు. ఈదిశలోనే ప్రాథమిక విద్యనభ్యసించే దిశలో బాలికల డ్రాపవుట్లు పెరుగుతున్నాయని గమనించినట్లు ఆయనకు కడియం తెలిపారు. అందుకోసమే రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 4700 గురుకుల పాఠశాలలను ప్రారంభించామని రాష్ట్రపతికి శ్రీహరి వివరించారు. దేశంలోనే తొలిసారిగా కేవలం ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం 53 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి బాలికల విద్యావ్యాప్తి కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఈసందర్భంగా రాష్ట్రపతి అడిగి తెలుసుకున్నారని డిప్యూటీ సిఎం తెలిపారు. దేశవ్యాప్తంగా అన్నిరా ష్ట్రాల్లో బాలిలక విద్యపై దృష్టి పెట్టాల్సి ఉందని ఆయన సూచించారు. పాఠశాలల్లో, కళాశాలల్లో బాలికల ఎన్‌రోల్‌మెంట్ పెంచాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఈసందర్భంగా రాష్ట్రపతి గుర్తు చేశారని కడియం పేర్కొన్నారు. రాష్ట్రపతి కోవింద్‌ను కలిసిన ప్రతినిధి బృందంలో డిప్యూటీ సిఎం కడియం శ్రీహరితోపాటు మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్‌లు ఉన్నారు.

తెలంగాణ ఎన్‌టిఎస్‌ఇ ఫలితాల్లో శ్రీచైతన్య ఆధిపత్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: 2017 సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎన్‌టిఎస్ఇ స్టేజ్-1 పరీక్షలో అని ్న కేటగిరీల్లో స్టేట్ ఫస్టు రా ్యంక్ నుండి 10వ ర్యాంక్ వరకు మొత్తం 20 ర్యాంకులను శ్రీచైతన్య విద్యార్థులు కైవసం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి 118 మంది విద్యార్థులు ఎంపికవ్వగా అత్యధికంగా 30 మంది (25.5%) విద్యార్థులు శ్రీచైతన్య నుండే ఎంపికై విజయపతాకం ఎగురువేశారని శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. గత ఏడేళ్లుగా శ్రీచైతన్య స్కూల్-టెక్నో కరిక్యులమ్ ఎన్‌టిఎస్‌ఇలో తమ ఆధిపత్యాన్ని ప్రదరి ్శస్తూ ఎన్‌టిఎస్ఇ నెం.1గా కొనసాగుతున్నదని సీమ కొనియాడారు. ఇంతటి అనితరసాధ్యమైన విజయానికి కారణమైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బి.యస్. రావు అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, టెక్నో, సి-బ్యాచ్, సి-ఐపియల్, మెడికాన్, యంపియల్ వంటి పటిష్టమైన అకడమిక్ ప్రో గ్రామ్స్ వలన మాత్రమే ఇలాంటి అద్బుత ఫలితాలు

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో దారుణం

విధుల్లో నిర్లక్ష్యం.. 1టౌన్ సిఐ గజ్జికృష్ణను వీఆర్‌కు అటాచ్

ఖనిలో పోలీసులు అవమానించారని మహిళ ఆత్మహత్య



విచారణ నిర్వహిస్తున్న ఎసిపి అపూర్వ రావు

ప్రభాతవార్త ప్రతినిధి / పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని బాపుజీనగర్‌కు చెందిన స్వాతి అనే మహిళ గురువారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. గత 2,3 నెలల క్రితం తన కుమార్తెను అదే కాలనీకు చెందిన ఒక వ్యక్తి అత్యాచార యత్నం చేశాడని 1టౌన్ పోలీస్‌స్టేషన్‌లో స్వాతి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుకు స్పందించకుండా 1టౌన్ సిఐగా విధుల్లో ఉన్న గజ్జి కృష్ణ తమ కేసును పట్టించుకోకపోవడమే కాకుండా తమను ఇష్టానుసారంగా దూషించాడాని స్వాతి కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీసుల కథనం ప్రకారం స్థానిక సీఎస్పీ కాలనీకు చెందిన తుడి స్వాతి, రాజు దంపతులకు చెందిన నాలుగేండ్ల పాపపై గత ఏడాది డిసెంబర్ నెలలో అదే కాలనీకు చెందిన అబ్బు అనే యువకుడు అత్యాచారానికి పాల్పడగా అతడిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు కాగా బెయిల్ పై వచ్చిన నింధితుడు అబ్బు అతని తండ్రి సమ్మయ్యలు కలిసి మృతురాలి కుటుంబం పై మళ్ళీ అదే తరహాలో దూషించడం మొదలుపెట్టారు. ఈవిషయమై బాధితులు మరోసారి స్థానిక 1టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు సైతం చేశారు. ఇది ఇలా ఉండగా శుక్రవారం రాత్రి 9.30గం॥లకు మృతురాలు స్వాతి పట్ల నింధితుడు అబ్బు అసభ్యకరంగా ప్రవర్తించడంతో మృతురాలు తీవ్ర మనస్థాపానికి గురై భర్తతో చెప్పి ఇంట్లోకి వెళ్ళి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు 1టౌన్ 2వ ఇన్స్‌పెక్టర్ ఏ.మహేందర్ తెలిపారు.

ఈ ఘటన పై మృతురాలి బంధువులు, దళిత సంఘాల ఆందోళన

స్వాతి మృతికి పోలీసుల నిర్లక్ష్యమేనంటూ మృతురాలి బంధువులు, దళిత సంఘాల నాయకులు రాసవెల్లి రవికుమార్, మంద రవికుమార్, రామలక్ష్మి, దశరథం, ఉప్పు మల్లేష్, పద్మ, బాపు, ఉప్పులేటి పార్వతి, దేవయ్యలు ఆందోళనకు దిగారు. అనంతరం వారు మాట్లాడుతూ సరైన సమయంలో పోలీసులు స్పందించి ఉంటే ఈ ఘటన జరిగేది కాదని దీనికి బాధ్యులైన వారిపై పోలీసు ఉన్నాతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిఐ గజ్జికృష్ణను వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు

మృతురాలి స్వాతి ఘటనపై స్పందించిన రామగుండం కమీషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ 1టౌన్ సిఐ గజ్జి కృష్ణను వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరిఖని ఏసీపీ అపూర్వ రావు విచారణ చేపట్టి ఇచ్చిన నివేధిక ఆధారంగా ఈ చర్యలకు ఉపక్రమించినట్లు సీపి తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు 1టౌన్ ఎస్‌హెచ్‌ఓగా సిఐ వాసుదేవరావు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.

డబుల్ బెడ్ ఇళ్లకు తక్కువ ధరకే స్టీలు

రూ.43,660కే మెట్రిక్ టన్ను ఉక్కు, అంగీకరించిన ఉక్కు కంపెనీలు

గృహ నిర్మాణ శాఖపై తగ్గిన రూ.264.60కోట్ల భారం

ఫలించిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, కెటిఆర్ ప్రయత్నాలు



శుక్రవారం మంత్రి కెటిఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి తక్కువ ధరకు ఉక్కును విక్రయించేలా మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, కె.తారకరామారావు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. టన్ను ఉక్కును రూ.43,660కే విక్రయించేందుకు స్టీలు కంపెనీల యజమానులు అంగీకరించారు. శుక్రవారం బేగంపేట క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి చిత్ర రామచంద్రన్ స్టీలు కంపెనీల యజమానులతో సమావేశం అయ్యారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్టీలును నిర్ధిష్టమైన ధరకు అందించాలని స్టీలు కంపెనీలను రాష్ట్ర మంత్రులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదలకు నాణ్యతతో విశాలమైన డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిస్తుందని, ఈ కార్యక్రమానికి లాభాపేక్షతో కాకుండా సానుకూల దృక్పథంతో సరసమైన ధరకు ఉక్కును అందించాలని విక్రయించాలని సూచించారు. గ్రామల్లో లక్ష ఇండ్లకు 1.45లక్షల మెట్రిక్ టన్నులు, పట్టణాల్లో 60వేల ఇండ్లకు 1.04లక్షల మెట్రిక్ టన్నులు, జిహెచ్‌ఎంసి పరిధిలో లక్ష ఇండ్లకు 2.78లక్షల మెట్రిక్ టన్నుల స్టీల్ అవసరం అని వివరించారు. ఈ మేరకు రెండు నెలల కాలానికి ఫిబ్రవరి-16 నుంచి ఏప్రిల్-16 వరకు రూ.43,660కే ఉక్కును అందించేందుకు ఉక్కు కంపెనీలు అంగీకరించాయి. ఉక్కు కంపెనీల యజామానులతో పలు దఫాలుగా చర్చించి నిర్ధిష్టమైన ధరను నిర్ణయించడంతో కీలక పాత్ర పోషించిన గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి చిత్రరాంచంద్రన్‌ను ఈ సందర్భంగా మంత్రులు అభినందించారు. ఔడబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ ప్రారంభించినప్పుడు మెట్రిక్ టన్ను స్టీల్ ధర టాక్స్‌తో కలిపి రూ.32,550 ఉండగా , ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో జిఎస్‌టితో కలిపి రూ.53,100 ఉంది. కంపెనీల యజమానులతో చర్చించిన తరువాత మెట్రిక్ టన్ను ధర రూ.43,660కే విక్రయించేందుకు వారు ముందుకు వచ్చారు. దీని వల్ల గృహ నిర్మాణ శాఖపై రూ.264.60 కోట్ల భారం తగ్గనుంది. బహిరంగ మార్కెట్‌తో పోలిస్తే ఒక్కో మెట్రిక్ టన్నుకు రూ.9,440కు తగ్గిందని చెప్పొచ్చు. ఈ సమావేశంలో హౌజింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి, ఎంఎల్‌సి పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గువ్వలబాలరాజు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి చిత్ర రామచంద్రన్, పురపాలక శాఖ కార్యదర్శి అరవింద్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ సత్యమూర్తి, జిహెచ్‌ఎంసి సిఇ సురేష్‌కుమార్, ఆలిండియా స్టీల్ అసోసియేషన్ ఛైర్మన్ సురేష్‌కుమార్ సింఘాలుతో పాటు పలువురు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కోర్టులో లొంగిపోయిన పురుషోత్తంరెడ్డి

ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత, రెండు వారాల రిమాండ్



శుక్రవారం కోర్టులో లొంగిపోయిన పురుషోత్తంరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: హెచ్‌ఎండీఏ డైరెక్టర్ పురుషోత్తంరెడ్డికి అవినీతి నిరోధక న్యాయ స్థానం రెండు వారాల రిమాండ్ విధించింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారన్న అభియోగాలపై పురుషోత్తంరెడ్డి ఇళ్లతో పాటు ఆయన బంధువుల ఇళ్లపై ఏసీబీ దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు పురుషోత్తంరెడ్డికి చెందిన స్థిర, చరాస్థులకు సంబంధించిన ధ్రువ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే, పురుషోత్తంరెడ్డి గత కొద్ది రోజులుగా పరారీలో ఉన్నారు. దీంతో ఆయన విదేశాలకు పారిపోకుండా ఏసీబీ లుక్ అవుట్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన శుక్రవారం పాతబస్తీలోని ఏసీబీ న్యాయస్థానంలో లొంగిపోయారు. దీంతో ఆయనకు మార్చి ఒకటో తేదీ వరకు ఏసీబీ న్యాయస్థానం న్యాయమూర్తి రిమాండ విధించారు. మరోవైపు, పురుషోత్తంరెడ్డి బంధువులకు చెందిన లాకర్లను శుక్రవారం ఏసీబీ అధికారులు తెరిచారు. కోటక్ మహీంద్రా బ్యాంకు లాకర్లలో ఉన్న విలువైన బంగారు, వజ్రాభరణాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పురుషోత్తంరెడ్డి కుమార్తె వివాహాన్ని అత్యంత ఆడంబరంగా నిర్వహించినట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు ఈమేరకు అందుకు సంబంధించిన ఆదాయం ఎక్కడి నుంచి వచ్చిందనే అంశంపై సైతం ఆరా తీస్తున్నారు.

బల్దియా బాండ్లపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: బాండ్ల ద్వారా నిధుల సేకరించడం ద్వారా జిహెచ్‌ఎంసి మరోసారి దేశంలోని ఆర్థిక సంస్థలను ఆకర్షించడంతో పాటు మున్సిపల్ రంగంలో స్థానిక సంస్థలకు ఆదర్శకంగా నిలిచిం దని కేంద్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ అభినందించింది. బాండ్ల సేకరణలో పూణే నగరం మొదటి నగ రంగా ఉన్నప్పటికీ పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణ, పకడ్బందీ పన్నుల వసూళ్లు, పాలన, పట్టణాభివృద్ధి విభా గాల్లో సంస్కరణలు చేపట్టడం ద్వారా హైదరాబాద్ నగరంలో దేశంలోని ఇతర నగరాలకు ఆదర్శంగా ఉందని ప్రశంసించారు. కేంద్ర పట్ ్టణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ సమీర్‌శర్మ ఈ మేరకు జిహెచ్‌ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డికి ఫోన్ చేసి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో మరే ఇతర నగరాల్లోలేని విధంగా ఎస్ఆర్‌డిపి, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను వేలాది కోట్ల రూపాయల వ్యయంతో జిహెచ్‌ఎంసి చేపడుతుంది. కేవలం ఆస్తిపన్ను ఇతర అంతర్గత నిధులతోనే ఇంత పెద్ద ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు సాధ్యం కానందున జిహెచ్‌ఎంసి బాండ్లు, టర్మ్‌లోన్‌ల రూపంలో మొదటి దశలో వేయి కోట్ల రూపాయలను సేకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌కు ఉన్న బలమైన ఆర్థిక మూలాల ప్రాతిపదికగా కౌర్, ఇండియా రేటింగ్ సంస్థలు ఏఏ రేటింగ్ ఇచ్చాయని, అంతర్గత ఆర్థిక వ్యవస్థ పటిష్టతపై దేశంలోని 94 నగర పాలక సంస్థలో కేవలం 10 సంస్థలని ఏఏ రేటింగ్‌ను ఆర్థిక సంస్థలు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2016-17 కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆర్థిక సర్వేలోనూ పారదర్శక, జవాబుదారి తనంలో జిహెచ్‌ఎంసి దేశంలోని స్థానిక సంస్థల్లో రెండవ స్థానంలో నిలిచిందని వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా మిగులు బడ్జెట్ ఉన్న జిహెచ్‌ఎంసి తన అంతర్గత మార్గాలకై సమకూర్చుకుంటుందన్నారు. సర్వేలో స్పష్టచేశారు. ఈ అనుకూల పరిస్థితల నేపథ్యంలో ఎస్‌బిఐ క్యాపిటల్ మార్కెట్ లిమిటెడ్, స్పా క్యాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్‌ను బాండ్ల సేకరణకు నిర్వహణ సలహా దారులుగా జిహెచ్‌ఎంసి నిరూపించింది. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కె.తారకరామారావు మార్గదర్శ కత్వంలో ఇప్పటికే పలు మార్లు నగర మేయర్ బొంతు రాంమోహన్, కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడిలు ఆర్థిక సంస్థలతో చర్చలు జరపారు. బొంబాయికి వెళ్లి సంబంధిత సంస్థలతో కలిసి సాధ్యాసాధ్యాలపై చర్చించి బాండ్ల సేకరణను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అయితే బాండ్లకు చెల్లిస్తున్న వడ్డీ రేట్లలో కేంద్ర ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తగు ప్రతిపాదనలు పంపాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ జాయింట్ సెక్రటరీ జిహెచ్‌ఎంసి కమిషనర్‌కు సూచించారు.

కేంద్ర మంత్రిని కలిసిన టిఆర్ఎస్ ఎంపి వినోద్‌కుమార్

కరీంనగర్‌ను స్మార్ట్‌సిటీగా అభివృద్ధికి నిధులివ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: కేంద్ర పట్టణాభివృద్ధి శాఖమంత్రి హర్దిప్ సింగ్ పూరీని టిఆర్ఎస్ కరీంనగర్ ఎంపి బి.వినోద్‌కుమార్ శుక్ర వారం న్యూఢిల్లీలో కలిశారు. కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు నిధులు విడుదల చేయా లంటూ తాను కోరినట్లు ఆయన తెలిపారు. ఈవిష యంపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించార న్నారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ 7 మాసాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ రాష్ట్ర ప్రభుత్వం సాయంతో స్పెషల్ పర్పస్ దక్కిందని ఆయన పేర్కొన్నారు. తర్వాత ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సాల్టెంట్ కూడా టెండర్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. దానికి సరిపడ నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రిని కలిసినట్లు వినోద్ తెలిపారు. ఈవిషయమై ఆయన సానుకూలంగా స్పందించారని, పనులు ప్రారంభిస్తే నిధులు విడుదల చేస్తామని హర్దిప్ హామీ ఇచ్చారని వినోద్‌కుమార్ వివరించారు.

ఎర్ర జొన్నలకు కొనుగోలు కేంద్రాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉత్పత్తి అయిన ఎర్ర జొన్నలను కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. క్వింటాలుకు 2,300 రూపాయలుచెల్లించి ప్రభుత్వం ఎర్ర జొన ్నలను కొనుగోలు చేయనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎర్ర జొన్నలు ఎక్కువగా పండే ప్రాంతాల్లో ప్రధానంగా రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో మార్కెట్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. మరోపక్క ఈ ఏడాది ఎర్ర జొన్నల దిగుబడి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 87,009 మెట్రిక్ టన్నులు ఉండొచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయిచడంతో రాష్ట్రంలోని 27,506 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. కాగా రాష్ట్రంలో ఎర్ర జొన్న ఉత్పత్తిని కొనుగోలు చేయాలని రైతాంగం ఆందోళనలు చేస్తున్నారు. రోడ్ల మీదకు వచ్చి ప్రదర్శనలు, ధర్నాలు చేస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎర్రజ జొన్నల కొనుగోలుకు ఉత్తర్వులు జారీ చేసింది.

కందుల రాశులతో నిండిపోయిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్

సూర్యాపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కందుల రాశులతో నిండిపోయింది. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు గత వారం రోజులుగా బంద్ ఉండటం, శుక్రవారం నాడు తిరిగి కందుల కొనుగోళ్లను ప్రారంభించటంతో ఈ ఒక్క రోజే దాదాపు 15వేల బస్తాల కందులు వచ్చాయి. వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన హాకా సెంటర్‌లో ఇప్పటి వరకూ 12,400 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. గత వారం రోజులుగా బంద్ ఉండటంతో మార్కెట్‌కు కందులు ఒకే సారి రావటంతో మార్కెట్ కిక్కిరిసింది. దీంతో కేవలం నలుగురు సభ్యులు ఉన్నా హాకా బృందం ఏమి చేయాలో పాలుపోని స్థితిలో ఉంది. తేమశాతం చూసే మిషన్ ఒక్కటే ఉండటంతో కొనుగోళ్ళలో జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



సూర్యాపేట మార్కెట్‌లో కందుల రాశుల దృశ్యం

వర్షాలు సరిగా లేని కారణంగా కంది దిగుబడి తగ్గిందని, కందులకు ప్రస్తుతం చెల్లిస్తున్న మద్దతు ధర రూ.5,450 నుండి రూ.8వేలకు పెంచాలని, హాకా సిబ్బందిని పెంచి కొనుగోళ్లు త్వరగా జరపాలని రైతులు డిమాండ్ చేశారు.

మెహెందీ మరకలు మాయం

విందులు..వేడుకలు సందర్భమేదైనా మెహెందీ మెరుపులు తప్పనిసరిగా ఉండాలి. మరి ఆ సమయంలో అను కోకుండా మెహెందీ మరకలు దుస్తులమీద పెడితే ఎబ్బెట్టుగా కనిపిస్తాయి. వాటిని తొలగించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

◆ దుస్తులకు గోరింట మరకలు అంటగానే వెంటనే నీళ్లలో తడిపి రుద్దితే మిగతా ప్రాంతంలో కూడా అంటుకు పోతుంది. అలా చేయకుండా మరకలు పడగానే అలా వదిలేసి జాగ్రత్తగా ఉతకాలి.

◆ అలానే మామూలు వాటితో కలిపి వాషింగ్‌మెషీన్‌లోనూ వేయకూడదు. మరకపడిన ప్రాంతంలో నీళ్లు చల్లి సబ్బు రాసి పాత టూత్‌బ్రష్‌తో రుద్దితే ఫలితం కనిపిస్తుంది.

◆ అలానే పాలను వేడిచేసి వెడల్పాటి గిన్నెలోకి తీసుకొని అందులో మెహెందీ అంటిన వస్త్రాన్ని ఉంచాలి. అరగంటయ్యాక బయటకు తీసి సబ్బుతో రుద్ది ఉతికేస్తే అది సులువుగా తొలగిపోతుంది. ❐



వాచీల వయ్యారం

కాలేజీ అమ్మాయిలు కొత్త డ్రెస్సులతో పాటు సరికొత్త ఆభరణాలు కావాలని కొనుగోలు చేస్తుంటారు. వాళ్ళ మోడర్న్ డ్రెస్‌కు తగ్గట్టు మోడర్న్ వాచీలను తయారుచేస్తున్నారు నిపుణులు. మీ కాలేజీ డ్రెస్ మీదకు నప్పే కొన్ని లేటెస్ట్ ట్రెండ్ వాచీల వెరైటీలు మీకోసం...



















మీ హక్కులను తెలుసుకోండి

మనస్విని



నమస్కారం మేడమ్, నాపేరు విజయ నాకు పెళ్లై 6 సంవత్సరాలు అయింది, నాకు ఇద్దరు ఆడపిల్లలు. నాకు ఇంకా ఆపరేషన్ కాలేదు. కానీ మా అత్తగారు నుండి ఒత్తిడి మొదలైంది, గొడవ చేస్తుంది. 'ఈసారి కాన్పులో అయినా మనమడినిస్తావా లేదా!' అని గొడవ చేస్తుంది. మా అత్తగారు మావారితో ఆడపిల్లలు వుంటే మనవంశం ముందుకు ఎలా వెళ్తుందిరా నీకు ఇద్దరు ఆడపిల్లలు ఇంకా నీ భార్య ఆపరేషన్ చేసుకోలేదు, మళ్లీ ఆడపిల్ల పుడితే మన పరిస్థితి ఏంటిరా! అని మావారితో చెబుతుంది. నన్ను మా పుట్టింటికి వెళ్లమంది. కొన్నిరోజులు నేను పుట్టింటిక వెళ్లి వచ్చేసరికి మా అత్తగారు మావారికి సంబంధాలు చూడటం ప్రారంభించింది. మా పక్క ఇంటివారు నాకు ఈ విషయం చెప్పగానే నేను ఆందోళనలో వున్నాను. నాకు ఈ సమస్యకు పరిష్కారం చూపండి మేడమ్. - విజయ, హైదరాబాదు

మీరు ఈ విషయంలో భయపడనక్కరలేదు. మీరు మీ ఈ సమస్యను చక్కగా పరిష్కాం చేసుకోగలరు. ఇందులో సందేహం లేదు. ధైర్యంగా ఉండండి. మీ హక్కులు తెలుసుకోండి. అలా మీ భర్తకు తిరిగి వివాహం చేయటం చట్టరీత్యా నేరం. అందువల్ల మీరు మీ లాయర్‌ని సంప్రదించండి. అప్పుడు మీకు మీ సంపూర్ణమైన వివాహ సంబంధమైన హక్కులు మీకు తెలుస్తాయి. తెలిస్తేనే మీరు ఆత్మవిశ్వాసంతో ఉండగలరు. తెలియక, అమాయకంగా ఉంటే, ఎన్నో రకాలుగా మోసపోతారు. మీరు మోసపోకుండా ఉండాలంటే, చాలా జాగ్రత్తగా మసలుకోవాలి. ధైర్యంగా నిలబడాలి. ఆడపిల్ల లేక మగపిల్లాడు అనేది ప్రకృతి నిర్ణయించేది. అందువల్ల దానిగురించి ఎవరినీ బాధ్యులను చేయలేరు.

ఇదంతా మీకు తెలిసుండాలి. ఏ విషయాన్నైనా తెలివిగా, ఆత్మస్థైర్యంతో పరిష్కరించుకోవాలి. ఆందోళన, ఆదుర్దా మంచిది కాదు. జీవితం అమూల్యమైనది. ప్రతిదినం ఆనందంగా గడపాలి. ప్రతిక్షణ నిత్యనూతనంగా గడపాలి. ఏ సమస్యనైనా తెలివిగా పరిష్కరించుకోవాలి.



డా॥ శారద
సైకాలజీ ప్రొఫెసర్

చదవాలని ఉంది

నమస్కారం మేడమ్, నా పేరు మాళవిక. నేను డిగ్రీ పూర్తిచేశాను. నాకు ఉన్నతవిద్య పూర్తి చేయడం ఇష్టం. మా ఇంట్లో వాళ్లు నాకు మంచి సంబంధం వచ్చిందని పెళ్లి చేశారు. పెళ్లి చేశాక నాకు ఆవేదన వెంటాడుతుంది. మావారు ఆఫీసుకు వెళ్లినప్పుడు ఇంట్లోనే వుండటం నాకు ఇష్టం లేదు. దీంతో నేను నా భర్తతో 'ఉన్నతచదువును పూర్తి చేస్తాను' అనిచెప్పాను. అందుకు ఆయన అంగీకరించడం లేదు. ఇలా ఇంట్లో ఉండటం నాకు ఇష్టం లేదు. నేను ఆందోళనలో వున్నాను. నా పరిస్థితి బాగా లేకపోవడం వల్ల మావారితో గొడవపడుతున్నాను. చికాకుగా ఉంటుంది. నాకు పరిష్కారం కోసం మార్గం చూపించండి మేడమ్. - మాళవిక, వరంగల్

మీరు ఈ విషయంలో బాధపడవద్దు. మీకు ఇప్పుడైనా పోయింది ఏమీ లేదు. ఇప్పుడైనా మీకిష్టమైన పనిచేయవచ్చు. ఇప్పుడైనా చదువుకోవచ్చు వివాహం అయ్యాక తప్పక డిగ్రీలు పొందవచ్చు. ఉద్యోగం చేయవచ్చు. హాబీలు పెంపొందించుకోవచ్చు. మీ ఇష్టానికి వ్యతిరేకంగా ఖాళీగా ఇంట్లో ఉండనవసరం లేదు. యుక్తవయస్సులో ఎన్నో పనులు చేసుకోవచ్చు. అంత శక్తి ఉంటుంది. అందువల్ల నిరాశపడకుండా ఎన్ని రకాలైనా పనులు చేసుకోవచ్చు. ఇందులో అభ్యంతరం ఏమీ లేదు. మీరు చేసే పని మీకు ఎంతో ఆనందం కలిగించాలి. మీకిష్టమైన పనినే మీరు చేయండి. మీ ఇష్టానికి వ్యతిరేకంగా ఏపనీ చేయకూడదు. మీ వ్యక్తిగత అభిరుచులను పెంపొందించుకోవాలి. వ్యక్తిగత స్వేచ్ఛను అందరూ అభినందించాల్సిందే. నిర్బంధంతో ఎంతో కష్టాలు పడవలసి వస్తుంది. మీ హక్కులను మీరు గౌరవించుకోండి. జీవితం అనేది ఒక పెద్ద వరం. నిత్యం ఆనందంగా స్వీకరించాలి. ❐

స్నాక్స్ టిప్స్

❂ బంగాళాదుంపల ముక్కలతో చిప్స్ చేసేప్పుడు ముక్కలను ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో కొద్దిసేపు నాననిచ్చి పొడి టవల్‌తో అద్ది వేయించండి. అప్పుడు ఆ చిప్స్ బంగారు రంగులో కరకరలాడుతూ ఉంటాయి.

❂ చిప్స్,పూరీల్లాంటివి వేయిస్తే అవి కరకరలాడేలా ఉండాలంటే న్యూస్‌పేపర్ ఉంచిన బేసిన్‌లాంటి పాత్రలో వాటిని వేయాలి. పేపర్ ఎక్కువగా ఉండే నూనెని పీల్చుకుని మెత్తగా అవకుండా చేస్తుంది.

❂ ఇడ్లీలు మెత్తగా రావాలంటే రవ్వ తక్కువ, మినపప్పు ఎక్కువ వేసి కలిపి వండాలి. ఎంత మెత్తగా రుబ్బితే ఇడ్లీ అంత మృదువుగా వస్తుంది.

❂ నిమ్మకాయ పిండక మునుపు పావుగంట సేపు వేణ్ణీళ్లలో ఉంచితే రసం ఎక్కువ వస్తుంది.

❂ కాలీఫ్లవర్ ఉడికేప్పుడు కొద్దిగా పాలు కలిపితే కూర తెల్లగా రావడమే కాక కమ్మటి వాసన వస్తుంది.

❂ ఉల్లిపాయ త్వరగా ఉడకాలంటే చిటికెడు పంచదార నీళ్లలో వేయాలి.

❂ నీరు మరిగాక అందులో ఇన్‌స్టంట్ కాఫీపొడి కలపాలి. తిరిగి నీరు సలసలా మరిగేదాకా అంటే బుడగలు వచ్చేదాకా ఆగి స్టవ్ ఆర్పాలి. రెండు నిముషాల తర్వాత ఆ కాఫీని బ్లాక్ కాఫీ ఇష్టపడేవారికిస్తే రుచిగా ఉంటుంది.

❂ గ్యాస్‌స్టవ్ మీద పాలు కాస్తుంటే, ఆ గిన్నె దింపేదాకా ఇంకే పనిమీద వెళ్లకూడదు. మరపు మనిషి సహజం కాబట్టి పాలు పొంగి మంట ఆరి గ్యాస్ ఇల్లంతా అలుముకునే ప్రమాదం అధికం. ❐



కొత్తగా వంట చేస్తున్నారా?

కొత్తగా వంట ప్రయత్నాలు మొదలుపెట్టేవారు కూరల్లో కొన్ని పదార్థాలు ఇంచుమించుగా ఇంత సరిపోవచ్చు అనుకుంటూ వేసేస్తారు. కొన్నాళ్లకు అనుభవంతో ఉప్పు, కారం ఎంత పట్టేదీ కచ్చితంగా తెలిసిపోతుంది. కానీ కొన్ని వంటకాలు అలాకాదు. పదార్థాలన్నీ కూడా నూటికి నూరుపాళ్లు కొలతల ప్రకారం పడాలి. అప్పుడే అవి సరిగ్గా వస్తాయి. రుచిగా ఉంటాయి. టేబుల్‌స్పూన్‌కి, టీ స్పూన్‌కి తేడా తెలియని గందరగోళంలో మీరూ ఉంటే..ఇక నుంచి దానికి ముగింపు పలకండి. కమ్మని ఘుమఘుమలాడే వంటలు తయారుచేసి ప్రశంసలందుకోండి.

టేబుల్‌స్పూన్

మన వంటింట్లో అందుబాటులో ఉండే చిన్న చెంచాలను టీ స్పూన్లుగా పరిగణించవచ్చు. అలాంటి మూడు టీ స్పూన్లు కలిపితే ఒక టేబుల్‌స్పూన్, తూనికల కొలమానం ప్రకారం ఒక టేబుల్ స్పూన్ పదిహేను గ్రాములుగా పేర్కొంటారు.

ఒక కప్పు

పైన తెలిపిన పదహారు టేబుల్ స్పూన్లు ఒక కప్పుతో సమానం. అదే నాలుగు టేబుల్ స్పూన్లు తీసుకుంటే పావుకప్పు అవుతుంది. కప్పుల్లో మూడోవంతు తీసుకోవాలంటే ఐదు టేబుల్ స్పూన్లు, పైన కొద్దిగా వేయాల్సి ఉంటుంది. అరకప్పు పొడి ఏదైనా అవసరమైతే సరిగ్గా ఎనిమిది టేబుల్‌స్పూన్లు తీసుకుంటే చాలు.

నాలుగు కప్పులన్నారనుకోండి

అప్పుడు 64 టేబుల్ స్పూన్ల పదార్థాన్ని తీసుకుంటే చాలు. నాలుగు కప్పుల కోసం అదే పనిగా టేబుల్‌స్పూన్లు కొలవాల్సిన అవసరం లేదు. ముందుగా పదహారు టేబుల్ స్పూన్లతో ఒక కప్పులోకి పదార్థాన్ని తీసుకోండి. కప్పులో ఎంతవరకు వచ్చిందో గుర్తుపెట్టుకుని అదే పరిమాణంలో మూడుసార్లు కొలుచుకుంటే సరిపోతుంది.

ఫర్మ్‌లీ ప్యాక్డ్: ఒక కప్పు నిండా పిండి తీసుకున్నారనుకోండి. దాన్ని కప్పులో నింపిన తర్వాత సాధ్యమైనంత తక్కువ నొక్కి పెట్టడాన్నే ఫర్మ్‌లీ ప్యాక్డ్ అంటారు.

ఈవెన్, లెవల్:

ఈ పదానికి అర్థం దాదాపు మనందరికీ తెలుసు. అవును తలగేసి అనే మాట మీరు వినే ఉంటారు కదా. అదే ఈవెన్, లెవల్ అంటే కాబట్టి పాత్ర అంచుదాకా పదార్థాన్ని నింపితే సరిపోతుంది.

పాత్ర నిండిన తర్వాత కూడా, పట్టినంత పదార్థాన్ని పైన పోస్తే నిండుగా కుప్పలా కనిపిస్తుంది. దీన్నే హీప్డ్ అంటారు. తెలిసిందిగా. ఇక ఈ కొలతలతో వంటలను చేసి మీ కుటుంబాన్ని మెప్పించండి మరి. ❐



మహిళ చైతన్యానికి, సమస్యలకు, ఉన్నతికీ సంబంధించిన ప్రత్యేక వ్యాసాలను, రచనలను పంపవలసిన మా చిరునామా:
ఎడిటర్, చెలి, వార్త దినపత్రిక,
396, లోయర్ ట్యాంక్‌బండ్
హైదరాబాద్-500080.
ఇ మెయిల్:
cheli@vaartha.com

చేపల పెరుగు కర్రీ

కావలసినవి: కొరమీను చేప (చర్మంలేని)-ఒక కిలో
నూనె-అరకప్పు, పెరుగు-ఒక కప్పు
ఉల్లిపాయలు-3, టమాటాలు-3
వెల్లుల్లి తరుగు-అర టేబుల్‌స్పూన్
అల్లం తరుగు-అరటేబుల్ స్పూన్
పచ్చిమిర్చి (నిలువుగా చీరాలి)-5
కొత్తిమీర-ఒక టేబుల్‌స్పూన్, ఉప్పు-రుచికి తగినంత
కారం-రెండు టేబుల్‌స్పూన్లు, పసుపు-పావు టేబుల్‌స్పూన్
ధనియాలపొడి-ఒక టేబుల్ స్పూన్
కస్తూరి మెంతి- రెండు టేబుల్‌స్పూన్లు
గరంమసాలా-ఒక టేబుల్ స్పూన్

తయారుచేసే విధానం

చేపని శుభ్రపరిచి ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉప్పు, కారం, పసుపు, ధనియాలపొడి, గరంమసాలా, అల్లం, వెల్లుల్లి పెరుగులో వేసి బాగా కలిపి చేపముక్కలకు పట్టించి అరగంట పక్కనుంచాలి. కడాయిలో ఉల్లితరుగు దోరగా వేగాక టమాటా చేపముక్కలు, పచ్చిమిర్చి వేసి ఉడికించాలి. చేపముక్కలు ఉడికి, నూనె పైకి తేలినప్పుడు కొత్తిమీర చల్లి దించితే నోరూరించే నచ్చిన డిష్ రెడీ. ❐

జయ విజయుల శాపం

ఆధ్యాత్మికం

శ్రీమహావిష్ణువు ద్వారపాలకులు జయవిజయులు. తమను స్వామి వారి దర్శనానికి అనుమతించలేదని మునీశ్వరులు కోపించి వైకుంఠద్వారం వద్దనే వారిని శపించారు. మేము ద్వారపాలకులం, మా విధి నిర్వహణ ఏమిటో తెలిసినవారు. ఏ అపరాధం చేశామని మమ్ములను శపించారు స్వామీ! అని వినమ్రంగా మొక్కి ఆ మునులకు నమస్కరించారు. జయ విజయులు ప్రశ్నించడంలో అర్థం కనిపించింది. ఆ మునులకు ఆగ్రహం రాలేదు. ఆలోచనలో పడ్డారు. కానీ వారు శపించారు కనుక ఆ ద్వార పాలకులు శాపగ్రస్తులైనారు. శాపం ఉపసంహారణ తమ చేతిలో లేదన్నది వారి ఆలోచనలో విశదమైనది. ఆ తరువాత వైకుంఠవాసుని దర్శించి జయవిజయులు జరిగింది విన్నవించుకున్నారు. స్వామి విని తనలో తాను నవ్వుకున్నాడు. వారివైపు చూసి, దైవకార్యం ఏదో ఉంది గనుకనే మునులు అలా శపించి ఉంటారు. వారి వాక్కు జరిగితీరుతుంది. మీరు శాపగ్రస్తులుగా ఉన్న కాలాన నాకు హితులై ఉండి ఏడు జన్మలు గడిపి వైకుంఠానికి వస్తారా?లేక నాకు శత్రువులుగా ఉండి, మూడు జన్మల కాలం గడిపి వస్తారా? అని అడిగాడు.

ఏడు జన్మల కాలం మిమ్ము విడిచి ఉండలేము స్వామీ! శత్రువులుగా మూడు జన్మల కాలం గడిపి తమ సన్నిధికి వచ్చే అవకాశం ఇవ్వండి అని కోరుకున్నారు జయవిజయులు. వారి ఆత్మీయతాబంధానికి ఒకింత ఆశ్చర్యపడిన శ్రీమహావిష్ణువు అభినందపూర్వకంగా చూసి తథాస్తు అన్నాడు. అది మొదలుకుని శత్రువులుగానే మూడు జన్మలు గడిపి, ధర్మాన్ని, న్యాయాన్ని మట్టుచెప్పేలా ప్రవర్తించి, స్వామిచేతనే మరణం పొంది, జన్మరాహిత్యం సంభవించినందుకు సంతోషించి వైకుంఠానికి బయలుదేరారు జయవిజయులు. ఆనందంగా వైకుంఠానికి చేరిన వారికి అక్కడ శ్రీమహావిష్ణువు కనిపించలేదు. శ్రీహరిలేని వైకుంఠం ఎందుకని ఆయన్ని వెతుక్కుంటూ స్వామినే తలుస్తూ వెనుదిరిగారు జయవిజయులు. మార్గమధ్యన వారికి ఆదిశేషు కనిపించాడు. శ్రీమహావిష్ణువు ఎక్కడ ఉన్నదీ తెలుస్తుందని సంతోషపడి వినమ్రంగా స్వామి సంగతి అడిగారు. ఆదిశేషు దీనికి సమాధానం ఇవ్వకపోగా తిరస్కారభావంతో వేగంగా వెళ్లిపోయాడు. ఇది గమనించాక మనకారణంగా తెలియని అపరాధం



ఏదైనా జరిగి ఉంటుందా? అన్నాడు జయుడు. ఏమో! లేకపోతే ఈ మూడు జన్మలకాలంలో తెలియని తప్పిదం ఏదైనా జరిగిందా? అన్నాడు విజయుడు. స్వామి కనిపిస్తే బాగుండు. విషయం తెలుస్తుంది అన్నాడు జయుడు. వారి మనసులోని శంక మాత్రం పెరగసాగింది. జయవిజయులు కొంతదూరం వెళ్లాక వారు ఊహించని రీతిగా వైకుంఠానికి వస్తున్న శ్రీమహావిష్ణువు దర్శనభాగ్యం వారికి కలిగింది. జయవిజయుల ముఖాలు విప్పారాయి. స్వామిని స్తుతిస్తూ ఎదురెళ్లి సాగిలపడి నమస్కరించి, తమ కోసమే కాచుకుని ఉన్నాం దేవరా! అన్నారు. శ్రీమహావిష్ణువు సంతోషంగా తల ఊపాడు. ఆయన వెంట వెళుతూ తమకు తోవలో ఎదురైన వాసుకి ప్రవర్తనను స్వామి వారికి వినయంగా విన్నవించారు. శ్రీమహావిష్ణువు చిద్విలాసంగా నవ్వి, జయవిజయులారా! మీ కర్తవ్యం మీరు బాగా నిర్వహించారు. దుర్మార్గపు భూమికలో ఉన్నా నన్ను మరువలేరు కదా! మీకు ఉన్నది నిత్యము నా తలపే. మరి వాసుకి నిత్యం నాతో ఉన్నా గత జన్మలో అతని ఆలోచనంతా మీసంహారం గురించే గదా! అందుచేత గత జన్మవాసన వాసుకిని పూర్తిగా వదిలి ఉండవకపోవచ్చు అని వైకుంఠద్వారం దాటి లోపలికి వెళ్లిపోయాడు. సందేహం తీరిపోయిన జయవిజ యులు వైకుంఠ ద్వారం వద్ద ద్వారపాలకులుగా తమ విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. - ఉలాపు బాలకేశవులు

వరుణ్ మెగా కుటుంబం గర్వపడే సినిమా చేశాడు



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్, రాశీఖన్నా జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన 'తొలిప్రేమ' చిత్రం ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. ఈసందర్భంగా శుక్రవారం ఉదయం మెగాస్టార్ చిరంజీవి చిత్రం యూనిట్ సభ్యులుహీరో వరుణ్‌తేజ్, దర్శకుడు వెంకీ , నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ , బాపినీడులను హైదరాబాద్‌లో తన ఇంటికి ఆహ్వానించి సన్మానించారు.. అనంతరం మెగాస్టార్ చిరంజీవి మాట్లాడారు.. తొలిప్రేమ పెద్ద సక్సెస్ అయిన సందర్భంగా టీమ్ అ ందరికీ అభినందనలు అన్నారు . తనసోదరుడు పవన్ చిత్రం తొలిప్రేమ టైటిల్‌తో వచ్చిన ఈసినిమా అని చాలా క్యూరియాసిటీ కల్గిందన్నారు. ఇదొక కాంటెప్రరరీ లవ్‌స్టోరీ అన్నారు. కథ కన్నా సిచ్యువేషన్ గానేసినిమాఅంతా ఉంటుందన్నారు. ఇలా సినిమా చేయటం డైరెక్టర్‌కి చాలా పెద్ద ఛాలెంజింగ్ అన్నారు. ఓ కొత్త కోణంలోసినిమాను చూపించారన్నారు. ఇలాంటి డైరెక్టర్లు ఇండస్ట్రీకి రావాలన్నారు. వరుణ్‌తేజ్ చాలా మెచ్యూర్డ్‌గా నటించాడని అన్నారు.. సినిమాలో తనను చూస్తున్నంతసేపు ఎవరో యంగ్ బోయ్ నటిస్తున్నట్టు అన్పించిందన్నారు. ప్రేమ సన్నివేశాలు., ఇగో క్లాషెస్ సన్నివేశాల్లో వరుణ్, రాశిఖన్నాల చాలా ఇన్వాల్వ్ అయి చేశారన్నారు. వరుణ్ పెర్ఫామెన్స్ చూసి తమ కుటుంబం అంతా గర్వపడుతోందన్నారు..


దర్శకుడు మాట్లాడూత, చిన్నపుడు స్టూవర్ట్‌పురం పోలీస్‌స్టేషన్ సినిమా టైమ్‌లోనే చిరంజీవిగారిని చూశానని, మళ్లీ ఇన్నాళ్లకు చిరంజీవిగారి పక్కన కూర్చుని మాట్లాడే అవకాశం కల్గిందన్నారు.. ఈ అనుభూతి ఎప్పటికీ మరువలేనని అన్నారు.. నిర్మాత ప్రసాద్ మాట్లాడుతూ, 33 ఏళ్ల క్రితం సినిమాల చేద్దామని మద్రాసు వెళ్లానని అన్నారు. ఆ సమయంలో పసుపులేటి రామారావుగారు ద్వారా చిరంజీవిగారి ఇంటికి వెళ్లటం జరిగిందన్నారు. నిర్మాతకన్నా ..అక్కడ ఓ అభిమానిగానే చిరంజీవిగారితో పరిచయం జరిగిందన్నారు.. ఇన్నేళకు రామ్‌చరణ్, పవన్‌కల్యాణ్, బన్నీ ఇపుడు వరుణ్‌తో సినిమాలు చేసే అవకాశం లభించిందన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు.. కార్యక్రమంలో వరుణ్‌తేజ్,. థమన్ తదితరులు మాట్లాడారు.



న్యూ మూవీ లుక్: రంగస్థలం చిత్రంలో రామ్‌చరణ్



'సంత' మొదలైంది



సూర్యభరత్‌చంద్ర, శ్రావ్యారావు జంటగా శ్రీ సుబ్రమణ్య పిక్చర్స్ పతాకంపై శ్రీ జైవర్ధన్ బోయెనేపల్లి నిర్మిస్తున్న చిత్రం 'సంత'. మట్టి మనుషుల ప్రేమకథ అనేది ట్యాగ్‌లైన్.. నెల్లుట్ల ప్రవీణ్ చందర్ దర్శకుడు.. ఓ సంత నేపథ్యంలోప్రేమకథగా ఫీల్‌గుడ్ ఎంటర్‌టైన్‌మెంట్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈసినిమా వరంగల్‌లోని చిలుపూర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రారంభమైంది.. తొలిసన్నివేశానికి పసునూరి దయాకర్ క్లాప్ ఇవ్వగా, ఎమ్మెల్యే రాజయ్య కెమెరా స్విచ్చాన్ చేశారు..నిర్మాత శ్రీ జైవర్ధన్ మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో నడిచే ఫీల్‌గుడ్ లవ్‌స్టోరగా సంతతెరకెక్కుతోందన్నారు. మా టీమ్ అందిరికీ మంచి పేరును తీసుకువస్తుందన్నారు. కిన్నెర, మధుమణి, తాగుబోతు రమేష్ మిగిలిన తారాగణంజ

నితిన్‌కు జోడీగా అందాల రాశి

నితిన్ ప్రస్తుతం కృష్ణచైతన్య దర్శకత్వంలో చల్ మోహన్‌రంగ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే.. మేఘూ కాష్ ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమా పూర్తయిన వెంటనే శ్రీనివాస్ కల్యాణం సినిమాలో నటించబోతున్నారు నితిన్. దిల్‌రాజు నిర్మించబోతున్నఈసినిమాను సతీష్ వేగ్నేష్ దర్శకత్వం వహించనున్నారు. మిక్కి జె మేయర్ సంగీతం సమకూరు స్తున్నారు. ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ఈసినిమాలో నంది శ్వేత రెండవ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా సమాచారం ప్రకారం. రాశీఖన్నా ఈసినిమాలో మెయిన్‌హీరోయిన్‌గా ఎంపిక అయ్యిందని తెలుస్తోంది. ఫ్యామిలీకి ఎంటర్‌టైనర్‌గా ఈసినిమాను తెరకెక్కించనున్నారు దర్శకుడు.

'చెన్నై చిన్నోడు' ఆడియో



జివి ప్రకాష్ కుమార్ హీరోగా నటిస్తూ సంగీతం అందించిన ఓ తమిళ చిత్రాన్ని చెన్నై చిన్నోడు పేరుతో శూలిని దుర్గాప్రొడక్షన్స్ పతాకంపై తెలుగులోకి అనువదిస్తున్నారు.. వి జయంత్ కుమార్, నిక్కీ గల్రానీ, రక్షిత హీరోయిన్లుగా నటించిన ఈచిత్రానికి ఎం.రాజేష్ దర్శకుడు.. ఈచిత్రంలోని పాటలను గురువారం హైదరాబాద్‌లో విడుదల చేశారు.. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ సిడిలను ఆవిష్కరించారు.. నిర్మాత వి.జయంత్‌కుమార్ మాట్లాడూత, తొలిసారిగా తమిళ చిత్రాన్ని చెన్నై చిన్నోడు పేరుతో అనువదిస్తున్నామన్నారు. ఎక్కడా రాజీ పడకుండా తెలుగు స్ట్రెయిట్ సినిమాలా డబ్బింగ్ కార్యక్రమాలు చేయించామన్నారు.. కార్యక్రమంలో సాయి వెంకట్, గంగ పుత్రులు ఫేం రాంకీ, పాటల రచయిత పూర్ణచారి, సీనియర్ జర్నలిస్టు పసుపులేటి రామారావు, సింగర్లు సంపత్, సాయిమాధవ్ , మౌనికారెడ్డి, మ్యూజిక్ కో ఆర్డినేటర్ మాల్యా కందుకూరి తదితరులు పాల్గొన్నారు. హీరో జీవా (గెస్ట్‌రోల్‌, ప్రకాష్‌రాజ్, బాలాజీ, ఊర్వశీ, జీవ తదితరులు ఇతర తారాగణం.

'మేము సైతం' సీజన్ 2

తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రాంతంలోనైనా, అష్టకష్టాలతో జీవనం సాగిస్తున్న నిస్సహాయులకు, అనాధలకు , కొండంత అండగా నిలిచి వారి కన్నీల ౖఉ తుడిచి మీకోసం మేము సైతం..అంటూ సినీ తారలందరూ తరలివచ్చి ఆదుకున స్ఫూర్తివంతమైన కార్యక్రమంమేము సైతం.. ఇపుడు మరోసారి మరెందరో అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపటానికి సీజన్2గా ఈనెల 18న రానుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్లు నాగార్జున, మోహన్‌బాబు, రానా, అఖిల్, సాయిధరమ్‌తేజ్. జయప్రద, పోసాని



తదితరుల ఎందరో పాల్గొన్నారు. కాగా మరికొంత మంది స్టార్లు మేముసైతం సీజన్ 2లో పాల్గొననున్నారని తెలిపారు. ప్రముఖ నటి మంచు లక్ష్మీ వ్యాఖ్యాతగా, జెమిని, మంచు టెలీఫిల్మ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్వహిస్తోంది.


'ఛలో' యూనిట్‌కు అభినందన సత్కారం

ఐరా క్రియేషన్స్ బ్యానర్‌లో శంకర ప్రసాద్, ఉషా నిర్మాతలుగా నాగశౌర్య, రష్మిక జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం ఛలో ఈసినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌తో దూసుకెళ్తోంది.. రెండు వారాలకు రూ.23.31 కోట్ల గ్రాస్ వసూలు చేయటమే కాకుండా శాటిలైట్, రీమేక్ రైట్స్‌తో మరోరూ.6 కోట్ల వరకూ బిజినెస్ ఆఫర్‌తో 2018 బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా తెలుగు చిత్ర పరిశ్రమలో నిలిచిపోయింది.. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత ఉష ముల్పూరి ఈచిత్రానికి పనిచేసి 24 క్రాఫ్ట్

దర్శకుడు వెంకీకి నిర్మాత ఉష ముల్పూరి కారు బహుమతి



వాళ్లని సత్కరించుకున్నారు.. దర్శకుడు వెంకీ కుడుముల కు కారును బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, గతంలో మేము మా ఫ్యామిలీతో సినిమా చూసేవాళ్లమని, సినిమా తీయాలంటే హీరో , హీరోయిన్ , దర్శకుడు ఉంటే చాలు అనుకునేవాళ్లమన్నారు. కానీ మా ఐరా క్రియేషన్స్ ప్రారంభించాక తెలిసింది.. తెరమీద కన్పించేవారి వెనుక వందలాది శ్రామికుల కష్టం ఉంటుందని మా ఐరా క్రియేషన్స్‌లో ఛలో చిత్రం ప్రారంభ అయిన రోజునే మా ఛలో చిత్రం విజయం సాధిస్తే తప్పకుండా 24 క్రాఫ్ట్‌లోని ప్రతిఒక్కరిని మనం సత్కరించుకోవాలని నిర్ణయించుకు న్నామన్నారు. అందుకే ఇది మా చిరు సత్కారంగా అందరూ భావించి విచ్చేశారని అన్నారు. దర్శకుడు వెంకీ కుడుముల కథ చెప్పగానే అది మాకు నచ్చటం వెంటనే మేం ప్రొడక్షన్ స్టార్ట్ చేయటం జరిగిందన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా మా ఐరా క్రియేషన్స్ మొదలు పెట్టటానికి మా దర్శకుడు కారణం కావటమే కాకుండా మా బ్యానర్‌లో ఇంత మంచి చిత్రం దర్శకత్వం వహించినందకు కృతజ్ఞతగా కారును అందజేయటం జరిగిందన్నారు. మొదటిచిత్రంతో విజయ యాత్ర మొదలుపెట్టిన మా వెంకీ మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. . దర్శకుడ వెంకీ కుడుముల మాట్లాడుతూ, తన తల్లిదండ్రులు సినిమాకి వెళతాను అంటే డబ్బులిచ్చారు. నాగశౌర్య తల్లిదండ్రులు డబ్బులిచ్చిన సినిమా తీశారన్నారు. వారిరుణం ఏనాటికి మర్చిపోలేనని అన్నారు. ఈచిత్రం చేసే అవకాశం ఇవ్వటమే తనకు బహుమతి అన్నారు. ప్రేక్షకులు బ్లాక్‌బస్టర్ హిట్ చేయటం డబల్ గిఫ్ట్ అయితే, ఇపుడు తనకు కావరు ఇవ్వటం అనేది నేను జీవితంలో మర్చిపోలేని గిఫ్ట్‌గా ఫీలవుతున్నానని అన్నారు.



ఫెమినా బ్యూటీ అవార్డ్స్ వేడుకలో ఐశ్వర్యరాయ్

రుణాల్లో మోసం రూ.61వేల కోట్లు

ప్రభుత్వ బ్యాంకుల్లోనే ఎక్కువ 8670 కేసులు


న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: దేశంలో ఒక్క పంజాబ్‌నేషనల్ బ్యాంకులోనే కాదు ఇతర ప్రభుత్వరంగ బ్యాంకుల్లో సైతం ఇలాంటి అవినీతికేసులు ఉన్నట్లు రిజర్వు బ్యాంకు గణాంకాలే చెపుతున్నాయి. ఆర్‌టిఐ కార్య కర్త దాఖలుచేసిన ఫిర్యాదు ఆధారంగాచూస్తే ప్రభుత్వరంగ బ్యాంకులు మొత్తంగా 8670 రుణాల్లో మోసం చేసిన కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఇమిడిఉన్న మొత్తం విలువ రూ.61వేల కోట్లుగా ఉంది. గడచిన ఐదు ఆర్థికసంవత్సరాల్లో ఈ మొత్తం విలువైన అవినీతిజరిగిందని తేలింది. రుణాలు తీసుకున్న వ్యక్తి ఉద్దేశ్యపూర్వకంగా చెల్లింపులు ఎగవేస్తున్నట్లయితే రుణాలిచ్చిన బ్యాంకుకు తిరిగి చెల్లించలేని అశక్తతను వెల్లడించినపుడు ఈ రుణాలు ఎక్కువగా పేరుకుంటాయి. తద్వారా రుణాల చెల్లింపుల్లో సైతం మోసం ఎక్కువ చోటు చేసుకుంటున్నది. బ్యాంకింగ్ రంగం ఇప్పటికే రాని బాకీలపరంగా 149 బిలియన్ డాలర్లుఅంటే సుమారు ఎనిమిది లక్షల కోట్ల విలువైన భారతీయ కరెన్సీ రుణభారంతో మగ్గుతోంది. బ్యాంకురుణాల్లో మోసాలు ఇటీవలికాలంలో భారీ ఎత్తున పెరిగాయి. 176.34 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉంది. 2012-13ఒక్క సంవత్సరంలోనే 63.57 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు అంచనావేసింది. ఈ మొత్తంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు మొత్తం చేర్చలేదు. బ్యాంకుల్లో పంజాబ్‌నేషనల్ బ్యాంకు రెండో అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకుగా నిలిచింది. ఇద్దరు జూనియర్ అధికారులు ఒకే సింగిల్‌బ్రాంచ్‌లో రూ.11,400 కోట్ల రూపాయలను అక్రమలావాదేవీలు జరిపి కంపెనీలకు లబ్ధిచేకూర్చారంటే ఈ లావాదేవీల్లో వారికి ఎంతసొమ్ము ముట్టిందన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పిఎన్‌బి మోసంలో అత్యధికమొత్తం జ్యువెలర్ నీరవ్‌మోడీకి చెందినవే ఉన్నాయి. భారత్‌లోనే గతంలో ఎన్నడూ జరగనంతగా భారీ మోసం అవినీతి జరిగింది. ఆర్‌బిఐ ఈ అవినీతి వ్యవహారాలపై స్పందించకపోయినా గత ఏడాది జూన్‌లో వెల్లడించిన ఆర్థిక స్థిరత్వ నివేదికలో వీటిని ప్రస్తావించింది. ఆర్థికరంగంలో ప్రత్యేకించి బ్యాంకుల్లో జరుగుతున్న మోసాలు అత్యంత సమస్యాత్మకంగా మారాయని వెల్లడించింది. ఎక్కువ మొత్తం కేసులుభారీగా పేరుకుంటున్నట్లు తేల్చింది. అలాగే రుణాల రద్దుల్లో కూడా ప్రమాణాలు పాటించడంలేదన్నది సాక్ష్యాలున్నట్లు ఆర్‌బిఐ ఉటంకించింది. నిరంతర పర్యవేక్షణ లేకపోవడం, నగదు రాక, నగదు లాభాలు నిధుల బదలాయింపు, రెండుసార్లు ఫైనాన్స్‌చేయడం, సాధారణ రుణాలపై సుపరిపాలన అంశాలు బ్యాంకింగ్ రంగాన్ని ఎక్కువ సతమతం చేస్తున్నాయి. ఒకదశలో ఆర్‌బిఐ భారతీయ బ్యాంకులు మొత్తం రాని బాకీలను ప్రకటించడంపట్ల సంతృప్తి వ్యక్తంచేసింది.



అలాగే వాటి రికవరీలను కూడా వేగవంతంచేయాలని ఆదేశించింది. మోసపూరిత కేసులు, నిరర్థక ఆస్తులను దాచిపెట్టడంపై ఆర్‌బిఐ తీవ్ర హెచ్చరికలు సైతంచేసింది. ఇలాంటి బకాయిలు, మోసపూరిత రునాలపై మొత్తం సమాచారాన్ని బహిరంగ పరచాలని కూడా కొందరునిపుణులు ఆర్‌బిఐని సూచిస్తున్నారు. అయితే న్యాయపరమైన సమస్యల కారణంగా వ్యక్తిగత కేసులను బహిరంగపరచలేమని ఆర్‌బిఐ గతంలోనే వెల్లడించింది. లక్షరూపాయల కుపైబడిన రుణాల మొత్తాలు మాత్రమే ఆర్‌బిఐ కి బ్యాంకులు నివేదించడం వల్లకొన్ని రుణాలు ఆర్‌బిఐ దృష్టికిసైతం రావడంలేదు. ఆర్‌టిఐ కింద దాఖలు చేసిన దరఖాస్తుకు మొత్తం21ప్రభుత్వరంగ బ్యాంకుల్లో 20 బ్యాంకుల నుంచి మాత్రమే సమాచారం అందింది. వీటిలో సమగ్రవివరణలు కేవలం 15 మాత్రమే అందాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు అన్నింటికంటే అగ్రస్థానంలో ఉంది. 389 కేసులు మొత్తం 6562కోట్ల రూపాయలు రాబట్టాల్సి ఉంది. ఆ తర్వాత బ్యాంక్ ఆఫ్ బరోడా 389 కేసుల్లో 4473 కేసులు రికవరీ చేయాల్సి ఉంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా మూడోస్థానంలో ఉంది. 231 కేసులు 4050 కోట్లు రికవరీ చేయాల్సి ఉంది. భారత్ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ కూడా 1069 రుణాల్లో మోసం కేసులు ఉన్నాయని చెపుతూ వాటిలో ఉన్న విలువలు మాత్రం వెల్లడించకుండా దాటవేసింది. ఈ దుర్గతి నుంచి బ్యాంకులను బైటవేసేందుకు ప్రభుత్వం గత ఏడాదే 32 బిలియన్ డాలర్ల బెయిల్ ఔట్ ప్యాకేజిని ప్రకటించింది. ఆర్థికవేత్తలు, క్రెడిట్ రేటింగ్ సంస్థలు ఇప్పటికే బ్యాంకింగ్ రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళుతోందని హెచ్చరించారు. ఇప్పటికే మాల్యా, లలిత్‌మోడీ, కేతన్ పరేఖ్, జిగ్నేష్‌షా ఉదంతం తాజాగా నీరవ్ మోడీ ఉదంతాలు మార్కెట్లను కుదిపేస్తున్నాయి.

నీరవ్ సెగతో బ్యాంక్ ఆఫ్ బరోడా షేర్ల పతనం

ముంబై, ఫిబ్రవరి 16: ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ, ఆభరణ వర్తక లిస్టెడ్ సంస్థ గీతాంజలి జెమ్స్‌కు సంబంధించిన ఖాతాల ఎక్స్‌పోజర్ రూ.450కోట్ల లోపే ఉంటుందని బ్యాంకు ఆఫ్ బరోడా (బిఒబి) తాజాగా వెల్లడించింది. ఇప్పటికే పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి)



ముంబై బ్రాంచీ ద్వారా జరిగిన 177కోట్ల డాలర్ల (సుమారు రూ.11,400 కోట్లు) కుంభకోణంలో ప్రమేయమున్న లిస్టెడ్ సంస్థలన్నిటిపైనా సెబి కన్నేయగా, బ్యాంకులపై రిజర్వ్‌బ్యాంకు దృష్టిసారించింది. దేశీయ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇది అతిపెద్ద ఫ్రాడ్‌గా నిలవడంతో దీనితో సంబంధమున్న కంపెనీలు, బ్యాంకింగ్ కౌంటర్లలో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగుతున్నాయి. ఇప్పటికే పిఎన్‌బి, గీతాంజలి జెమ్స్ పతన బాటన సాగుతుండగా బిఒబికి సైతం ఈ సెగ తగులుతోంది. ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో బిఓబి 4.4శాతం పతనమై రూ.152 వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.151 దిగువకు చేరింది. మరోపక్క పిఎన్‌బి రూ.120.6 వద్ద 52వారాల కనిష్టాన్ని తాకగా, గీతాంజలి జెమ్స్ 20శాతం కుప్పకూలింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
జెఅండ్‌కెబ్యాంకు	69.40	0.51
బ్రిటానియా	4777.65	0.40
ఎసిసి	1648.20	1.67
అంబుజాసిమెంట్స్	257.25	1.52
లూపిన్	824.00	0.23
టిసిఎస్	2931.00	0.18
క్రిసిల్	1998.00	0.10
ఇండిగో	1265.15	0.16
ఇన్ఫోసిస్	1124.85	0.96
ఆంధ్రాబ్యాంకు	47.00	0.00
బయోకాన్	607.10	0.90

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

జిందాల్‌స్టీల్	251.70	-5.22
మదర్‌సన్‌సుమి	326.00	-4.59
సిండికేట్‌బ్యాంకు	59.65	-2.77
అపోలోటైర్స్	261.40	-4.16
డిఎల్ఎఫ్	225.20	-2.60
బాటాఇండియా	700.65	-2.55
టెక్‌మహీంద్రా	584.60	-3.44
కోరమండల్	516.15	-2.32
ఎన్ఎండిసి	130.80	-3.04
అదానీపవర్	32.30	-2.27
జిడిఎల్	195.50	-3.27

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	70
డ్రెస్స్‌డ్	(Dressed)	92
విత్ స్కిన్	(with skin)	133
స్కిన్‌లెస్	(Skinless)	152

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (17 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	391	Hyderabad
(రిటైల్ ధర రూ.4.50	(Retail Price Rs.4.50)	
విజయవాడ	395	Vijayawada
గోదావరి	395	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	393	Warangal
చిత్తూరు	408	Chittoor
చెన్నై	415	Chennai
ముంబయి	435	Mumbai
న్యూఢిల్లీ	440	New Delhi
కోల్‌కతా	432	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	16 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31120	30790
22 క్యారెట్లు (10గ్రా)99.5	29240	28910
వెండి .999 (కేజి)	41856	41547
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31100	30750
22 క్యారెట్లు (10గ్రా)99.5	29220	28870
వెండి .999 (కేజి)	41839	41532
చెన్నయ్		
24 క్యారెట్లు10గ్రా)	31130	30770
22 క్యారెట్లు	29250	28890
వెండి బార్ (కేజి)	41844	41566
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	31170	30810
22 క్యారెట్లు (10గ్రా)	29290	28930
వెండి (కేజి)	41874	41570
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31130	30770
22 క్యారెట్లు (10గ్రా)99.5	29250	28890
వెండి .999 (కేజి)	41856	41547
విశాఖపట్నం		
24 క్యారెట్లు10గ్రా)	31130	30770
22 క్యారెట్లు	29250	28890
వెండి బార్ (కేజి)	41856	41547

మోసం రూ.11వేల కోట్లు...బీమా రూ.2 కోట్లు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరిగిన రూ.11వేలకోట్ల భారీ కుంభకోణం బ్యాంకింగ్ రంగంలోనే సంచలనం సృష్టిస్తోంది. బ్యాంకుల్లో ఉద్యోగుల ద్వారా ఏదైనా మోసం జరిగితే బీమా వచ్చేలా పిఎన్‌బి చేసింది. కానీ ఆ బీమా ఎంతో తెలుసా? కేవలం రూ.2కోట్లు మాత్రమే. అంటే రూ.11వేల కోట్ల మోసం జరిగితే, అందుకు బీమా కింద బ్యాంకుకు వచ్చేది రూ.2కోట్లే! అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు నష్టపరిహార బీమా పాలసీ కింద వాణిజ్య, బిల్ డిస్కౌంటింగ్, సైబర్ బీమా కింద ప్రత్యేకంగా ఈ సదుపాయాన్ని తీసుకున్నాయి. కానీ పిఎన్‌బి మాత్రం అలా చేయలేదు. ఈ బీమాను మూడు ప్రభుత్వ రంగ ఇన్సూరెన్స్ కంపెనీలు ఇస్తున్నాయి. యునైటెడ్ ఇండియా అధికారి చెప్పిన వివరాల ప్రకారం, పిఎన్‌బి బ్యాంకర్ నష్టపరిహార పాలసీ కింద రూ.5కోట్ల ప్రీమియంను చెల్లిస్తోంది. ఈ పాలసీ మొత్తం బీమాను కల్పించదు. ఆస్తి నష్టం, అగ్నిప్రమాదం, దోపిడీ, మోసాల కింద ఈ బీమా నిర్దిష్ట పరిమితులను మాత్రమే కవర్ చేస్తోంది. అలా పిఎన్‌బి ఉద్యోగులు ఏదైనా మోసానికి పాల్పడితే వచ్చే బీమా రూ.కోట్లు మాత్రమేనట. పిఎన్‌బిలో మోసం 2011 నుంచి జరుగుతోందని వాళ్లే చెబుతున్నారు. కానీ పిఎన్‌బి మేం బీమాను రెండేళ్ల నుంచి మాత్రమే అందిస్తున్నట్లు ఆ అధికారి తెలిపారు. పిఎన్‌బిలోని ఒబ్రాంచీలో రూ.11,400 కోట్ల మోసపూరిత లావాదేవీలు జరిగిన విషయం తెలిసిందే. కొంత మంది ఖాతాదారులకు లబ్ధి చేకూర్చేందుకు తమ సిబ్బంది తప్పుడు లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్‌ఒయు)ల ద్వారా కుట్ర పన్నినట్లు పిఎన్‌బి చెప్పింది. ఈ ఎల్‌ఒయుని చూపించి విదేశాల్లో భారతీయ బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చు. అలా ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అలహాబాద్ తదితర 30బ్యాంకుల నుంచి రుణాలు పొందినట్లు తేలింది. పిఎన్‌బి మధ్యవర్తిగా ఉండి రుణాలు ఇప్పించిన బ్యాంకులన్నింటికీ రూ.11వేలకోట్ల మొత్తాన్ని పంజాబ్‌నేషనల్ బ్యాంకే చెల్లించాలని ఆర్‌బిఐ ఆదేశించినట్లు తెలుస్తోంది.

ముఖేష్ అంబానీతో నీరవ్ మోడీకి లింకులు


ముంబై, ఫిబ్రవరి 16: ఆయన పేరుకి డైమండ్ కింగ్. పెద్ద పెద్ద షోరూంలతో కోట్లలో వ్యాపారం చేస్తున్నారు. కానీ ప్రజల సొమ్మును మాత్రం పీల్చుకుతిన్నారు. అసలు విషయం బయటికి వచ్చేసరికి విడిచిపోయారు. ఆయనే ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.11,400కోట్లమేర కన్నంవేసి, నాకేం సంబంధం లేదన్నట్లు న్యూయార్క్ వెళ్లిపోయారు. కుంభకోణం బయటికి వచ్చేసరికి, ఆయన విదేశాల్లో ఉన్నారు. ఈఅవినీతి తిమింగలానికి అత్యంత ధనవంతుడు ముఖేష్ అంబానీకి సంబంధాలున్నట్లు తెలిసింది. బిలీనియర్‌అంబానీ బ్రదర్ల మేనకోడలు ఇషితా సల్గాంకర్, నీరవ్‌మోడీ తమ్ముడు నిరాష్ మోడీని పెళ్లి చేసుకుంది. ఇలా ఈ రెండు కుటుంబాలకు సంబంధం ఏర్పడింది. నిషాల్, ఇషీతా పెద్దల సమక్షంలో లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరి వివాహం అంగరంగ వైభవంగా 2016లో గోవాలో జరిగింది. ప్రముఖ వ్యాపారవేత్తల నుంచి బాలీవుడ్ స్టార్ల వరకు అందరూ ఈ వివాహ వేడుకకు హాజరయ్యారు. వీరి ప్రీ-వెడ్డింగ్ పార్టీని ముఖేష్ అంబానీనే స్వయంగా చేశారు. బంకింగ్‌హామ్ ప్యాలెస్ తర్వాత ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాపర్టీ ముంబై యాంటిలియా హౌస్‌లో వీరి ప్రీ-వెడ్డింగ్ పార్టీ జరిగింది. ఇషితా ప్రముఖ గోవా పారిశ్రామిక వేత్త దత్రాజ్ సల్గాంకర్ కుమార్తె కావడం విశేషం. అంబానీ కుటుంబానికి, దత్రాజ్ కుటుంబానికి మంచి సన్నిహిత సంబంధాలున్నాయి. అంబానీ చెల్లెలు దీప్తి సల్గాంకర్‌ను



దత్రాజ్ పెళ్లి చేసుకున్నారు. నీరవ్‌మోడీ తమ్ముడు నిషాల్ మోడి కూడా తన మేనమామ మెహల్ చోక్సి నేతృత్వంలో డైమాండ్ వ్యాపారమే నిర్వహిస్తున్నారు. గీతాంజలి జెమ్స్‌కు మెహల్ చోక్సి యజమాని. నిషాల్ ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, పారాగన్ జ్యుయెల్లరీ ఎల్ఎల్‌పీ, పారగన్ మెర్కం డైజింగ్ ఎల్ఎల్‌పి, పంచజన్యడైమాండ్స్ ఎల్ఎల్‌పి ఇవన్నీ నీరవ్‌మోడీ డిజైన్‌పార్టనర్లుగా ఉన్నారు.

దేశవ్యాప్తంగా గీతాంజలిపై ఇడి సోదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ కుంభకోణానికి పాల్పడినసెలబ్రిటీ వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ ఆస్తులు, షోరూంలు, ఆఫీసులపై దాడులు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ రావిర్యాలలో ఉన్న జెమ్స్‌పార్క్‌పై ఈడీదాడులు నిర్వహిస్తోంది. నీరవ్ మోడీకి చెందిన గీతాంజలి జెమ్స్ షోరూంల్లో కూడా దాడు లు జరుగుతున్నాయి. ఇప్పటికే గీతాంజలి జెమ్స్ యజమాని మెహిల్‌పై ఈడీ పిఎంఎల్ఎ కేసును నమోదుచేసింది. పంజాబ్‌నేషనల్ బ్యాంకు కుంభకోణంలో మెహిల్‌ను నిందితుడిగా ఈడీ పేర్కొంది. ఆయన ఇంట్లో, ఆఫీసుల్లో కూడా సోదాలు నిర్వహిస్తోంది. గత దశాబ్దకాలంగా గీతాంజలి జెమ్స్ షోరూంలు ఉన్నాయి. ఈ దాడుల్లో పలు కీలక డాక్యుమెంట్లను ఈడీ స్వాధీనం చేసు కుంది. హైదరాబాద్, సూరత్‌లలో నీరవ్ మోడీకి డైమాండ్ తయారీ కేంద్రాలున్నాయి. హైదరాబాద్ రావిర్యాల సెజ్‌లో ఆయనకు అప్పటి ప్రభుత్వం భూకేటాయింపులు చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న నీరవ్ మోడీ షోరూంపై ఈడీదాడులు నిర్వహిస్తోంది. ఆయన జ్యుయెల్లరీ షోరూంలను సైతం సీజ్ చేస్తోంది. కాగా, గీతాంజలి జెమ్స్‌కు దేశ వ్యాప్తంగా విఐపిలు కస్టమర్లుగా ఉన్నారు. బ్యాంకు అధికారులతో కుమ్మక్కై నీరవ్‌మోడీ దాదాపు రూ.11,400కోట్ల కుంభకోణానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చే కొన్ని రోజుల ముందే ఆయన విదేశా లకు చెక్కేశారు. తమ బ్యాంకులో భారీ మొత్తంలో మోసపూరిత లావాదేవీలు చోటు చేసుకున్నాయంటూ బుధవారం పిఎన్‌బి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈకుంభకోణానికి, నీరవ్‌మోడీకి సంబంధమున్నట్లు ఆరోపించింది. దీంతో ఈ అవినీతి తిమింగలాన్ని పట్టుకోవడం కోసం ఈడీ, సిబిఐరంగంలోకి దిగాయి. కానీ అప్పటికే ఆయన దేశం విడిచిపారిపోయారు. ప్రస్తు



తం నీరవ్‌మోడీ న్యూయార్క్‌లోనే ఉన్నట్లు అధికారులు ట్రేస్ చేశారు. ఈ కుంభకోణానికి పాల్పడిన ఎవరినీ ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని బ్యాంకు నిన్నటి సమావేశంలో హెచ్చరించింది. కుంభకోణం వెలుగులోకి రాగానే పిఎన్‌బి షేరు భారీగా పడి పోయింది. ఈ బ్యాంకు ఇన్వెస్టర్లు దాదాపు రూ.8000కోట్ల సంపదను పోగొట్టుకున్నారు. మరోవైపు గీతాంజలి జెమ్స్ షేర్లు కూడా భారీగా పతనమవుతున్నాయి.మొత్తం 12జాతీయ బ్యాంకు లను నీరవ్ ముంచినట్లు కాంగ్రెస్ ఆరోపించింది.

ఫ్లిప్‌కార్ట్‌లో 40శాతం వాటాకు వాల్‌మార్ట్ డీల్!

ముంబయి,ఫిబ్రవరి 16: అంతర్జాతీయ వ్యాపారసంస్థ వాల్‌మార్ట్ ఇంక్ దేశీయంగా అగ్రస్థానంలో ఉన్న ఫ్లిప్‌కార్ట్‌లో 40శాతం వాటా కొనుగోలుకు ముందుకువచ్చింది. ఇందుకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయి. దీనితో అమెజాన్‌కు దేశీయంగా గట్టిపోటీతోపాటు మెగాసవాల్ ఎదురవుతుందని నిపుణులు చెపుతున్నారు. అమెజాన్ డాట్‌కామ్ ఇపుడు దేశం లోనే అతిపెద్ద ఇ-కామర్స్‌సంస్థగా ఎదిగింది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న భారత్‌లో ఇపుడిపుడే ఇ-కామర్స్‌సంస్థలకు భారీ పోటీ ఎదురవుతోంది. విదేశాలకు సంబంధించిన భారీ కొనుగోలుడీల్‌పరంగా చూస్తే అమెరికా రిటైలర్ కొత్తకొత్త సంస్థల్లో వాటాలను కొనుగోలుచేయాలని నిర్ణయించింది. భారత్ మార్కెట్‌లో తన వాటాను మరింత పెంచుకునేదిశగా కసరత్తులు ముమ్మరంచేసింది. వచ్చేవారిలో ఈడీల్‌కు సంబంధించి పూర్తి స్పష్టత వస్తుందని అంచనా. అయితే ఇరువైపులా ఇపుడే ఏమీచెప్పలేమన్న సమాధానాలిచ్చారు. ఫ్లిప్‌కార్ట్ విలువలు 12 బిలియన్ డాలర్లుగా అంచనా వేసారు. జపాన్ సాఫ్ట్‌బ్యాంక్‌గ్రూప్ కార్ప్స్ విజన్ ఫండ్‌నుంచి 2.5 బిలియన్ డాలర్లు వెచ్చించి ఐదోవంతు వాటాలను కొనుగోలుచేసింది. ఫ్లిప్‌కార్ట్‌లో అమెరికా హెడ్జ్‌ఫండ్ టైగర్‌గ్లోబల్ మేనేజ్‌మెంట్,చైనా టెన్సెంట్ హోల్డింగ్స్ ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ ఇబే ఇంక్, సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కార్ప్ కూడా వీటిలో భాగస్వాములుగా ఉన్నాయి.

కుంభకోణం నిందితుల పాస్‌పోర్టులు నిలిపివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: పిఎన్‌బి మెగా స్కాంలో ప్రధాన నిందితుడు నీరవ్ మోడీపై చర్యల్లో భాగంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మోడీ, ఆయన వ్యాపార భాగస్వామి, గీతాంజలి ప్రమోటర్ మాహుల్ చోక్సి పాస్‌పోర్టులను కేంద్రం నిలిపివేసింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన పాస్‌పోర్టు జారీ కార్యాలయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విజ్ఞప్తి మేరకు వారి పాస్‌పోర్టులను నాలుగు వారాల పాటు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింద. ఈ మేరకు ఇంటర్‌పోల్ కూడా నోటీసులు జారీచేసింది. అలాగే వారి పాస్‌పోర్టులను ఎందుకు రద్దు చేయకూడదో వారంలోపు స్పందించాల్సిందిగా కోరింది. నిర్దేశించిన గడువులోపు నిందితులు స్పందించకపోతే, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పాస్‌పోర్టులను పూర్తిగా స్వాధీనం చేసుకోనుంది. అయితే నీరవ్ మోడీ మరికొన్ని దేశాల్లో పౌరసత్వం,శాశ్వ నివాస హోదాను కలిగి ఉండవచ్చని కొన్ని నివేదికల ద్వారా తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వ్యాపరం నిర్వహిస్తున్న మోడీ అమెరికాలో ఎక్కువ సమయం గుడుపుతాడనీ, అతనికి బెల్జియం పాస్‌పోర్ట్ కూడా ఉందని తెలుస్తోంది. అంతేకాకుండా తరచుగా ఇండియాకు వచ్చే మోడీ గతరెండేళ్లుగా ఇండియాకు రావడం బాగా తగ్గించేశాడంటూ కీలక సమాచారాన్ని ఉటంకిస్తూ ఒక ఆంగ్ల పత్రిక రిపోర్టు చేసింది. సన్నిహితులకు మాత్రం ఫోన్లద్వారా నిరంతరం అందుబాటులో ఉండేవాడన నివేదించింది. మరోవైపు దేశవ్యాప్తంగా సంచలనం రేపిన రూ.11,400కోట్ల అతిభారీ కుంభకోణంలో ఈడీ



అధికారుల దాడులు కొనసాగనున్నాయి. నీరవ్ మోడీకి చెందిన మరో 50 సంస్థలపై దాడులు నిర్వహిస్తామని అధికారులు తాజాగా ప్రకటించారు. కాగా మనీలాండరింగ్ ఆరోపణలతో ఇప్పటికే నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీకి ఈడీ సమన్లు జారీ చేసింది. వీటిపై వారంలోగా స్పందించాలని ఆదేశం చింది. పాస్‌పోర్టు చట్టం 1967 సెక్షన్ 10 (3)(సి) కింద వారి పాస్‌పోర్టులను రద్దు చేస్తామని హెచ్చరించింది.

మరో 8మంది అధికారులపై వేటు

పిఎన్‌బి స్కాంలో తాజాగా మరో ఎనిమిది మంది అధికారులపై వేటు పడింది. అనుమానిత లావాదేవీలు జరిపారన్న ఆరోపణలతో ఒక జనరల్ మేనేజర్ సహా ఎనిమిది మందిని సస్పెండ్ చేసినట్లు ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. దీంతో ఈ మెగా స్కాంలో మొత్తం సస్పెండ్ అయిన పిఎన్‌బి అధికారుల సంఖ్య 18కి చేరింది. ఆర్‌బిఐ ఆదేశాల ప్రకారం మార్చి 31నాటికి ఇతర బ్యాంకుల పూర్తి బకాయిలను చెల్లించాల్సిన నేపథ్యంలో అంతర్గత వనరుల ద్వారా నిధులు సమకూరుస్తామని కూడా ఆ అధికారి తెలిపారు. మరిన్ని వివరాలను వెల్లడించేందుకు సంబంధిత 36 అకౌంట్ ఖాతాలపై దర్యాప్తు చేయనుం దని తెలిపారు. దర్యాప్తు నివేదిక ఆధారంగా ఎల్‌వోయు (బ్యాంకింగ్ పరిభాషల్లో ఎల్‌వోయు అనేది ఇరత బ్యాంకుల శాఖలకు ఒక బ్యాంకు జారీచేసే ఒక హామీ. ఈఎల్‌ఒయు ద్వారా విదేశీ బ్యాంకులు రుణగ్రహీతలకు రుణాలను అందిస్తాయి) కింద క్రెడిట్ అయిన నిధులను పూర్తిగా చెల్లిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్రం పిఎన్‌బికి రూ.5,473 కోట్లను ప్రకటించినట్లు చెప్పారు.

నీరవ్ మోడీకి ఇడి సమన్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: పంజాబ్ నేషనల్ బ్యాంకులో భారీ మొత్తంలో కుంభకోణానికి పాల్పడిన డైమాండ్ కింగ్ నీరవ్ మోడీ ప్రస్తుతం న్యూయార్క్‌లో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. ఈయనపై ప్రస్తుతం సిబిఐ, ఈడీ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తున్నాయి. సిబిఐ ఇంటర్‌పోల్‌ను సంప్రదించగా, ఈడీ, నీరవ్ మోడీకి సమన్లనుజారీచేసింది. నీరవ్‌మోడీతో పాటు మెహల్ చౌక్సికి సమన్లు జారీచేస్తున్నట్లు ఈడీ పేర్కొంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద వీరికి సమన్లు జారీచేసినట్లు తెలిపింది. అంతేకాకుండా వారంలోపల వీరిని తమ ముందు హాజరవాలని ఆదేశించింది. ప్రస్తుతం నీరవ్‌మోడీ న్యూయార్క్‌లో తనలగ్జరీ జ్యుయెల్లరీ స్టోర్‌కు దగ్గర్లో జెడబ్ల్యూ మారియట్ ఎస్సెక్స్ హౌజ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. నీరవ్ పాస్‌పోర్టును కూడా ప్రభుత్వం నాలుగు వారాలపాటు రద్దు చేసింది. అయితే నీరవ్ మోడీ వార్త కేవలం భారత్‌లోనే హల్‌చల్ చేస్తుందని, ఆయన మాత్రం న్యూయార్క్‌లో హ్యాపీగా ఉన్నారు కదా అంటూ? ఓ ఉద్యోగి ప్రశ్నించారు. పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.11,400వేల



కోట్ల స్కాం చేసిన నీరవ్‌మోడీ జనవరి 1నే దేశం విడిచిపారిపోయారు. జనవరి23న జరిగిన దోవోసు సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం నీరవ్‌మోడీ, ఆయన భార్య ఇద్దరూ బయటికి వెళ్లారని, కేవలం పిల్లలు మాత్రమే ఇంట్లో ఉన్నారని అపార్ట్‌మెంట్ సిబ్బంది చెప్పారు. మరోవైపు నీరవ్‌మోడీ, గీతాంజలి జెమ్స్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న జ్యుయెల్లరీ షోరూంలు, ఆఫీసులలో ఈడీ తనిఖీలు చేస్తోంది. ఈ కేసులో భాగంగానే రూ.5100కోట్ల విలువైన బంగారం, వజ్రాలు వంటి కీలక ఆస్తులను ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ స్కాంలో భాగమున్నట్లు అనుమానిస్తున్న మరో ఎనిమిది మంది ఉద్యోగులను బ్యాంకు సస్పెండ్ చేసింది. మొత్తం 18 ఉద్యోగులపై పిఎన్‌బి వేటు వేసింది. అయితే నీరవ్‌మోడీ కేసు వల్ల పిఎన్‌బి రీకేపిటలైజేషన్ ప్లాన్‌లో ఎలాంటి మార్పు ఉండదని ఆర్థికమంత్రిత్వశాఖ వర్గాలు చెప్పాయి. గీతాంజలి జెమ్స్‌తో లింక్ అయి ఉన్న 36 సంస్థలపై విచారణ చేపట్టనున్నట్లు తెలిపాయి. మరోవైపు పిఎన్‌బి బ్యాంకు షేర్లు వరుసగా మూడో రోజు భారీగా నష్టపోతున్నాయి. 52వారాల కనిష్టస్థాయికి ఈ షేర్లు పడిపోయాయి.

మార్కెట్లలో ఆసాంతం ఊగిసలాట

చివరి నిమిషం అమ్మకాలతో నష్టాలు

ముంబై, ఫిబ్రవరి 16: రెండు రోజుల క్రితం నమోదైన ట్రేడింగ్‌ను పోలి దేశీయ స్టాక్ మార్కెట్లు చివరికి నష్టాలతో ముగిశాయి. మొదట డబుల్ సెంచరీ సాధించిన సెన్సెక్స్ చివర్లో పెరిగిన అమ్మకాలతో ఒకదశలో 300పాయింట్లకుపైగా పతనమైంది. 34,508వద్ద గరిష్టాన్నీ, 33,957వద్ద కనిష్టాన్నీ తాకింది. చివరికి 287పాయింట్లు కోల్పోయి 34,010 వద్ద నిలిచింది. ఇక నిఫ్టీ సైతం 10,613 -10,434 పాయింట్ల మధ్య ఊగిసలాడింది. చివరికి 93పాయింట్లు తిరోగమించి 10,452వద్ద స్థిరపడింది. ఎన్‌ఎస్‌ఇలో అన్నిరంగాలూ నష్టపోగా, పిఎస్‌యుబ్యాంక్స్, ఆటో, మెటల్, రియల్టీ 2.5-1 శాతం మధయ పతనమయ్యాయి. నిఫ్టీ దిగ్గజాలలో ఐషర్, ఐబీ హౌసింగ్, టెక్ మహీంద్రా, ఎస్‌బిఐ, ఎస్‌బ్యాంకు, భారతీ, ఐసిఐసిఐబ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బిపిసిఎల్, మారుతి సుజుకి 3-2 శాతం మధ్యక్షీణించాయి. అయితే అంబుజా సిమెంట్స్, కొటక్ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్, సిప్లా, లూపిన్ 1.2-0.6శాతం మధకచ బలపడ్డాయి. మార్కెట్ల బాటలో చిన్న



షేర్లలోనూ అమ్మకాలు పెరిగాయి. బిఎస్‌ఇలో మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు 1.2శాతం చొప్పున బలహీనపడ్డాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 2095నష్టపోగా, 709మాత్రమే లాభాలతో ముగిశాయి. అమెరికా బాండ్ల ఈల్డ్స్ నాలుగేళ్ల గరిష్టం 2.92శాతానికి చేరిన నేపథ్యంలో గత కొద్ది రోజులుగా దేశీయ స్టాక్స్‌లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) అమ్మకాలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. ఈ బాటలో గురువారం నగదు విభాగంలో ఎఫ్‌పిఐలు రూ.240కోట్ల విలువైన స్టాక్స్ విక్రయించగా, దేశీయ ఫండ్స్(డిఐఐలు) రూ.50కోట్లను ఇన్వెస్ట్ చేశాయి. కాగా, బుధవారం ఎఫ్‌పిఐలు రూ.729కోట్లు, డీఐఐలు రూ.152కోట్ల చొప్పున పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. సోమవారం మాత్రం ఎఫ్‌పిఐలు రూ.814కోట్ల విలువైన స్టాక్స్ విక్రయించగా, డిఐఐలు దాదాపు రూ.1343 కోట్లను ఇన్వెస్ట్ చేశాయి.

పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎల్‌ఒయులకు ఎస్‌బిఐ రూ.1360 కోట్లు చెల్లింపు

ముంబయి, ఫిబ్రవరి 16: నీరవ్‌మోడీ లావాదేవీలతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా భారతీయ బ్యాంకింగ్ దిగ్గజం మాత్రం పంజాబ్‌నేషనల్ బ్యాంకు జారీచేసిన ఎల్‌ఒయులకు సంబంధించి 1360 కోట్లు చెల్లించినట్లు తేలింది. అయితేనీరవ్‌మోడీ లావాదేవీలతో ప్రత్యక్ష సంబంధం ఎంతమాత్రం లేదని స్పష్టంచేసింది. పంజాబ్‌నేషనల్ బ్యాంకు జారీచేసిన ఎల్‌ఒయుల ఆధారంగా మోడీ సంస్థలకు చెల్లింపులు జరిపినట్లు వెల్లడించింది. పిఎన్‌బిపరంగా గీతాంజలి జెమ్స్‌కు సైతం ఈ ఎల్‌ఒయుల్లో ప్రమేయంఉందని స్పష్టంచేసింది. నీరవ్‌మోడీ మేనమామ మెహుల్‌చోక్సి ఈ దుకాణాలు నడుపుతున్నారు. గీతాంజలికి సంబంధించి తామిచ్చింది తక్కువేనని అయినా తమకు ఆందోళనపడాల్సి ఇందలేదని ఎస్‌బిఐ ఛైర్మన్ రజనీష్‌కుమార్ వెల్లతడించారు. బ్యాంకుపరంగా మొత్తం జ్యుయెలరీ రంగానికి మొత్తం అడ్వాన్సుల్లో ఒకటిశాతం మాత్రమే ఉందని, దేశీయంగా



రుణాల మొత్తం రూ.16 లక్షల కోట్లు ఉంటే జెమ్స్ జ్యుయెలరీ రంగానికి తక్కువ మొత్తం ఈంటే రూ.13వేల కోట్లకంటే తక్కువే ఇచ్చామని రజనీష్ వెల్లడించారు. జెమ్స్‌జ్యుయెలరీ రంగానికి రుణాలివ్వడంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. ప్రత్యేకించి ఉద్యోగుల రొటేషన్ విధినిర్వహణ మేలు చేస్తోందన్నారు. ఏ ఒక్క ఉద్యోగిని ప్రస్తుతం ఉన్నస్థానంలో మూడేళ్లకు మించి ఉంచడంలేదన్నారు. కొన్ని సునిశిత విభాగాలను తాము స్వయంగా పర్యవేక్షిస్తామని అన్నారు. స్విఫ్ట్ వ్యవస్థతోపాటు కోర్‌బ్యాంకింగ్ వ్యవస్థలు ఎస్‌బిఐలో సమీకృతంగా నడుస్తాయన్నారు. యాక్సిస్ బ్యాంకుకు సంబంధించి వారు ఇతర బ్యాంకులకు అమ్మేసి ఉండవచ్చని, అయితే ఏబ్యాంకుకు విక్రయించినా ఎల్‌ఒయు జారీ చేసిన బ్యాంకుదే ప్రధాన బాధ్యతుంటుందని అన్నారు.

కావేరి జలాలపై 4 రాష్ట్రాలకు వాక్కులు

బ్రిటిష్ కాలంనాటి వివాదానికి 'సుప్రీం' పరిష్కారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: కావేరిజలాల తీర్పుపై అటు తమిళనాడు అసంతృప్తి, కర్నాటక ప్రభుత్వాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. కేరళ రాష్ట్రానికి 30 టిఎంసిలు, పుదుచ్చేరికి సైతం పాతవాటానే కేటాయించిన సుప్రీం తీర్పు 15ఏళ్లపాటు కొనసాగుతుంది. ఇదరలో అసలు ఈ కావేరి వివాదం ఈనాటిది కాదని తెలుస్తోంది. బ్రిటిష్ కాలంలోనే అంటే 1911లోనే ఈ వివాదం రాజుకుంది. మైసూర్ రాజు అప్పట్లో మద్రాస్‌ప్రెసిడెన్సీ నుంచి ఏ ప్రాజెక్టులు కట్టాలన్నా ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉండేది. అప్పటినుంచే ఈ వివాదం ప్రారంభం అయింది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 1956లో కర్నాటక ప్రభుత్వం 1925లో జరిగిన ఒప్పందంప్రకారం 50 ఏళ్లపాటు దీజలాలు దక్కుతాయని వాదించింది. 1991లో ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసారు. 2007లో కావేరి జలాల వాటాలను నాలుగు రాష్ట్రాలకు వెల్లడించింది. కావేరి బేసిన్‌లో 419 టిఎంసిల జలాలు తమిళనాడు, 270 టిఎంసిలు కర్నాటక, 30 టిఎంసిలు కేరళ, ఏడు టిఎంసిలు పుదుచ్చేరికు కేటాయించింది. ఈకేటాయింపులపై అన్నివైపులనుండి తీవ్ర నిరసన వ్యక్తం అవుతూ తీర్పుపై అప్పీళ్లు దాఖలు చేసారు. దశాబ్దాలతరబడి ఈ లిటిగేషన్ కొనసాగిందన్నది స్పష్టం అవుతోంది. తాగునీటికోసంకూడా కేరళ, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి రాష్ట్రంలో కూడా వ్యవసాయ ప్రయోజనాలకు ఉపయోగ



పడుతున్నందున కావేరి జలాలపై నాలుగు రాష్ట్రాలు పోరు కొనసాగుతూనే వచ్చింది. కావేరి వాస్తవానికి కర్ణాటకలోని కొడగు ప్రాంతంలోని వస్తోంది. 50శాతం నదిబేసిన్ తమిళనాడులోనే ఉంది. చిన్న చిన్న ఉపనదులు కేరళ, పుదుచ్చేరిలకు వెళుతున్నాయి. కర్నాటక, తమిళనాడు ఈ రెండు రాష్ట్రాలకే ఎక్కువ వాటా కేటాయింపులు జరుగుతున్నాయి. శుక్రవారం వెలువడిన తీర్పు ఏ ఒక్క రాష్ట్రానికి వ్యతిరేకం కాదని, సుప్రీం కోర్టు కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరించి కేటాయింపులు చేసిందని నిపుణులు అంచనావేస్తున్నారు. కావేరీమేనేజ్‌మెంట్ బోర్డు, కావేరి నదిజలాల క్రమబద్ధీకరణ అథారిటీని ఏర్పాటుచేయక పోవడంపై కేంద్రాన్నిసైతం సుప్రీం ప్రశ్నలు వేసింది. అలాగే నదిజలాల వివాదాన్ని పరిష్కారం చకపోవడంపై కూడా సుప్రీంకేంద్రాన్నిప్రశ్నించింది. కేంద్రగజిటిలో నోటిఫికేషన్ జారీచేసినా దశాబ్దాల తరబడి బోర్డులు ఏర్పాటుచేయకపోవడంపై సుప్రీం మరకలు వేసింది. తమిళనాడు,కర్నాటకల్లో సాగుభూమిపై కూడా ఆంక్షలు విధించింది. కావేరి జలాల్లోతాగునీటి ప్రయోజనాలకు వినియోగించాలి. ఈ తీర్పు తమిళనాడుకు వచ్చే వ్యవసాయ సీజన్‌నుంచి ప్రయోజనం కలిగిస్తుందని అంచనా.అలాగే ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా రెండురాష్ట్రాలు నీటియాజమాన్య పద్ధతులు అవలంభించకపోవడంపై కూడా సుప్రీం ప్రశ్నించింది. సుప్రీంకోర్టుతీరువ తర్వాత సైతం కర్నాటకప్రభుత్వం ఈ తీర్పును అమలువేస్తుందా అనేది పెద్దప్రశ్నగా మారింది. ఎందుకంటే ఈ ఏడాది ఎన్నికలకు వెళుతున్నందున కర్నాటక ఈతీర్పును జాప్యం చేసే అవకాశం కూడా లేకపోలేదనినిపుణులు చెపుతున్నారు.శుక్రవారం తీర్పు వెలువడిన సమయంలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆధ్వర్యంలోనే కాంగ్రెస్‌ప్రభుత్వం రాష్ట్రబడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. చీఫ్‌జస్టిస్ దీపక్‌మిశ్రా జస్టిస్ అమితవారాయ్, ఖాన్విల్కర్‌లతో కూడిన బెంచ్ ఏడాదికాలం తర్వాత రిజర్వ్‌లో ఉంచిన తీర్పునుప్రకటించింది. కర్నాటకలోని హసన్, కృష్ణరాజసాగర్, బెంగుళూరు ప్రాంతాలకు ఈ నీటిసరఫరా అనివార్యం అవుతుండగా తమిళనాడులోని మెట్టూరు డ్యామ్, ఈరోడ్, ట్రిచీ, తంజావూర్, నాగపట్టణం ప్రాంతాలకు కావేరి జలాలు అనివార్యం అవుతాయి.



శుక్రవారం తమిళనాడులో ముఖ్యమంత్రి పళనిస్వామితో చర్చలు జరుపుతున్న డిఎంకె వర్కింగ్ అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ తదితరులు

కావేరి జలాలపై వైఫల్యం

సరైన వాదనలు లేవని పళనిసామిపై డిఎంకె ధ్వజం

చెన్నై,ఫిబ్రవరి16: కావేరి జలవివాదాల కేసులో తమిళనాడు సక్రమంగా వాదించలేకపోయిందని, తన వాదనలను వినిపించడంలో విఫలం అయిందని ప్రధానప్రతిపక్షం డిఎంకె ఆరోపిస్తున్నా ఇప్పటికే ఎఐఎడిఎంకె తమిళనాడు వాటాకు రావలసిన జలాలను రప్పించేందుకు ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నట్లు అధికారవర్గం ప్రకటించింది. సుప్రీంకోర్టు శుక్రవారం కర్నాటక ప్రభుత్వాన్ని 177.25 టిఎంసిల జలాలను విడుదలచేయాలని, అంతర్రాష్ట్ర బిళిగుండు డ్యామ్‌నుంచి ఈ జలాలను విడుదలచేయాలని ఆదేశించింది.ఎఐఎడిఎంకె ఎంపి ఎం నవనీత కృష్ణన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తనకు రావాలసిన కావేరి వాటాకోసం ఇప్పటికే చర్యలు తీసుకుంటూనే ఉందని అన్నారు. తమ ప్రభుత్వం తమిళనాడుకు సరైనవాటా లభించేందుకోసం పోరాడుతుందని ఎంపి వెల్లడించారు. కేంద్రం వెంటనే జోక్యంచేసుకుని కావేరి మేనేజ్‌మెంట్ బోర్డును మొదటి చర్యగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎఐఎడిఎంకె ప్రభుత్వం ప్రస్తుతం సుప్రీకోర్టు తీర్పును అధ్యయనంచేస్తుందని, ఆతర్వాతనే ఒక ప్రకటన జారీచేసుత ఒందని తెలుస్తోంది. డిఎంకె వర్కింగ్ అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ ఈ తీర్పు ఒక షాక్ లాంటిదని, తమిళనాడు ప్రభుత్వం సవ్యదిశలో సుప్రీంకోర్టులో తన వాదనలను వినిపించలేదని, పళనిస్వామి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని పేర్కొన్నారు. డిఎంకె టాప్‌నేత దురైమురుగన్ అధికారపార్టీపై నిప్పులు చెరిగారు. ప్రభుత్వపరంగా సరైన సాక్ష్యాధారాలు అందించకపోవడం వల్లనే తమిళనాడుకు అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికే 15 టిఎంసీల వాటాను కోల్పోయామని ఆయన అన్నారు.సిపిఎం కార్యదర్శి జిరామకృష్ణన్ మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలోని రైతులు ఈతీర్పుతో మరింత ఇబ్బందులపాలవుతారని, కావేరి జలాలపైనే ఇక్కడి రైతులు సాగుచేసుకుంటూ ఆధారపడి ఉన్నారని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ కావేరీ జలాలతో తమిళనాడుకు నష్టమే జరిగిందని సంతోషించాల్సిన సమయం కాదేనని రాష్ట్ర అధ్యక్షుడు తమిళిసాయి సౌందరరాజన్ పేర్కొన్నారు. తమిళనాడుకు సుప్రీంకోర్టు కేటాయించిన వాటా చాలా తక్కువగా ఉందని, మరికొంత వాటాను విడుదలచేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

అసెంబ్లీ ఎన్నికలకోసం రూ.1500 కోట్లు పార్టీలకు విరాళం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: దేశంలో ఐదు అసెంబ్లీలకు జరిగిన ఎనికలకోసం రాజకీయపార్టీలు రూ. 1500 కోట్లు వసూలుచేసినట్లు అసోసియేషన్‌ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఎడిఆర్)సంస్థ వెల్లడించింది. గత ఏడాది జరిగిన ఎన్నికలకే ఈ మొత్తం వసూలుచేసినట్లు తేలింది. అలాగే ఎన్నికల్లో ఖర్చు చేసింది మాత్రం రేఊ.494 కోట్లు మాత్రమేనని తెలుస్తోంది. ఈ గణాంకాలు ఐదు జాతీయ పార్టీలు, 16 ప్రాంతీయ పార్టీలు సేకరించిన నిధులుగా ఎడిఆర్ వెల్లడించింది. గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల అసెంబీ లెన్నికలకోసం ఈ నిధులు సేకరించింది. ఈ ఐదు అసెంబ్లీ ఎన్నికలకోసం జాతీయ పార్టీలుమొత్తం ఐదు కలిసి 2017లో 1314.29 కోట్లు వసూలుచేసాయి. మొత్తం జాతీయ పార్టీలకు అయిన ఖర్చు 328.66కోట్లుగా ఉందని ఎడిఆర్ వివరించింది. జాతీయ పార్టీల్లో బిజెపి గరిష్టంగా




124.46 కోట్లు ఏకరించింది. మొత్తం నిధుల్లో 92.4శాతం ఈ ఒక్కపార్టీకే వచ్చాయి. కేంద్ర రాష్ట్రస్థాయిల్లో ఈనిధులు సమీకరించింది. బిజెపి కేంద్రయూనిట్ 1194.21కోట్లు వసూలుచేస్తే బిజెపి గోవా యూనిట్ 17 కోట్లు వసూలుచేసినట్లు తేలింది. ఇతరత్రా 16 ప్రాంతీయ పార్టీలు 189 కోట్లు వసూలుచేసాయి. అయితే చేసిన ఖర్చు మాత్రం రూ.166 కోట్లు మాత్రమే ఉంది. ఆరు పాంతీయపార్టీలు ఇప్పటికీ తమవ్యయనివేదికలు ఎన్నికల సంఘానికి అందించలేదు. రాజకీయ పార్టీలు తమ వ్యయనివేదికలను ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాలనుంచి ఎడిఆర్ సేకరించింది. రాజకీయపార్టీలు నగదు, చెక్కులు, డిమాండ్‌డ్రాఫ్టులరూపంలో విరాళాలు సేకరించాయి. పబ్లిసిటీ, రవాణాఖర్చులు, ఇతర అనామతు ఖర్చులు, పోటీచేస్తున్న అభ్యర్థులకు కొంత నగదు అందచేత వంటివి నిర్వహించాయి. జాతీయ పార్టీలు మొత్తంగా 189.46 కోట్లు పబ్లిసిటీపైనే ఖర్చు చేసాయి. ప్రాంతీయ పార్టీలు రూ.111 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించాయి. ఇక ఐఎన్‌సి ఎన్‌సిపి, సిపిఎం మూడు జాతీయపార్టీలు, ర్రాష్టయూనిట్లు కూడా మరింతగా ఎక్కువ నిధులు సేకరించాయి. కేంద్ర కార్యాలయంపార్టీకంటే ఎక్కువ నిధులు సేకరించినట్లు తేలింది. కాంగ్రెస్‌పార్టీ 62.09 కోట్లు రాష్ట్ర యూనిట్లనుంచి సేకరించింది. ఎన్‌సిపి రాష్ట్ర యూనిట్లనుంచి 0.61 కోట్లు వచ్చాయి. సిపిఎంకు రూ.0.46 కోట్లు అందినట్లు తేలింది. అదేవిధంగా బహుజన్‌సమాజ్‌పార్టీ సొంతంగా ఎలాంటి నిధులు వసూలుచేయలేదని వెల్లడించింది. ప్రాంతీయపార్టీల్లో శివసేన గరిష్ఠంగా 116 కోట్లు వసూలుచేసింది. గోవా, పంజాబ్,యుపి, ఉత్తరాఖండ్ అసెంబ్లీల్లో పోటీచేసేందుకు ఈనిధులు సేకరించింది. ఆ తర్వాత ఆమ్‌ఆద్మీపార్టీ 37.35 కోట్లు గోవా,పంజాబ్‌లలో పోటీకి ఖర్చు చేసింది. పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో పోటీచేసేందుకుగాను శివసేన పార్టీ ప్రచార ఖర్చులకు ఎన్నికల ఖర్చుకోసం ఈనిధులు సమీకరించినట్లు పార్టీ వర్గాలు చెపుతున్నాయి.

నేటి నుంచి బీహార్‌లో కామన్‌వెల్త్ సదస్సు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్,ఫిబ్రవరి16: బీహార్‌లోని పాట్నాలో 6వ ప్రాంతీయ కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) సదస్సు జరుగనుంది. శనివారం నుంచి ప్రారంభమయ్యే ఈ సదస్సులో పాల్గొనేందుకు శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, అసెంబ్లీ స్పీకర్ మధుసూధనాచారి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు శుక్రవారంనాడు పాట్నాకు వెళ్లారు. సిపిఏ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశం అనంతరం స్పీకర్ బృందం గయలోని బుద్ధ క్షేత్రాన్ని సందర్శించారు. బుద్ధక్షేత్రం బాధ్యులు జార్జ్ స్వాగతం పలికారు. బుద్ధుడు ఆత్మజ్ఞానం పొందిన బోద్ వృక్షాన్ని,బౌద్ధుల ప్రసిద్ధ దేవాలయమైన మహాబోద్‌ను వారు సందర్శించారు. పాట్నా అసెంబ్లీ అధికారులతో కలిసి ఆయా ప్రాంతాలు సందర్శించారు.

సుప్రీం నిర్ణయం విని షాకయ్యా!

చెన్నై, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : దశాబ్దాల పాటు సాగుతున్న కావేరీ నదీ జలాల వివాదంపై సర్వోత్తమ న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెలువరించింది. తమిళనాడుకు 177.25 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2007లో కావేరీ జల వివాద పరిష్కార ట్రైబ్యునల్ ఆదేశాల ప్రకారం తమిళనాడుకు 192 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటకకు ఆదేశాలున్నాయి. కానీ సుప్రీం తాజాగా ఇచ్చిన తీర్పులో తమిళనాడుకు రావాల్సిన వాటాను తగ్గించింది. కావేరీ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై విలక్షణ నటుడు కమల్ హాసన్‌తో పాటు పలువురు తమిళనాడు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'కావేరీ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు విని నేనూ షాకయ్యాను. ఈ తీర్పు విషయంలో పూర్తి వివరాల కోసం ఎదురు చూస్తున్నాను. అయితే నీరు ఏ రాష్ట్రం సొంతం కాదని సుప్రీం గట్టిగా చెప్పింది. ఇది బాధకర విషయం' అని కమల్ అన్నారు. మరోపక్క తమిళనాడు ప్రభుత్వం రాజకీయ లాభాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేస్తోందని డీఎంకే ఆరోపించింది. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు షాక్‌కు గురిచేసిందని డీఎంకే నేత దురై మురుగన్ ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పులో అన్నాడీఎంకే హస్తం ఉందని డీఎంకే పార్టీ సెక్రటరీ టీకేఎస్ ఇలంగోవన్ అన్నారు. తమిళనాడు ప్రజ



లకు జరుగుతున్న అన్యాయాన్ని ఇతర రాష్ట్రాల ప్రజలందరూ చూస్తున్నారని, కావేరీ విషయంలో ముమ్ముందు ఏం జరుగుతుందో చూసి ఆ తరువాత ఏం చేయా లో అది చేస్తామని డీఎంకే హెచ్చరించింది. సుప్రీం తీర్పు ప్రకారం తమిళనాడుకు 177.25 టీఎంసీల నీరు సరిగ్గా అందుతుందో లేదో పర్యవేక్షించేందుకు తమిళనాడులో కావేరీ మేనేజ్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. తమిళనాడులో 24 లక్షలకు పైగా ఎకరాల్లో సాగు ఉందని, ఇవన్నీ తెలిసి సుప్రీం ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకుందో అర్థం కావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పుపై ప్రముఖ నటి గౌతమి ట్విటర్ వేదికగా స్పందించారు. 'కావేరీ విషయంలో కర్ణాటకకే మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. కానీ కావేరీ నది యావత్ తమిళనాడు రాష్ట్రానికి అన్నం పెడుతోంది. సుప్రీం తీర్పులో న్యాయం లేదు. వ్యాపారం కన్నా జీవితం ముఖ్యం' అని గౌతమి ఆవేదన వ్యక్యం చేశారు.

కార్తి సన్నిహితులపై ఇడి మరోసారి తనిఖీలు



శుక్రవారం చైన్నైలో కార్తి చిదంబరం నివాసాలపై తనిఖీ నిర్వహించిన ఇడి బృదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం కార్తి చిదంబరం నివాసాలు కార్యాలయాలపై మనీలాండరింగ్ అభియోగదాలపై మరోసారి తనిఖీలుచేసారు. కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడైన కార్తిపి చిదంబరంపై ఐఎన్‌ఎక్స్ మీడియా విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల ఆమోదానికి సంబంధించి మనీలాండరింగ్ అభియోగాలు నమోదయ్యాయి. చెన్నైలోనిమూడు ప్రాంగణాలపై ఇడి అధికారులు దాడులుచేసి విస్తృత సోదాలు జరిపారు. కార్తి చిదంబరంతో సంబంధాలున్నట్లు గుర్తించిన వారిపై కూడా ఈ దాడులు చేసారు. ముందురోజే కార్తిని ఇడి అధికారులు పదిగంటలపాటుప్రశ్నించారు. ఢిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలోనే ఈ విచారణ జరిగింది. అంతకుముందు కూడా ఇడి అధికారులు తనిఖీలుచేసారు. కార్తిచిదంబరం మరికొందరిపై గత ఏడాది మేనెలలో మనీలా ండరింగ్‌కేసు నమోదుచేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ నివేదికను రిజిష్టరుచేసింది. పోలీస్ ఎఫ్‌ఐఆర్‌తో సమానంగా ఉంటుంది. కార్తిచి దంబరం, ఐఎన్‌ఎక్స్‌మీడియా సంస్థ డైరెక్టర్లు పీటర్, ఇంద్రాణి ముకర్జియాలపై కూడా ఈ అభియోగాలు నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈ కేసులో ఐఎన్‌ఎక్స్‌మీడియానుంచి అందిన అనుచిత లబ్ధిపైనే దర్యాప్తుచేపట్టింది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఇడి దర్యా ప్తుచేపట్టింది. కేంద్రమాజీ మంత్రి చిదంబరం ఈ ఆరో పణలన్నింటినీ కొట్టిపారేసారు. సిబిఐ కార్తిచిదంబరం, ముకర్జియాలపై నేరపూరిత కుట్ర,మోసం, అవినీతి, అక్రమమార్గాల్లో అనుచిత లబ్ధి, ప్రజాప్రతినిధులను ప్రభావితంచేయడం, వంటి సెక్షన్లపై కేసులు నమోదుచేసింది. ఐఎన్‌ఎక్స్‌మీడియానుంచి కార్తిచిదంబరం సొమ్ములు పొందారని, విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహకమండలతి నియమని బంధనలకు అనుగుణంగా మారిషస్ నుంచిపెట్టుబడులు అందుకునేందుకు వీలుగా ఈకేసులు దర్యాప్తులు చేపట్టింది.

రూ.2.09లక్షలకోట్లతో కర్ణాటక బడ్జెట్

ఎన్నికల వరాలుగా సిఎం సిద్దరామయ్య ప్రతిపాదనలు

బెంగళూరు,ఫిబ్రవరి 16: ఎన్నికలకు వస్తున్న కర్ణాటక రాష్ట్రంలోముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనచివరిబడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సార్వత్రిక ఆరోగ్య కవరేజి, ఉచిత ఎల్‌పిజి కనెక్షన్లు, మెట్టప్రాంత రైతుల సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చారు. శుక్రవారం కర్నాటక అసెంబ్లీలో తన చివరిబడ్జెట్‌నుప్రవేశపెట్టారు. రూ.2.09లక్షలకోట్ల బడ్జెట్‌లో రెవెన్యూమిగులు రూ.127 కోట్లుగా వెల్లడించారు. అలాగే 5.93 లక్షల రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు, 5.73 లక్షల పెన్షనర్లకు ఆరో వేతన కమిషన్ సిఫారసులు అమలుచేస్తామని దీనివల్ల 10,508 కోట్ల భారం పడుతుందని అయినా ఉద్యోగులకు వేతన సవరణచేస్తామనిప్రకటించారు. వేతనాల్లో 30శాతం పెంపును ప్రకటించింది. తాజా తాయాలాలు ప్రకటించకపోయినా స్వదేశీ తయారీ విదేశీ మద్యంపై ఎక్సైజ్‌సుంకం మాత్రం ఎనిమిదిశాతానికి పెంచారు. ఆరోగ్యకర్నాటక యోజన కింద కొత్త ఆరోగ్యపథకాన్ని ఈనెలలోనే ప్రారంభించామని అన్నారు. చమొత్తం తొమ్మిదివేల హెల్త్, వెల్‌నెస్ సెంటర్లను అప్‌గ్రేడ్‌చేస్తున్నామని, ఐదువేలు జనాభా ఉన్న గ్రామాల్లో ఉపకేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యంకోసం బడ్జెట్‌లో 6645కోట్లు కేటాయించామన్నారు. జలనవరుల శాఖకు 15,929 కోట్లు, వ్యవసాయరంగానికి 5080 కోట్లు కేటాయించారు. రాష్ట్ర జిడిపి 7.6శాతంనుంచి 8.5శాతానికి పెరిగిందని అన్నారు. చిన్ననీటివనరులకు 2099



కోట్లు, ఉద్యానవనశాఖకు 1091కోట్లు, రైతులకు రూ.10లక్షల రుణాన్నిమూడుశాతం వడ్డీకే పొందుతారని అన్నారు. లక్షరూపాయలవరకూ ఉన్న వ్యవసాయ రుణాలను మృతిచెందినరైతులకు రద్దుచేస్తామన్నారు. చిరుధాన్యాలకు రూ.24కోట్ల ప్రత్యేకప్యాకేజి, కృషిభాగ్యకింద రూ.600 కోట్లు, ఇందిరా క్యాంటీన్లకోసం రూ.120 కోట్లు కేటాయించామన్నారు. మొత్తం రాష్ట్రంలోని 190.6 లక్షల విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు జారీచేస్తామన్నారు. నిర్భయ పథకం కింద 1000కిపైగా బిఎంటిసి బస్సుల్లో సిసిటివి కేమేరాలు ఏర్పాటుచేస్తున్నారు. ఇంటర్‌సిటీ రవాణాకోసం కెఎస్ ఆర్‌టిసి 10 డబుల్ డెక్కర్ బస్సులను కొనుగోలుచేస్తోంది. 70లక్షలమంది మెట్టప్రాంత రైతులకు ఆర్థికవనరులు సమకకూ రుస్తామని అన్నారు. పర్యాటకులు భక్తులకోసం రూ.20 కోట్లతో కర్ణాటక గెస్ట్‌హౌస్ నిర్మిస్తోంది. ప్రభుత్వరంగంలోని ప్రీయూనివరిస్సటీ, డిగ్రీ, మాస్టర్ డిగ్రీ కళాశాలల్లో బాలికలకు ఉచిత విద్యనుప్రవేశపెట్టారు.

3శాతం తగ్గిన రిజర్వాయర్ల నీటిమట్టాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: దేశంలోని 91 మేజర్ రిజర్వాయర్లలో ప్రస్తుతం మూడుశాతం నీటిమట్టాలు తగ్గాయి. గత వారంలో ఉన్న నీటిమట్టాలు 41శాతం నుంచి ప్రస్తుతం 39శాతానికి తగ్గిపోయాయి. అంటే మూడుశాతం నీటిమట్టాలు తగ్గినట్లు తేలింది. ఈనెల 15వ తేదీనాటికి దేశంలోనిమొత్తం రిజర్వాయర్లలో 63.597 బిలియన్ క్యూబిక్ మీటర్ల జలాలు ఉన్నాయి. గత ఏడాది ఉన్న నీటిమట్టాలతోపోలిస్తే 88శాతం మాత్రమే నీటిమట్టం ఉన్నట్లు జలవనరులశాఖ వెల్లడించింది. మొత్తం గడచిన దశాబ్దకాలంగా 91శాతం సగటు నీటి నిల్వలు ఉన్నట్లు తేలింది. పంజాబ్, రాజస్థాన్, జార్ఖండ్, ఒడిశా, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, తెలంగాణ రాష్ట్రాల్లో గత ఏడాది కంటే తక్కువ నీటిమట్టాలు నమోదయ్యాయి. గత ఏడాదితో సమానంగాప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ జలాశయాల్లో నీటినిల్వలున్నట్లు వెల్లడించింది. హిమాచల్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్, త్రిపుర,



మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని రిజర్వాయర్ల నిల్వలు గత ఏడాదితో సమానంగానే ఉన్నట్లు నివేదికలు వచ్చాయి. మొత్తం అఈన్ని రిజర్వాయర్లలో నీటిసామర్థ్యం 161.993 బిలియన్ క్యూబిక్ మీటర్లుగా ఉంది. మొత్తం స్టోరేజి సామర్థ్యం 257.812 బిలియన్ క్యూబిక్ మీటర్లలో 63శాతంగా నీటిమట్టాలున్నాయి. మొత్తం 91 రిజర్వాయర్లలో 37 రిజర్వాయర్లు జలవిద్యుత్ సదుపాయం కూడా ఉంది. వాటి సామర్థ్యం 60 మెగావాట్లుగా ఉంది.

త్రిపుర సిపిఎంపై బిజెపి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

అగర్తలా,ఫిబ్రవరి 16: రాష్ట్ర ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి ఓటువేసిందీ కూడా తమ కార్యకర్తలు పసిగట్టగలరని సిపిఎం త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో చేస్తున్న ప్రచారంపై భారతీయ జనతాపార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసింది.గడచిన పాతికేళ్లపాటు అధికారంలో ఉన్న సిపిఎం రాష్ట్రంలో భారీ రిగ్గింగ్‌కు పాల్పడిందని బిజెపి ఆరోపించింది. అనేకరకాల ప్రచారాలతో ప్రజలను తప్పుదోవపట్టిందని, అలాగే ఓటర్లను భయభ్రాంతులకుసైతం గురిచేసిందని ఫిర్యాదులుచేసారు. ఎవరైనా బిజెపికి ఓటువేస్తే ఇవిఎం మెషిన్‌నుంచి పెద్ద పెట్టున శబ్దం వస్తుందని, అలాగే ప్రతి పోలింగ్‌కేంద్రంలో కెమేరాలు ఉన్నాయని, వామపక్ష కార్యకర్తలు పోలింగ్ విధానంపై మొత్తం నిఘా ఉంచారని భయపెడుతోందని అన్నారు. ఈప్రచారాల కారణంగా త్రిపురలో ఎన్నికల్లో ఓటింగ్‌కు ప్రజలు భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారని వెల్లడించింది. అలాగే రాష్ట్రంలో ఓటర్లను చైతన్యపరిచేందుకు ముఖ్యఎన్నికల



అధికారి ఎలాంటిప్రచారం చేయలేదని అన్నారు. కొత్తగాప్రవేశపెట్టిన వివిపాట్‌లపై ఓటర్లకు అవగాహన కల్పించలేదని బిజెపి ఆరోపించింది. మేఘాలయలో ఒకటాప్ సీనియర్ పోలీస్ అధికారి, ఇతర సీనియర్ అధికారులతో కలిసి కాంగ్రెస్‌కు ప్రచారం చేస్తున్నారని విమర్శించింది. ఎన్నికలవిధుల్లో గుర్తించిన ప్రాంతాల్లో పరిశీలకులు అందుబాటులో ఉండాలని, దీనివల్ల ఎన్నికల ఏజెంట్లు, అభ్యర్థులు ఇతర పార్టీ నేతలు సైతం వారిని కలిసి ఫిర్యాదులుచేసేందుకు వీలు కలుగుతుందని బిజెపి పేర్కొన్నది

దశలవారీగా రైల్వే చార్టుల నిలిపివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: రైల్వేశాఖపరంగా రిజర్వేషన్ ఛార్టులను అన్ని రైల్వే కోచ్‌లపై అంటించడాన్ని వచ్చే మార్చి ఒకటవ తేదీనుంచి నిలిపివేయాలనినిర్ణయించింది. పైలట్‌ప్రాఎక్టుకింద ఎ1,ఎ, బి కేటగిరీ స్టేషన్లలో ఆరునెలలపాటు ఈ విధానం కొనసాగించనున్నది. అయితే ప్లాటఫారాలపై చార్టులను మాత్రం అలాగే కొనసాగిస్తుందని రైల్వే మంత్రిత్వశాఖ వెల్లడించింది. ప్రయాణీకులనుంచి వచ్చే రాబడుల ఆధారంగా రైల్వేలు స్టేషన్లను వివిధ కేటగిరీలుగా విభజిస్తుంది. ఎ1, ఎ,బి,సి,డి,ఇ,ఎఫ్ కేటగిరీలుగా చేర్చింది. మొత్తం 17 జోన్లు దేశంలో రైల్వేశాఖకు ఉన్నాయి. ఈ స్టేషన్లలో ఎలక్ట్రానిక్‌చార్టులు, ప్లాస్మా టివిల డిస్ప్లేలు ఏర్పాటుచేసింది. ప్రస్తుతం ఇవన్నీ యధావిధిగా నడుస్తున్నాయని ఇకపై రైల్వేస్టేషన్లలో అదనంగా రైల్వేచార్టుల అంటింపు కార్యక్రమం ఉండబోదని క్రమేపీ దశలవారీగా నిలిపివేస్తామని రైల్వే అధికారి ఒకరు వెల్లడించారు. అంతకుముందుఅన్ని రిజర్వుడుకోచ్‌లవద్ద రైల్వే రిజర్వేషన్ చార్టులను అంటించేవారు. కాగితరహిత లావాదేవీలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని హరిత కార్యాచరణకు నిదర్శనంగా బెంగళూరు డివిజన్ రైల్వేలు ఈ చార్టుల అంటింపు కార్యక్రమాన్నిఇ నిలిపివేసాయి. బెంగళూరు సిటీ, యశ్వంతపూర్‌స్టేషన్లలో గత నవంబరు 2016 నుంచే ఈ రిజర్వు చార్టుల అంటింపు కార్యక్రమాన్ని నిలిపివేసింది.

బారాముల్లాలో ఎన్‌కౌంటర్

తప్పించుకున్న మిలిటెంట్లు

శ్రీనగర్,ఫిబ్రవరి 16: ఉగ్రవాద కాల్పులతో అట్టుడుకుతున్న జమ్ముకాశ్మీర్‌ప్రాంతంలో ఇద్దరు మిలిటెంట్లు కాల్పులకు తెగబడటంతో రక్షణదళాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. అయితే కాల్పులు కొనసాగిస్తూనే ఈప్రాంతంనుంచి ఇద్దరు మిలిటెంట్లు తప్పించుకున్నట్లు తేలింది. శుక్రవారం ఉదయంపూట జరిగిన ఈ భారీ ఫైరింగ్‌లో ఎలాంటి గాయాలుకాలేదని స్పష్టం అవుతోంది. ఉత్తర కాశ్మీర్‌లోని పల్‌హాలాన్‌ప్రాంతంలోని బారాముల్లాలో ఈ కాల్పులు ఉదంతం బైటపడింది. గాలింపుచర్యల్లో భాగంగా సైనికులు ఈప్రాంతంలో తనిఖీలుచేస్తుండగానే హటాత్తుగా ఇద్దరుమిలిటెంట్లువైపునుంచి కాల్పులుప్రారంభం అయ్యాయి. వెనువెంటనే సైనికులు అప్రమత్తం అయికాల్పులు జరపడంతో మిలిటెంట్లు చాకచక్యంగా తప్పించుకున్నట్లు స్పష్టం అయింది. అయితే ఎంతమంది



మిలిటెంట్లు ఈ ప్రాంతంలో దాక్కున్నారన్న సమాచారం మాత్రం వెల్లడికాలేదు. ఇప్పటికీ తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి. 29 రాష్ట్రీయరైఫిల్స్, పోలీస్ స్పెషల్ ఆపరేషన్‌గ్రూప్ 53వబెటాలియన్ సిఆర్‌పిఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ ప్రాంతంలో భారీ ఎత్తున గాలింపు చేపడుతున్నాయి.

ముస్లిం దేశాలపై ట్రంప్ నిర్ణయాన్ని తప్పుపట్టిన అమెరికా ఫెడరల్‌కోర్టు

ఏప్రిల్‌లో ట్రంప్ నిర్ణయంపై విచారించనున్న అమెరికా సుప్రీంకోర్టు

రిచ్‌మాండ్(అమెరికా),ఫిబ్రవరి16,ప్రభాతవార్త: గత ఏడాది 6ముస్లిం దేశాలనుండి వలసలలనే కాదు టూరిస్టులను కూడా అమెరికాలోకి అనుమతించబోమని అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలను సృష్టించిన విషయం తెలిసిందే. గురువారం అమెరికాలోని హైకోర్టు అనతగ్గ రిచ్‌మాండ్‌లోని నాలుగవ యుఎస్ సర్క్యూట్ కోర్టు (అప్పీల్స్) ట్రంప్ నిర్ణయాన్ని తప్పు పట్టింది. గత యేడాది డిసెంబరులో మేరీల్యాండ్‌లోని మరో ఫెడరల్ సర్క్యూట్ కోర్టు(అప్పీల్స్) ఇచి ్చన తీర్పును సమరిస్తూ.. ఒక మతానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం ట్రంప్ రాజ్యాంగ నిబద్ధతను ప్రశ్నిస్తోంది అని రిచ్‌మాండ్‌లోని రెండవ ఫెడరల్ అప్పీల్ కోర్టు వ్యాఖ్యానించింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం అమెరికాలో నివసించే ప్రజలందరికీ మత స్వేచ్ఛ ఉందని, అదే సమయంలో పరమత సహనం పాటించటం తప్పనిసరి విధి అని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే ట్రంప్ నిర్ణయం అమెరికా భద్రతను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న నిర్ణయం అని చెబుతున్నా ఒక మతాన్ని టార్గెట్ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోందని కోర్టు వ్యాఖ్యానించింది. దేశంలోని ప్రభుత్వాలు రాజ్యాంగానికి, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని ఇలా వ్యక్తిగత నిర్ణయం అనిపించేలా నిర్ణయాలు తీసుకోవటం తగదని వ్యాఖ్యానించింది. ఇప్పటికే అమెరికా సుప్రీంకోర్టు ఈ ఏడాది ఏప్రియల్‌లో ఈ కేసుపై విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో దిగువ కోర్టులలో ట్రంప్ నిర్ణయం నెగ్గకపోవటం పట్ల అమెరికాలోని వలసలలో ఉత్సాహాన్ని నిపింద్ట్రంప్ నిర్ణయాలను ఒక్కొక్కటినీ కోర్టులు తప్పు పడుతున్నాయని, ఆయన ఆలోచనలు రాజ్యాంగ బద్ధం కావని అమెరికాలోని పలువురు ప్రముఖులు వ్యాఖ్యానించారు. ట్రంప్ నిర్ణయం వల్ల కేవలం చదువుకోవాలని ముస్లిం దేశాలనుండి అమెరికాకు వచ్చే విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతోందని.. అమెరికాలో ఇతర దేశాలనుండి వచ్చి చదువుకొనే వారీ సంఖ్యే ఎక్కువని పలువురు ప్రముఖులు వ్యాఖ్యానించారు. ఇప్పుడు కోర్టు ట్రంప్ నిర్ణయాన్ని తప్పు పట్టటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇటీవల మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ఆయన సతీమణి సంయుక్తంగా ట్రంప్ ప్రభుత్వానికి రాసే వార్షిక లేఖలో అమెరికాలో వలసల పాలసీలో అకస్మాత్తుగా వచ్చిన మార్పులపై తమ అసంతృప్తిని తెలిపారు. వలసలను ఆహ్వానించటం, ఇతర దేశాలలో పెట్టుబడులు పెట్టటం వల్ల అమెరికన్లకే కొత్త ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు.

శివయ్య ఖాతాలో మరో 53కిలోల బంగారం డిపాజిట్!

మరో 20కిలోల డిపాజిట్‌కు సన్నాహాలు: ఇఒ



శ్రీకాళహస్తి ఎస్‌బిఐలో బంగారాన్ని డిపాజిట్ చేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లాలో వెలసిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రగతి పరుగులు తీస్తుంది. విభూదీశుని బ్యాంకు ఖాతాల్లో బంగారు రోజు రోజుకు పెరుగు తుంది. శుక్రవారం ఆలయ కార్యనిర్వహణాధికారి డి.భ్రమరాంబ 53కిలోల బంగారాన్ని డిపాజిట్ చేశారు. దాంతో నెల రోజుల వ్యవధిలో మొత్తం 153 కిలోల బంగారాన్ని డిపాజిట్ చేసిన ఘనత ఒక్క డి.భ్రమరాంబకే దక్కిందని చెప్పవచ్చు.ఆలయానికి సంబంధించినడిపాజిట్లు కూడా సుమారు రూ.200 కోట్లు దాటింది.

ఏడాదిలోగణనీయ అభివృద్ధి: శ్రీకాళహస్తీశ్వరాల యానికి ప్రధాన ఆదాయ మార్గాలు రాహుకేతుదోష నివారణ పూజలు. ఈ పూజల ద్వారా ఆలయానికి వచ్చే రూ.100 కోట్ల ఆదాయంలో సుమారు 65కోట్లు రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లు వెండి నాగపడగల ద్వారా వస్తుంది.అంతేకాక వివిపిల తాకిడి కూడా ఈ సేవల ద్వారానే ఆకర్షితులౌతున్నారు.ఈ నేపధ్యంలో ఏడాదిగా ఆలయంలో రాజీలేని ప్రక్షాళనలు సాగుతున్నాయి. 1994 నుంచి మూల పడ్డ వెండి నాగపడగలకు మోక్షం లభించింది. రికార్డు పరంగా వెండి నాగపడగల్ని తరలించుటకు గతంలో పని చేసిన ఇఒ రామిరెడ్డి చొరవ చూపగా ఆయన తరువాత బాధ్యతలు చేపట్టి ఇఒ డి.భ్రమరాంబ రేయింబవళ్లు ఈ అంశంపై దృష్టి పెట్టారు. ఆమో వెండి తరలింపు సందర్భంగా ఒక రాత్రంతా వెండి తరలివెళుతున్న వాహనం వెనుక సెక్యూరిటిగా వెళ్ళటం ఆమెలోని పట్టుదలకు నిదర్శనంగా చెప్పవచ్చు.ఇలా సుమారు 15టన్నుల వెండిని మింట్‌లో కరగించారు. దాని ద్వారా వస్తున్న సొమ్ములతో బ్యాంకుల్లో బంగారు బాండ్ల రూపంలో భద్రపరుస్తున్నారు. దాంతో 'విభూదీశుడు శివయ్య పసిడి కాంతులతో తులతూగుతున్నాడు.' ఓ వైపు ఆలయంలో నిల్వ ఉన్న వెండిని కరగించి బ్యాంకుల ద్వారా బులియన్‌మార్కెట్ల రేట్ల ప్రకారం అమ్మించి ఆ వచ్చిన సొమ్ములతో బంగారు బాండ్లను బ్యాంకులో డిపాజిట్ చేసి శివయ్య సొమ్ముకు భద్రపరచారు. నాడు పాలించిన రాజులు స్వామి అమ్మవార్లకు ఏడు వారాల నగల్ని తయారు చేయించారు.వాటిని కంటికి రెప్పలా మిరాసిదారులు స్థానం గురుకుల్స్ కాపాడితే నేడు శివయ్య ఆస్తుల్ని భద్రపరచటంలో ఏలాంటి రికార్డుల్లేని ఆలయానికి ఓ రూపు కల్పించిన ఘనత ప్రస్తుత ఇఒ డి.భ్రమరాంబకే దక్కిందని చెప్పవచ్చు, ఆర్‌జెసిగా పలు దేవాలయాల్లో సొమ్ములకు భద్రత: శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒగా డి.భ్రమరాంబ 2015లో బాధ్యతలు చేపట్టారు.రెండేళ్ళ పాటు ధర్మకర్తల మండలిలో పని చేశారు.ఈ సమయంలోనే ఆమెకు తిరుపతి ఆర్‌జెసిగా పదోన్నతి లభించింది. శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని సేవలకు తనకు అవకాశం లభించింది. కాబట్టి శాశ్వత కార్యక్రమాలు చేపట్టాలన్న పట్టుదలతో ఆమె పని చేశారు.ఈనేపధ్యంలో ఒక్క శ్రీకాళహస్తీశ్వరాల యానికే కాకుండా తన పరిధిలోని రాష్ట్రంలోని ఆలయాల్లో కూడా దేవుళ్ళ సొమ్ములకు భద్రత కల్పించారు.ఈ నేపధ్యంలో నవ్యాంధ్ర ప్రదేశ్‌లోని నెల్లూరుజిల్లాలోని పెంచుల కోన ఆలయంలోని బంగారాన్ని బ్యాంకులో డిపాజిట్ చేయించారు. కృష్ణపట్నం పోర్టులోని కృష్ణుని ఆలయంలో నిల్వ ఉన్న బంగారాన్ని దుమ్ముదులిపించి బ్యాంకులో డిపాజిట్ చేయించారు. అలాగే పెదకాకాని, కదిరిలో శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలోనూ దేవాలయాల్లో నిల్వ ఉన్న బంగారాన్ని రికార్డుల ప్రకారం నమోదు చేయించి బ్యాంకులో డిపాజిట్ చేయించారు. శుక్రవారం 53కిలోల బంగారాన్ని శ్రీకాళహస్తిలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేయించారు.



కళ్యాణోత్సవంలో భక్తులకు దర్శనం ఇస్తున్న ఆదిదంపతులు

దక్షిణ కైలాసంలో మహాదేవుని కళ్యాణం

పులకించిన భక్తజనం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం వేకువజాము నాలుగున్నర గంటలకు మహాదేవుని కళ్యాణోత్సవం పార్వతీదేవితో కన్నుల పండువగా లక్షలాదిమంది భక్తులు తిలకిస్తుండగా శాస్త్రోక్తంగా జరిగింది. ఇక్కడి స్వామి అమ్మవార్ల కళ్యాణంతో పాటు బాల్యవివాహాలు అధికంగా జరుగుతున్నాయని 2005లో ఇక్కడకు మానవహక్కుల కమీషన్ అధికారి జస్టిస్ సుభాషన్‌రెడ్డి వచ్చి విచారణ జరపటంతో అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. దాంతో జిల్లా అధికారులు ప్రతి ఏటా ఇక్కడే తిష్ట వేస్తున్నారు. ఈ సారి శివరాత్రిబ్రహ్మోత్సవాలు ప్రారంభం అయిన తరువాత ప్రధానోత్సవాలు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న కనుసన్నల్లో జరిగాయి. అర్బన్ జిల్లా ఎస్‌పి అభిషేక్ మహంతి, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నాలు పర్యవేక్షణలో నిర్వహించారు. అలాగే శ్రీకాళహస్తి చుట్టూ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసారు. వచ్చే ప్రతి యాత్రికుల్లో బాల్యవివాహాలు చేయటానికి ఎవరైనా వెళుతున్నారా? అనే పరిశీలన జరిపారు. స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని వేదపండితుల వేదమంత్రాల ఘోషతో ఆలయ ఉపప్రధానార్చకులు స్వామినాధం, కరుణాకర్ గురుకుల సంప్రదాయంగా స్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించటానికి చుట్టుపక్కలగ్రామాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటక, కేరళ నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి నాలుగుమాడ వీధుల్లో తిష్ట వేసారు. దాంతో ఎటు చూసినా రద్దీ కనబడింది. ఏడేళ్ల తరువాత ఇక్కడి కళ్యాణోత్సవం కళ ఈ ఏడాదే కనబడింది. కళ్యాణోత్సవం సందర్భంగా ఈ ప్రాంతాన్ని పరిపాలించిన చోళ, పల్లవ రాజుల కాలంలో తయారు చేసిన స్వామి అమ్మవార్ల ఏడు వారాల నగలు, నెల్లూరుజిల్లాకు చెందిన దాత ఉత్సవర్లకు సమర్పించిన ఆభరణాల్ని ముస్తాబు చేశారు. దాంతో స్వామి అమ్మవార్ల శోభను తిలకించుటకు వేయి కళ్ళు అయినా చాలవన్నట్లు మారింది. కళ్యాణోత్సవాన్ని సుమారు లక్షలమందికి పైగా భక్తులు తిలకించి ఉంటారని అంచనా. ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి డి.భ్రమరాంబ, వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. కాగా ఈ సందర్భంగా జగన్ చారిటబుల్ ట్రస్టుకు చెందిన బియ్యపు మధుసూదనరెడ్డి 50మందికి బంగారు తాళిబొట్లు అందించారు.

బంగారు తాళిబొట్లు బహూకరణ: శ్రీకాళహస్తీశ్వరుని కళ్యాణోత్సవం సందర్భంగా దేవస్థానం తరఫున 35 జంటలకు బంగారు తాళిబొట్లు, సంప్రదాయ దుస్తులు అందించారు. కళ్యాణ దుస్తుల ఇఒ డి.భ్రమరాంబ అందించారు. ఈ సంప్రదాయం ఎందరో జంటలకు ఉత్సాహాన్నిచ్చింది. బాల్యవివాహాల గందరగోళంతో గత కొన్ని సంవత్సరాలుగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవంతో పాటు జరిగే వివాహా సంఖ్య తగ్గింది వచ్చిన పెళ్లి జంటలు వివాహం త్వరాత ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కట్టుదిట్టమైన చర్యలు అవగాహనా సదస్సులు నిర్వహించటంతో పాటు తల్లిదండ్రుల్లో చైతన్య పరచటంతో ఐసిడిఎస్ అధికారులు కార్యకర్తలు చొరవ చూపారు. దాంతో పరిస్థితి అదుపు అయ్యింది. దాతల ధాతృత్వంతో ఉత్సవాల్లో కళ కనబడింది.

బాబు వాగ్దానాలకు కేంద్రం హామీయా?: బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి



శ్రీనాథ్‌రెడ్డి

కడప పిబ్రవరి, 16, ప్రభాతవార్త: రాష్ట్రవిభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేజెక్కించుకోవాలనే లక్ష్యంతో అమలుకు సాధ్యంకాని హామీలను గుప్పించి సార్వత్రిక ఎన్నికల్లో అందలం ఎక్కిన తరువాత అమలు పరచటంలో తెదేపా విఫలం చెందింది. వాగ్దానాలు అమలు కోసం కేంద్రంపై నెపం వేయడం విడ్డూరంగా ఉందని కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చటంలో కేంధ్ర ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. పోలవరం జలాశయంతో పాటు, నూతన రాజధాని నిర్మాణానికి భారీగా నిధులు విడుదల చేయటం జరిగిందన్నారు. కేంద్రం విడుదల చేసిన నిధులను అనాపైసలుతో సహా లెక్కలు చూపామన్నారు. కోట్లలో నిధులు ఏపికి కేంద్రం ఇవ్వడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందడం తేటతెల్లమవుతుందన్నారు. ఎన్నికల వేలలో నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో కష్ట సుఖాలు సమతూకం మరిచి ఇష్టానుసారంగా ప్రజలకు వాగ్దానాలు హామీలు గుప్పించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చటానికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు సమకూర్చాలనే ఉద్ధేశంతో లేని పోని అపోహాలు సృష్టించటమేకాక కేంద్రంపై నింధలు వేయటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తాము మిత్రపక్షంగానే ఉండాలని కోరుకుంటు న్నామని, తెదేపా మంత్రులు, ఎమ్మెల్యేలు, కేంద్ర ప్రభుత్వంపై ఇష్టాను సారంగా నోరు పారేసుకోవటం సమంజసంకాదన్నారు. విభుజన చట్టంలో పొందుపర్చిన హామీలు అమలు పరచటంలో బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని శ్రీనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను తమ పథకాలగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల్లో బిజేపిపై అపోహాలు సృష్టించటానికి లేని పోని ఆరోపనలు చేస్తూ కేంద్రంపై బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు. కేంధ్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెల్తామని చెప్పారు. భూతు కమిటీల ద్వారా బీజేపిని కింది స్థాయి నుంచి ప్రతిష్టం చేస్తున్నామన్నారు. రాబోవు ఎన్నికల్లో బిజేపి బలపడేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

రాయలసీమలో పార్టీని బలోపేతం చేస్తాం: రాయలసీమలో భారతీయ జనాతా పార్టీని బలోపేతం చేయటమేకాక రాబోయే సాధారణ ఎన్నికల్లో మూడు పార్లమెంట్ స్థానాలతోపాటు, ప్రతి జిల్లా నుంచి మూడు శాసనసభ స్థానాల్లో అభ్యర్థులను రంగంలో దింపటం ఖాయమని పేర్కొన్నారు. కడప జిల్లాలో కడప పార్లమెంట్, రైల్వే కోడూరు, ప్రొద్దుటూరు, రాజంపేట అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయటానికి బిజెపి సిద్ధమని ప్రకటించారు. తేదేపా, బిజెపి మిత్రపక్షం కాబట్టి అధిస్టానం నిర్ణయం మేరకు నడుచుంకుంటామన్నారు. టిడిపితో పొత్తు లేని పక్ష్యంలో అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధమన్నారు. ఇప్పటికే రాయలసీమ అంతటా బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని, కడపలో సుమారు 1800 వందల భూతు కమిటీలు నియమించామన్నారు. రాయలసీమలో ఇప్పటికే రాష్ట్ర నేతలు పర్యిటించారని గుర్తుచేశారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాల్సిందేనని కరాఖండిగా చెప్పారు. రాయలసీమలో రాష్ట్ర ప్రభుత్వం భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం దురదృష్టకరమన్నారు. హైకోర్టును రాయలసీమలో ఏర్పాటు చేస్తే సీమ ప్రజలకు ఏంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు.

సుక్మజిల్లాలో మావోయిస్టులకు, పోలీస్ బలగాలకు మధ్య ఎదురు కాల్పులు

- ఇద్దరు మావోయిస్టుల మృతి, ఒకరు అంధ్రాకు చెందిన మహిళా మావోయిస్టుగా గుర్తింపు

- ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం



స్వాధీనం చేస్తున్న మందుగుండు సామగ్రి

ముంచంగిపుట్టు (విశాఖపట్నం), ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మజిల్లా చితం గుహ అటవీ ప్రాంతంలో శుక్రవారం తెల్లవారు జామున మావోయిస్టులకు బిఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో ఇక మహిళా మావోయిస్టు ఆంధ్రాకు చెందిన మహిళా మావోయిస్టుగా పోలీసు బలగాలు భావిస్తున్నారు. ఘటనా స్థలంలో భారీగా అయుధాలు మందుగుండు సామగ్రితో పాటు, విధ్వంసాలకు ఉపయోగించే వైర్లు, విప్లవ సాహిత్యాలు, మందులు, కిట్‌బ్యాగులు, పలుకీలక సమాచారాలు ఉన్న డైరీలు తదితర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందుకు సంబందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చత్తీష్‌గడ్ రాష్ట్రం సుక్మాజిల్లా చింతగుహ పోలీస్ స్టేషన్ పరిదిలోగల జొకనా పల్లి గ్రామసమీపంలో గల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమైయ్యారన్న సమాచారం తేరకు ఒడిస్సాకు చెందిన బిఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ పోలీస్ బలగాలు గురువారం రాత్రి చుట్టుముట్టి కూంబింగ్ నిర్వహించారు.అయితే శుక్రవారం తెల్లవారు జామున మావోయిస్టు స్థావరాలను గుర్తించిన పోలీస్ బలగాలు వారిని చుట్టుముట్టాయి పోలీసుల రాకనుగమనించిన మావోయిస్టులు అక్కడినుండి తప్పించుకునే ప్రయత్నంలో పోలీసులకు ఎదురు పడటంతో ఇరు వర్గాలమధ్యా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటణలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా మిగిలినవారు తప్పించుకున్నారు. అయితే తప్పించుకున్న వారిలో చాలామందిమావోయిస్టులకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది.అయితే మృతిచెందిన మావోయిస్టుల్లో మహిళామావోయిస్టు అంధ్రాకు చెందిన మావోయిస్టుగా అక్కడి పోలీసులు భావిస్తున్నారు.ఘటణ అనంతరం ప్రత్యేక పోలీస్‌బలగాలు ఘటణా స్థలానికి చేరుకుని అక్కడ పడిఉన్న మావోయిస్టు మృతదేహాలతోపాటు మావోయిస్టులు విడిచి వెల్లిన అయుధాలను కిట్‌బ్యాగులను,ఇతరసామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకుని తప్పించుకున్న మావోయిస్టులకోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

అలిపిరిలో తుపాకీ పట్టివేత, లైసెన్స్‌లేకుండా తీసుకొచ్చిన ఒడిశా భక్తుడు

తిరుమల,పిబ్రవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమల భద్రతను దృష్టిలో వుంచుకుని నిషేధిత వస్తువులు,పదార్థాల తీసుకు రావడంపై టిటిడి విజిలెన్స్‌అధికారులు మరింత డేగకళ్ళతో తనిఖీలుచేస్తున్నారు. ఇప్పటికే తిరుమలకు ప్రధాన ప్రవేశద్వారమైన అలిపిరి తనిఖీకేంద్రంలో మూడంచెల తనిఖీలు చేపడుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం కారులో తిరుమలకు తీసుకు వస్తున్న తుపాకీని గుర్తించిన విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి అలిపిరినుంచి తిరుమలకు నిషేధిత వస్తువులు, ప్రేలుడు పదార్థాలు,అనుమతిలేని తుపాకీలు, ప్రముఖుల భద్రతలో వున్న భద్రతా సిబ్బంది అనుమతిలేనిదే ఎలాంటి వస్తువులను తిరుమలకు తీసుకురాకూడదు. ఈ నేపథ్యంలో అలిపిరి తనిఖీకేంద్రంలో శుక్రవారం ఉదయం ఒడిస్సా భువనేశ్వర్‌కు చెందిన రియల్‌ఎస్టేట్‌వ్యాపారి రమణపాణిగ్రాహి తన కారులో స్టీరింగ్ వద్ద లైసెన్స్‌లేని రైఫిల్‌ను,బుల్లెట్‌లను వుంచుకున్నాడు. విజిలెన్స్ సిబ్బంది తనిఖీల్లో ఈ రైఫిల్‌ను గుర్తించారు. వెంటనే టిటిడి సివిఎస్‌వో ఆకేరవికృష్ణకు సమాచారం అందించారు. అలిపిరి విజివో అశోక్‌కుమార్‌గౌడ్, తిరుమల విజివో



తుపాకీని పరిశీలిస్తున్న అధికారులు

రవీంద్రారెడ్డి,అలిపిరి ఏవిఎస్‌వో గంగరాజు అక్కడకు చేరుకుని నిశితంగా తనిఖీచేశారు. పట్టుబడిన ఒడిస్సా భక్తుడు పాణిగ్రహిని పూర్తి విచారణచేశారు. విచారణలో లైసెన్స్‌లేని తుపాకీని బీహార్‌లో కొనుగోలుచేసినట్లు తెలిపాడు. అంతేగాక భువనేశ్వర్‌లో రియల్‌ఎస్టేట్‌వ్యాపారం చేస్తున్నానని, ప్రత్యర్థుల నుంచి ప్రమాదం వుందనే నెపంతో కొనుగోలుచేసినట్లు తెలిపాడు. అయితే లైసెన్స్‌లేని కారణంగా రైఫిల్‌ను టిటిడి విజిలెన్స్ స్వాధీనం చేసుకుంది. కాగా పాణిగ్రహిపై ఒడిస్సాలో పలుకేసులు నమోదైనట్లు విజిలెన్స్‌అధికారులు విచారణలో రాబట్టారు.

ప్రొటోకాల్ ప్రముఖులకు ఆలయ మర్యాదలు అమలుచేయండి: టిటిడి జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు



టిటిడి జెఇఒ శ్రీనివాసరాజు

తిరుమల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేస్తున్న ప్రొటోకాల్‌లోని ప్రముఖులకు టిటిడి ఆలయ నిబంధనలప్రకారం మర్యాదలు అమలచేయాలని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు పేర్కొన్నారు.శ్రీవారి దర్శనం,వసతి కల్పన తదితర విషయాల్లో ఆయా అధికారుల పూర్తిసమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్యభవన్‌లో శుక్రవారం తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ రాజ్యాంగపరమైన కార్యనిర్వాహక,శాసన, నా య్యయ విభాగాలకు చెందిన ముఖ్యమైన ప్రముఖులు తిరుమలకు వచ్చినపుడు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆయన పలు సూచనలుచేశారు. ప్రొటోకాల్ ప్రముఖులకు నిర్దేశించిన విధివిధానాలను తప్పనిసరిగా అమలుచేయాలని జెఇవో శ్రీనివాసరాజు సూచించారు. ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

18,19న విజయనగరంలో నాళాయిర దివ్యప్రబంధ పారాయణం

తిరుమల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి నాళాయిర దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో లోకకల్యాణం కోసం ఈనెల 18,19తేదీల్లో విజయనగరంలో నాళాయిర దివ్యప్రబంధ పారాయణ మహోత్సవం నిర్వహిస్తారు. విజయనగరంలోని శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీనివాససేవాసంఘంలో జరుగుతుంది. శ్రీరామానుజాచారు య్యల ఉత్సవ విగ్రహం సమక్షంలో ఆళా ్వర్లు రచించిన 4వేల పాశురాలను ఈ సందర్భంగా పారాయణదారులు పారాయణంచేస్తారు. ప్రముఖ పండితులతో ఉపన్యాసాలు,భజనలు వుంటాయి. భావితరాలకు దివ్యప్రబంధాన్ని వ్యాప్తిచేయాల4 లక్ష్యంతో టిటిడి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

ఏడుకొండల్లో మోస్తరుగా భక్తులు

తిరుమల,ఫిబ్రవరి 16 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం శ్రీవారి దర్శనానికి తిరుమలలో భక్తులు మోస్తరుగా వున్నారు. శుక్రవారం సాయంత్రానికి కొండపై కేవలం 40వేలమంది భక్తులు మాత్రమే వేచివున్నారు. సాయంంత్రానికి కొండపై ఉన్నభక్తులతో వైకుంతం-2లో 16కంపార్టుమెంట్లునిండి దర్శనానికి 6గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 40వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు.

సమస్యలు వద్దు రాజకీయాలే ముద్దు

బాణీ మార్చిన పార్టీలు, విస్తుపోతున్న ప్రజలు



ప్రభాతవార్త ప్రతినిధి / ఉత్తరాంధ్ర

తాజా రాజకీయ పరిస్థితులతో లబ్ధి పొందడానికి రాజకీయ పార్టీలు తమ బాణీని మార్చాయి. బడ్జెట్ సమావేశాలు జరిగినంత కాలం రాష్ట్ర సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పార్టీలు ప్రస్తుతం వీటిని పక్కన పెట్టి స్వప్రయోజనాల కోసం ఒకరిపై ఒకరు బురద జల్లుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. తొలుత టీడీపీ, బీజేపీల మధ్య ప్రారంభమైన విమర్శల యుద్ధం ప్రస్తుతం మారింది. బీజేపీని తాత్కాలికంగా పక్కన పెట్టిన తెలుగుదేశం ప్రస్తుతం వైకాపాపై ప్రధానంగా దృష్టి సారించింది. కేంద్రం తన బడ్జెట్లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని ఊదర గొట్టిన ఈ రెండు పార్టీల నాయకులు ప్రస్తుతం ఈ అన్యాయం గురించి మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. కేంద్రంపై వత్తిడి తేవడానికి తమ ఎంపీలు ఏప్రిల్ 6న తమ పదవులకు రాజీనామాలు చేస్తారంటూ వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించిన తరువాత రాష్ట్ర రాజకీయ వాతావరణం మారిపోయింది. తెలుగుదేశంపైనే తన విమర్శలను జగన్ ఎక్కు పెట్టడంతో వాతావరణం వేడెక్కింది. జగన్ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేయడంతో వీరంతా తమ మాటలకు పదును పెట్టి జగన్‌పై ఆరోపణలు చేయడం మొదలు పెట్టారు. రాష్ట్రానికి చెందిన మంత్రులందరూ ప్రతీరోజూ ఏదో ఒకచోట జగన్‌పై విమర్శన బాణాలను కురిపిస్తున్నారు. వీటికి బదులుగా వైకాపా నాయకులు ప్రత్యారోపణలకు దిగడంతో వాతావరణం గరం గరంగా మారింది. విశాఖలో తాజా పరిస్థితి దీనికి అద్దం పడుతున్నాయి. గురువారం పార్టీ నాయకుడు గుడివాడ అమరనాథ్ ప్రారంభించిన విమర్శనాస్త్రాలు శుక్రవారం పార్టీ నగర కమిటీ కన్వీనర్ మళ్ళ విజయప్రసాద్ కొనసాగించారు. వీరిద్దరు చేసిన విమర్శలను రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిలు తిప్పికొట్టారు. రానున్న రోజుల్లో కూడా ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాన పార్టీల మధ్య జరుగుతున్న మాటల యుద్ధంతో బీజేపీ కొంతవరకూ ఉపశమనాన్ని పొందింది. బడ్జెట్ సమావేశాలు జరిగినంత కాలం తెలుగుదేశం పార్టీ తన మిత్ర పక్షమైన బీజేపీపై నిప్పులు చెరిగింది. రాష్ట్రానికి కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని తెలుగుదేశం చేసిన విమర్శలతో ఆత్మరక్షణలో పడిన బీజేపీ ఈ పరిస్థితి నుంచి ఎలా గట్టెక్కాలో తెలియక సతమతమైంది. తెలుగుదేశం పార్టీ ప్రకటనలను ఖండించలేదని పరిస్థితిని ఎదుర్కొన్న బీజేపీ కేంద్రం రాష్ట్రానికి చేసిన సహాయాన్ని, కేటాయించిన విద్యాసంస్థల వివరాలను పత్రికా ప్రకటనల ద్వారా విడుదల చేసి కాలక్షేపం చేసింది. పరిస్థితి మరింత జఠిలమైతే. ఎలాంటి వైఖరిని అవలంబించాలో తెలియక బీజేపీ నాయకులు తలలు పట్టుకున్నారు. తెలుగుదేశం వైకాపాల మధ్య మాటల యుద్ధం చెలరేగడంతో బీజేపీ కొంత వరకూ ఊరిపి పీల్చుకోగలుగుతోంది. రాజకీయ ప్రయోజనాలను ఆశించి తెలుగుదేశం, వైకాపాలు అనుసరిస్తున్న విధానాలకు రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన అంశాలు మరోసారి మరుగున పడిపోయాయి. గతవారం అంతా విశాఖ రైల్వేజోన్ తదితర అంశాలను ప్రస్థావించిన టీడీపీ ప్రస్తుతం వీటికి విరామం ఇచ్చి వైకాపా, బీజేపీలు సంధిస్తున్న విమర్శనాస్త్రాలకు సమాధానం ఇవ్వడానికే ఎక్కువ ప్రాధాన్యత నిస్తోందని రాజకీయ వర్గాలు చెప్తున్నాయి. తిరిగి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యేంతవరకూ టీడీపీ, వైకాపాల మధ్య మాటల యుద్ధం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సిపిఐ జిల్లా సభలకు విశేష స్పందన - భారీ ర్యాలీ



రాజమహేంద్రవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

రాజమహేంద్రవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: సీపీఐ జిల్లా మహాసభలు సందర్భంగా రాజమహేంద్రవరం నగరం వీదులు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలతో నిండిపోయాయి. జిల్లా 24వ మహా సభలకు విశేష స్పందన రావటంతో పార్టీ శ్రేణులు సంతోసం వ్యక్తం చేసాయి. గిరిజన, మైదానం , మెట్ట, కోనసీమప్రాంతాల నుండీ అశేష జనవాహిన తరలివచ్చింది. మూడు గంటలకు ప్రాంబమైన ప్రజా ప్రదర్శన శ్యామలా సెంటర్ నుంచీ మెయిన్ రోడ్డు, వన్‌టౌన్, కోటగుమ్మం, సబ్ కలెక్టర్ కార్యాలయం మీదుగా సుబ్రహ్మణ్యం చేరుకుంది. తీన్‌మార్ నృత్యాలు, గిరిజన కోమ్ముడ్యాన్సులు, కోయ డ్యాన్సులు నగర వాసులను అకట్టు కున్నాయి. ప్రదర్శన లో జనసేవాదళ్ ఎర్రటోపీలు దరించిమార్చింగ్ చేసుకుంటూ క్రమశిక్షణతో ముందుకునడిచారు. మహిళలు 24వ మహ్సా సభలపై అరుణ గీతాలతో ముందుకు నడువగా ఏఐటియుసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జీ ఓబులేసు, రైతు సంఘం జాతీయ ఉపాద్యక్షులు రావుల వెంకయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మదు, నగర కార్యదర్శి నల్లా రామారావు, పార్టీ కార్యవర్గ సభ్యులు తోకల ప్రసాద్, నక్కా కిషోర్, మండా దుర్గా ప్రసాద్, కె సత్తిబాబు, వంగమూడి కోండలరావు, కె మంగరాజు, నల్లా భ్రమరాంబ తదితరులు పాల్గోన్నారు.

'ఫాతిమా' విద్యార్థులకు ఫీజులు తిరిగిప్పించండి

విద్యార్థుల పేరెంట్స్ డిమాండ్



మీడియాతో సమావేశంలో మాట్లాడుతున్న విద్యార్థుల పేరెంట్స్

విజయవాడ సిటీ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: మా పిల్లలు డాక్టర్ చదువుకుని బాగుపడతారని ఆశతో అప్పులు చేసి ఫీజులు కట్టాం. చక్కగా చదువుకుని డాక్టర్లవ్వాల్సిన మా పిల్లలు చదువులు కుంటుబడి 2 ఏళ్ళుగా నడిరోడ్డున పడ్డారు. వారి విద్యాసంవత్సరాన్ని కోల్పోయి ఏం చేయాలో తెలియక భవిష్యత్తు అంథకారమైంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా మా పిల్లలు డాక్టర్లుగా చదివే అవకాశం ఇవ్వలేదు. రాష్ట్ర మంత్రి కామినేని శ్రీనివాస్ 2017 డిసెంబర్ 14న కాలేజ్ యాజమాన్యంతో మాకిచ్చిన హామీ ప్రకారం మేము కట్టిన ఫీజులైనా వెనక్కిప్పించండి అంటూ కన్నీళ్ళతో ఫాతిమా కాలేజ్ విద్యార్థుల తండ్రులు ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడును వేడుకున్నారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. మా పిల్లల చదువు ఆగిపోయి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో వున్నాం. మా పిల్లల చదువులు ఆగిపోవడానికి కారణమైన కాలేజ్ యాజమాన్యం, అధికారులు కనీసం ఈ విషయమై ఏమాత్రం కనికరం చూపడం లేదు. గత సంవత్సరం రెండు నెలలపాటు నిరవధికంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిపి విజయవాడలో ఆందోళనలు చేసినా ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. ప్రభుత్వం మా ఫీజులు మాకిప్పిస్తామని చెప్పిన హామీలు నీటి మూటలయ్యాయి. సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని మాకు న్యాయం చేయాలని చూసినా, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సమక్షంలో కాలేజ్ యాజమాన్యం మేము కట్టిన ఫీజులు మాకిస్తామని హామీ ఇచ్చి రెండు నెలలయినా ఇప్పటివరకు మా ఫీజులు వాపసు చేయలేదు. ఎవర్నడగాలో మాకు దిక్కు తోచడం లేదు. వారం రోజుల్లో మీ సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తానని, విద్యార్థులకు చదువు పూర్తిచేసే అవకాశం కల్పిస్తానని, వారంరోజుల్లో సమస్య పరిష్కరిస్తానన్న జనసేనాని పవన్ కళ్యాణ్ మాటలు ఇప్పటివరకు నెరవేరలేదు. మంత్రి కామినేని హామీ ప్రకారం మా ఫీజులు మాకు తిరిగి రాలేదు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి వడ్డీలకు తెచ్చి మేం డబ్బు తెచ్చి ఫీజులు కట్టాం. కానీ ఇప్పుడు ఆ డబ్బుకు వడ్డీలు కట్టలేని పరిస్థితిలో వున్నాం.

చివరి వన్డేలోనూ భారత్ ఘన విజయం

సెంచూరియన్: శుక్రవారం దక్షిణాఫ్రికాలోని సెంచూరియన్‌లో జరిగిన చివరి వన్డేలో భారత్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విరాట్ కోహ్లీ విజృంభించి 96 బంతులలో 129 పరుగులు(నాటౌట్) చేయటంతో భారత్ 32.1 ఓవర్లలోనే రెండు వికెట్ల నష్టానికి విజయతీరాలకు చేరుకుంది. అంతకముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. శార్దుల్ ఠాకూర్ చక్కటి బౌలింగ్ ప్రదర్శన చేసి దక్షిణాఫ్రికా జట్టు భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నాడు. 52 పరుగులు ఇచ్చి 4 వికెట్లను పడగొట్టి భారత్‌కు వెన్నుదన్నుగా నిలిచాడు. అయితే 205 విజయలక్ష్యంతో క్రీజులోకి దిగిన భారత్ జట్టు ప్రారంభంనుండే ధీటుగా బ్యాటింగ్ చేసింది. ధవన్18(34),రోహిత్ శర్మ 15(13) అవుట్ అయ్యారు. భారత్ కోహ్లీ-రహానేల ద్వయం 126 పరుగుల భారీ భాగస్వామ్యం మ్యాచ్‌ను విజయతీరాలకు చేర్చింది. రహానే 50 బంతులలో 34 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అంతక ముందు దీంతో 5-1 తేడాతో దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ తొలి వండ్డే సీరిస్‌ను చేజిక్కించుకుంది.



ఆఖరి వన్డేలో అదరగొట్టిన శార్దూల్

96 బంతులలో 129 పరుగులు చేసిన విరాట్

17 భారీ బౌండరీలతో అదరగొట్టిన కోహ్లీ

కోహ్లీ-రహానేల 126 పరుగుల భారీ భాగస్వామ్యం



జోండో


శార్దూల్

ఆఖరి మ్యాచ్ గెలవాలనుకున్న దక్షిణాఫ్రికా ఆశలపై భారత బౌలర్లు నీళ్లు చల్లారు. ఇప్పటికు ఆరు వన్డేల సిరీస్‌ఉ 4-1 తేడాతో మరో మ్యాచ్ మిగిలుండగానే గెలుచుకున్న టీమిండియా ఆఖరి మ్యాచ్‌లోనూ అదే పోరాటం కొనసాగించింది. మ్యాచ్ ఆరంభం నుంచే భారత బౌలర్లు సఫారీ జట్టును కట్టడి చేయడానికి ప్రాధాన్యత నిచ్చారు. ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శింకుండా నిలకడగా బౌలింగ్ చేసి వరుసగా వికెట్లను పడ గొట్టారు. బౌలర్లు సమిష్టిగా రాణించడంతో దక్షిణా ఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 204 పరుగులకే ఆలౌట్ అయ్యింది.

రాణించిన బౌలర్లు: సిరీస్ ఆరంభం నుంచి నిలకడగా బౌలింగ్ చేస్తూ వచ్చిన బౌలర్లు ఈ మ్యాచ్‌లోనూ అదే ప్రదర్శన కొనసాగించారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు పిలిచిన సౌతాఫ్రికాను ఫాస్ట్ బౌలర్ శార్ధూల్ ఠాకూర్ మొదటి నుంచే కట్టడి చేశాడు. నాలుగో అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న శార్ధూల్ ఠాకూర్ ఈ మ్యాచ్‌లో ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ముందుగా ఓపెనర్ మర్‌క్రమ్ (30బంతుల్లో 3ఫోర్లు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు), ఆమ్లా (19బంతుల్లో 10 పరుగులు)లను తొలి పది ఓవర్లకే పెవిలియన్‌కు పంపించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ప్రమాదకర బ్యాట్స్‌మెన్ డివిలియర్స్ (34 బంతుల్లో 4ఫోర్లతో 30 పరుగులు)ను కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవనీయలేదు. శార్ధూల్‌కు తోడుగా బుమ్రా 2 వికెట్లు, చాహల్ 2 వికెట్లు జత కలవడంతో సఫారీ బ్యాట్స్‌మెన్ వెంటవెంటనే పెవిలియన్‌ను అలంకరించారు. బుమ్రా 8 ఓవర్లు బౌలింగ్ చేసి 24 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టారు.

జోండో ఒంటరి పోరాటం: ఒకవైపు వరుసగా వికెట్లు పడుతున్నా యువ ఆటగాడు జోండో 74బంతుల్లో 3ఫోర్లు, రెండు సిక్సర్లతో 54పరుగులు)ఒంటరి పోరాటం చేసే ప్రయత్నం చేశాడు. ఓపెనర్ మార్‌క్రమ్ ఔట్ అయిన అనంతరం 9ఓవర్లలో బ్యాటింగ్‌కు దిగిన జోండో కేవలం చెత్త బంతులనే శిక్షిస్తూ అనవసర బంతులను ముట్టుకునే సాహసం చేయలేదు. అయితే చాహల్ వేసిన 36 ఓవర్లలో భారత షాట్‌కు ప్రయత్నించి పాండ్యా చేతికి చిక్కడంతో జోండో పోరాటానికి తెరపడింది. 151 పరుగులకే ఏడు కీలక వికెట్లు కోల్పోయిన సఫారీ జట్టుకు చివరలో ఆండిల్ ఫెలుక్వాయో (42బంతుల్లో 2ఫోర్లు, 2సిక్సర్లతో 34 పరుగులు), టెయిలెండర్ మోర్నీ మోర్కల్ (19బంతుల్లో 2సిక్సర్లతో 20పరుగులు) పోరాటం చేయడంతో 204 పరుగుల గౌరవ ప్రదమైన స్కోరు దక్కింది.

టీమిండియా ఇన్నింగ్స్ సాగిందిలా: 205 పరుగుల లక్ష్యంతో తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ మూడో ఓవర్‌లోనే తొలి వికెట్‌ను కోల్పోయింది. ఐదో వన్డేలో సెంచరీతో మురిపించిన ఓపెనర్ బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ (13బంతుల్లో 3ఫోర్లతో 15 పరుగులు)లుంగి ఎంగిడి బౌలింగ్‌లో ఆఫ్ డ్రైవ్ షాట్ ఆడే క్రమంలో క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.ఆతర్వాత కోహ్లీ-ధావన్‌లు నిలకడగా ఆడారు. ఈ క్రమంలో 12.4ఓవర్ వద్ద జట్టు స్కోరు 80 పరుగుల వద్ద శిఖర్ ధావన్ (34బంతుల్లో 2ఫోర్లతో 18పరుగులు) లుంగి ఎంగిడి బౌలింగ్‌లో ఖాయాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. చివరి వార్తలు అందేసరికి భారత్ 15 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 101 పరుగులు పూర్తి చేసింది.

కోహ్లీ అరుదైన రికార్డు: ఆరో వన్డేలో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. వన్డేలలో తక్కువ మ్యాచ్ (208)లలో 100 క్యాచ్‌లు అందుకున్న క్రీడాకారుడిగా కోహ్లీ రికార్డు సృష్టించాడు. బుమ్రా బౌలింగ్‌లో ఇమ్రాన్ తాహిర్ క్యాచ్ అందుకోవడంతో కోహ్లీ ఈ ఘనత సాధించాడు. కోహ్లీ కంటే ముందుగా 100 క్యాచ్‌లు అందుకున్న భారతీయ క్రీడాకారుల క్లబ్‌లో సురేశ్‌రైనా (223మ్యాచ్‌లలో 100 క్యాచ్‌లు), అజరుద్దీన్ (231మ్యాచ్‌లలో 156 క్యాచ్‌లు), ద్రవిడ్ (283మ్యాచ్‌లలో 125క్యాచ్‌లు), టెండూల్కర్ (333 మ్యాచ్‌లలో 140క్యాచ్‌లు) ఉన్నారు.

ధోని అరుదైన ఘనత: కెప్టెన్ కోహ్లీ లాగే మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని కూడా ఈ మ్యాచ్‌లో మరో అరుదైన ఘనతను తన ఖాతాల్లో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల టోర్నీలో 600క్యాచ్‌లు అందుకున్న వికెట్ కీపర్ రికార్డు సృష్టించాడు. ధోని కంటే ముందు అంతర్జాతీయ క్రికెట్‌లో దక్షిణాఫ్రికా మాజీ వికెట్ కీపర్ మార్క్ బౌచర్ (952 క్యాచ్‌లు), గిల్‌క్రిస్ట్ (813క్యాచ్‌లు)ముందున్నారు.



మహిళల క్రికెట్‌లో సఫారీలపై భారత్ విజయం


మంధాన, మిథాలీ

ఈస్ట్ లండన్: దక్షిణాఫ్రికా గడ్డపై వన్డే సిరీస్‌ను సొంతం చేసుకున్న భారత మహిళల క్రికెట్ జట్టు టీ20 సిరీస్‌లోనూ తమ సత్తా చాటుతోంది. శుక్రవారం జరిగిన రెండో టీ20లోనూ సఫారీలపై హర్మన్ ప్రీత్ కౌర్ సేన 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈస్ట్ లండన్‌లో బఫెలో పార్క్ స్టేడియం వేదికగా జరిఇన ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఓపెనర్లు స్మృతి మంధాన (57), మిథాలీ రాజ్ (76 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించడంతో భారత్ విజయం నల్లేరు మీద నడకగా మారింది. రెండో టీ20 విజయంతో ఐదు టీ20ల సిరీస్‌లో 2-0తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కెప్టెన్ డేన్ వాన్ నికెర్క్ సేన నిర్ణీత ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. లూస్ (32 బంతుల్లో 33), డేకెర్క్ (28 బంతుల్లో 26) మాత్రమే రాణించడంతో సఫారీ మహిళల జట్టు ఓ మోస్తారు స్కోరు చేసింది. కెప్టెన్ డేన్ వాన్ నికెర్క్ (15) నిరాశపరిచింది. చివర్లో ట్రయాన్ (11బంతుల్లో 15), ఇస్మాయల్ (9బంతుల్లో 16)వేగం పెంచడంతో సఫారీ జట్టు 142 పరుగులు చేసింది. భారత బౌలర్లలో పూనం యాదవ్, పాటిల్ చెరో రెండు వికెట్లు తీశారు. శిఖాపాండే, వస్త్రాకర్‌లకు చెరో వికెట్ దక్కింది. 143 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా మహిళా ఓపెనర్లు సెంచరీ భాగస్వామ్యాన్ని అందించారు. స్మృతీ మంధాన (42 బంతుల్లో 4ఫోర్లు, 3 సిక్సర్లతో 57పరుగులు) హాఫ్ సెంచరీ అనంతరం జట్టు స్కోరు 106వద్ద తొలి వికెట్‌గా నిష్క్రమించింది. ఆపై మాజీ కెప్టెన్ మిథాలీరాజ్ (61బంతుల్లో 8ఫోర్లతో 76 పరుగులు) అజేయ భారీఅర్ధశతకం చేసి, కెప్టెన్ హర్మన్ ప్రీత్‌కౌర్ (7 నాటౌట్)తో కలిసి మరో ఐదు బంతులుండగానే జట్టును విజయతీరాలకు చేర్చింది.

మాకు చెప్పకుండా పదవిని ఇచ్చేస్తారా?

హెయిన్స్ అసంతృప్తి



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: వెస్టిండీస్ క్రికెట్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా రిచర్డ్ పైబస్‌ను ఎంచుకోవడం పట్ల డెస్మండ్ హెయిన్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. సంవత్సరం కాలంగా ఖాళీగా ఉన్న పదవిని భర్తీ చేసేటప్పుడు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని మండిపడ్డాడు.ఇంగ్లాండ్ ఆటగాడైన పైబస్ 2013 నవంబర్‌న డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా నియమితులై మూడు సంవత్సరాల పాటు విధులు నిర్వహించాడు. తర్వాత అతని స్థానంలో గతేడాది టెస్ట్ కెప్టెన్ జిమ్మి ఆడమ్స్ చేరాడు. అప్పటి నుంచి పైబస్ భారత్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా జట్ల కు ప్రధాన కోచ్‌గా ఉండేందుకు అవకాశాల కోసం వెదుకుతున్నాడు. ఈ పదవి నిమిత్తం అతను వెస్టిండీస్ క్రికెట్ బోర్డు డైరెక్టర్ దగ్గర్నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు డారెన్ సమీ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు పైబస్ గురించి ఇలా పేర్కొన్నాడు. అబద్ధం...అంతా వట్టి అబద్ధం అతని తిరిగి తీసుకోవడమనేది అంతా అబద్ధమని పేర్కొన్నాడు. అతనికి పగటి కలలు కనొద్దంటూ సూచించాడు. ఈ ట్వీట్‌కు పైబస్ వెంటనే ఏమీ స్పందించలేక పోయనా తన ఫేస్‌బుక్ ద్వారా బదులిచ్చాడు. హాయ్ దేశ్‌మండ్ వెస్టిండీస్ క్రికెట్ బోర్డు 2016లో మూడు ప్రపంచ కప్‌లు గెలుచుకున్న సంగతి మర్చిపోయావా అవేవి అకస్మాత్తుగా వచ్చి పడినవి ఏమికావు. ఆ ఈవెంట్లన్నీ నావల్లే జరిగాయని గుర్తుంచుకో అని పొందుపరిచాడు.

సఫారీ జట్టుతోనే మా ప్రాక్టీస్

ప్రపంచకప్పే టార్గెట్: జులన్ గోస్వామి



న్యూఢిల్లీ: ప్రపంచకప్ గెలవడంపైనే తాము దృష్టి పెట్టామని భారత మహిళల క్రికెట్ జట్టు వెటరన్ పేసర్ జులన్ గోస్వామి చెప్పింది. ప్రపంచకప్‌కు మరో ఏడాదిపాటే సమయం ఉంది కాబట్టి టీమిండియా ఇప్పటి నుంచే సన్నద్ధత మొదలుపెట్టిందని అభిప్రాయపడ్డారు. కాలి మడమ గాయంతో ఆమె దక్షిణాఫ్రికా పర్యటన నుంచి అర్థాంతరంగా తిరిగి రావల్సి వచ్చింది. వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్ కోసం దక్షిణాఫ్రికా సిరీస్‌తోనే మా సన్నద్ధత మొదలైపోయింది. ఇంకా గడువు సంవత్సరమే ఉన్నందున ఈ మెగా టోర్నీకి సిద్ధం కావడానికి మాకు సమయం సరిపోతుంది. ప్రపంచకప్‌లో రాణించడమే మా లక్ష్యం. ఈ మెగా టోర్నీ ప్రతి ఏడాది రాదు. ఈ కప్ సాధిస్తే ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిచినట్లేనని జులన్ చెప్పింది. ఇప్పటి వరకు మహిళల జట్టు ప్రపంచకప్ గెలవలేదు. గతేడాది అడుగుదూరంలో కప్‌ను చేజార్చుకున్న భారత అమ్మాయిలకు ఈ ఏడాది నవంబర్‌అఠ టీ20 ప్రపంచకప్ రూపంలో మరో అవకాశం రానుంది. ప్రస్తుతానికి మా లక్ష్యం ఈ టోర్నీలో టాప్-4లో నిలవడమే. దక్షిణాఫ్రికాతో సిరీస్ తర్వాత ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్టు పాల్గొనే ముక్కోణపు టీ20 సిరీస్ ఉంది. నా కెరీర్ ప్రారంభించినప్పుడే ప్రపంచకప్ గెలవాలనే కోరిక నా మెదడులో నాటుకుపోయింది. నాలుగేళ్లకోసారి వచ్చే ఈ టోర్నీ గెలుపు ఒలింపిక్ బంగారు పతకంతో సమానం. టీ20 ప్రపంచకప్ టోర్నీ సెమీస్‌కు వెళ్లడమే మా లక్ష్యమైనప్పటికీ, అంతిమ లక్ష్యం మాత్రం ప్రపంచకప్ సాధించడమేనని 16ఏళ్లుగా క్రికెట్ ఆడుతున్న గోస్వామి తెలిపారు.

కివీస్‌పై దుమ్మురేపిన కంగారూలు

టీ20లో ప్రపంచ రికార్డు సృష్టించిన ఆస్ట్రేలియా

ఛేజింగ్‌లో ఆసీస్ అరుదైన రికార్డు -కివీస్ ఓపెనర్ గప్తిల్ మెరుపు సెంచరీ వృథా -టీ20 చరిత్రలో ఆస్ట్రేలియా సరికొత్త అధ్యాయం

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: త్రైపాక్షిక టీ20 టోర్నీలో భాగంగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో అనేక రికార్డులు బద్దలయ్యాయి. టీ20 చరిత్రలో రికార్డు ఛేజింగ్‌ను ఆస్ట్రేలియా సాధ్యంచేసి సరికొత్త రికార్డును నమోదు చేసింది. టీ20ల్లో ప్రపంచలోనే టాప్ స్థానంలో నిలిచింది. మ్యాచ్‌లో ఏకంగా 244 పరుగుల లక్ష్యాన్ని 7బంతులుండగానే అలవోకా ఛేధించి సంచలనం సృష్టించింది. కేవలం 18.5 ఓవర్లలోనే 5 వికెట్లు నష్టపోయి ఇంత పెద్ద లక్ష్యాన్ని సాధించింది. ఈ మ్యాచ్ మొత్తంలో 32 సిక్స్‌లు నమోదు కావడం విశేషం. ఓ మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్ల రికార్డు సమోదైంది. గతంలో టీ20ల్లో సక్సెస్‌ఫుల్ చేజ్ 236 పరుగులతో వెస్టిండీస్ పేరిట ఉంది. ఆ రికార్డును ఆస్ట్రేలియా 244 పరుగుల ఛేజింగ్‌తో దాటేసింది. ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ 24 బంతుల్లోనే 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 59 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ డార్సీ షార్ట్ 44 బంతుల్లో 8ఫోర్లు, 3 సిక్సర్లతో 76 పరుగులు చేశాడు. ఆసీస్‌కు మెరుపు ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 8.3 ఓవర్లలోనే 121 పరుగులు జోడించారు. వీళ్లకు తోడు మాక్స్‌వెల్ (14బంతుల్లో 31), చివర్లో పించ్ (14 బంతుల్లో 36) మెరుపులు మెరిపించడంతో ప్రపంచ రికార్డు స్కోరును ఆసీస్ సునాయాసంగా ఛేదించగలిగింది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్‌కు ఓపెనర్లు శుభారంభాన్నిచ్చారు. న్యూజిలాండ్ ఓపెనర్ మార్టిన్ గప్టిల్ సెంచరీతో న్యూజిలాండ్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 243 పరుగులు చేసింది. గప్టిల్ కేవలం 54 బంతుల్లో 9సిక్స్‌లు, 6 ఫోర్లతో 105 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ మన్రో (33 బంతుల్లో 76) కూడా చెలరేగిపోయాడు. మన్రో 6ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 132 పరుగులు జోడించారు. వీళ్ల జోరు చేస్తూ న్యూజిలాండ్ టీ20ల్లో రికార్డు సాధించేలా కనిపించినా చివర్లో తడబడి కివీస్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 243 పరుగులకు పరిమితమైంది. టీ20ల్లో తమ అత్యధిక స్కోరును కివీస్ సమం చేసింది. గతంలో ఈ ఛేజింగ్ రికార్డు వెస్టిండీస్ పేరిట ఉండేది. దక్షిణాఫ్రికాపై 231 పరుగుల లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో విండీస్ ఛేదించింది. కాగా తాజాగా కివీస్‌తో జరిగిన టీ20లో ఆసీస్ జట్టు 243 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టించింది. 2015లో జోహెన్స్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికా నిర్దేశించిన 231 పరుగుల టార్గెట్‌ను 6 వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసి మరో నాలుగు బంతులు మిగి లుండగానే విండీస్ విజయం సాధించింది.


వార్నర్



గప్తిల్

టీ20ల్లో మార్టిన్ గప్తిల్ కొత్త రికార్డు: న్యూజిలాండ్ హిట్టర్ మార్టిన్ గప్తిల్ టీ20ల్లో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో శతకం బాదిన మార్టిన్ గప్తిల్ (54 బంతుల్ల 6ఫోర్లు, 9సిక్స్‌లతో 105 పరుగులు) టీ20 కెరీర్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి బ్యాట్స్‌మెన్ నిలిచాడు. ఇప్పటివరకు న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెక్‌కలమ్ 2140 టీ20 పరుగులతో ఈ జాబితాలో నెం.1 స్థానంలో ఉండగా తాజాగా గప్తిల్ 2188తో అతడ్ని అధిగమించాడు. మూడో స్థానంలో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ 1956 పరుగులతో ఉన్నాడు. క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన మెక్‌కలమ్ 71 టీ20 మ్యాచుల్లో రెండు శతకాలు, 13 అర్ధ శతకాలతో అప్పట్లో ఈ రికార్డుని చేరుకోగా తాజాగా గప్తిల్ 73 మ్యాచ్‌ల్లో సరిగ్గా రెండు శతకాలు, 13 అర్థశతకాలతో రికార్డును బద్దలు కొట్టాడు. అయితే మూడో స్థానంలో ఉన్న విరాట్ కోహ్లీ 55 టీ20లు ఆడినా, ఇంకా శతకం చేయలేదు. కానీ, అతని ఖాతాలో 18 అర్ధశతకాలు ఉన్నాయి. మార్టిన్ గప్తిల్ జోరుతో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 6 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేయగా లక్ష్యాన్ని మరో ఏడు బంతులు మిగిలి ఉండగానే ఆస్ట్రేలియా 245/5తో ఛేదించి ఔరా అనిపించింది.

మ్యాచ్‌లో నమోదైన రికార్డులు: టీ20ల్లో ఒకే మ్యాచ్‌లో ఇరు జట్ల ఓపెనర్లు శతక భాగస్వామ్యం నెలకొల్పిన తొలి మ్యాచ్ కావడం విశేషం.

- అంతర్జాతీయటీ20ల్లో భారీ లక్ష్యాన్ని ఛేధించిన జట్టుగా ఆసీస్ రికార్డు నెలకొల్పింది.
- ఈ మ్యాచ్‌లో బ్యాట్స్‌మెన్ మొత్తం 32 సిక్స్‌లు బాదారు. గతంలో వెస్ట్ండీడీ, భారత జట్టు నెలకొల్పిన రికార్డులు ఆసీస్, న్యూజిలాండ్ సమం చేశాయి.
- ఈమ్యాచ్‌లో ఆసీస్,కివీస్ కలిపి 488 పరుగులు జోడించాయి. ఇది అంతర్జాతీయ టీ20ల్లో రెండో భారీ స్కోరు. 2016లో విండీస్, ఆస్ట్రేలియా జరిగిన మ్యాచ్‌లో 489 పరుగులు నమోదయ్యాయి.
- ఈ మ్యాచ్‌లో ఆండ్రూ టై 4 ఓవర్లలో 64 పరుగులు ఇచ్చాడు. టీ20ల్లో ఎక్కువ పరుగులు ఇచ్చుకున్న ఆసీస్ బౌలర్ ఇతడే.



లంక మళ్లీ ఫామ్‌లోకి..



మిర్పూర్: లంక మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. బంగ్లాదేశ్ జట్టుతో తలపడి సిరీస్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో శ్రీలంక 6 వికెట్లు తేడాతో విజయం సాధించింది. ముష్ఫికర్ రహీమ్ 44 బంతుల్లో 66 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మిగిలిన బ్యాట్స్‌మెన్ సౌమ్య సర్కార్ 32 బం తుల్లో 51, మహ్మదుల్లా 31 బంతుల్లో 43 పరుగులతో మెరిశారు. మొదట బంగ్లాదేశ్ 5 వికెట్లు నష్టపోయి 195 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్ధే శించింది. బంగ్లా ఆటగాళ్లైన ముష్ఫికర్- సర్కార్‌తో రెండో వికెట్‌కు 51, మహ్మదుల్లాతో నాలుగో వికెట్‌కు 73 పరుగులు జోడించారు. లంక బౌలర్లు జీవన్ మెండిస్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో శ్రీలంక చెలరేగిపోయింది. కుశాల్ మెండిస్ 27 బంతుల్లో 53, శనక 24 బంతుల్లో 42 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. థిసార పెరీరా 39 విరుచుకుపడటంతో లక్ష్యాన్ని శ్రీలంక 16.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

హాకీ ప్రపంచకప్‌లో పాక్



న్యూఢిల్లీ: భారత్‌లో జరగనున్న పురుషుల హాకీ ప్రపంచకప్‌లో పాకిస్తాన్ పాల్గొనే అవకాశం ఉందని అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) వెల్లడించింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ ఇది జరగవచ్చని పేర్కొంది. భువనేశ్వర్‌లో నవంబర్ 18 నుంచి డిసెంబర్ 16 మధ్య పురుషుల హాకీ ప్రపంచకప్ జరగనుంది. పాక్‌తోసహా దీనిలో 16దేశాలు పాల్గొననున్నాయి. భారత్, పాక్ మధ్య సంబంధాలు దిగజారిన నేపథ్యంలో ఆ దేశం పాల్గొనక పోవచ్చనే ఊహాగానాల మధ్య ఎఫ్ఐహెచ్ ఈవిధంగా స్పందించింది. ప్రపంచ కప్‌కు అర్హత పొందిన ఏ దేశం కూడా భారత్‌కు రాకుండా ఉపసంహరించుకున్నట్లు వెల్లడించలేదు. అలాగే భారత్ నుంచి కూడా ఏ దేశం గురించి అభ్యంతరాలు వ్యక్తం కాలేదని ఎఫ్ఐహెచ్ పేర్కొంది. మా నమ్మకం ప్రకారం దేశాల మధ్య సహృద్భావన పెంచేందుకు హాకీ తోడ్పడుతుందని సమాఖ్య తెలిపింది. జనవరిలో జరిగిన అంధుల ప్రపంచ కప్ కోసం భారత దేశం పాకిస్తాన్ వెళ్లడానికి అంగీకరించలేదు. మ్యాచ్‌లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరిగేలా భారత్ ఒత్తిడి తీసుకొచ్చింది. రెండు దేశాల మధ్య చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాల కారణంగా గత కొన్నేళ్లుగా ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ జరగలేదు. కబడ్డీ, స్క్వాష్, రెజ్లింగ్‌కు సంబందించిన టోర్న మెంట్ల కోసం పాక్ మన దేశానికి రాలేదు. హాకీ ప్రపంచకప్‌లో మంచి రికార్డు ఉన్న పాక్ 2014 ప్రపంచకప్‌కు మాత్రం అర్హత సాధించలేక పోయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.